ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 160, పేజీలు : 10+2 వెల : 6.50

అగ్నిపథ్ పథకంలో కీలక మార్పులు
స్మార్ట్ ఫోన్ కొంటే టమాటాలు ఫ్రీ
5లో



హిమాచల్ ప్రదేశ్‌లో భారీవరదల దృశ్యం

## వరద ముంపులో తొమ్మిది రాష్ట్రాలు

### ఉత్తర భారతాన్ని ముంచేస్తున్న కుండపోత

### ఢిల్లీ, హిమాచల్, హర్యానా, జమ్ము-కాశ్మీర్‌లో తీవ్ర నష్టం

### ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు అమిత్‌షా ఫోన్

**న్యూఢిల్లీ,జులై 9:** ఉత్తరభారతంలో కురుస్తున్న కుండపోత వర్షాలకు గడచిన రెండురోజుల్లో కనీసం 12 మంది చనిపోయారు. రానున్న రెండురోజులుకూడా భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరించడంతో ఇపుడు అన్నింటా అప్రమత్తం అయ్యారు. ఢిల్లీ, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్; రాజస్థాన్, పంజాబ్, జమ్ము కాశ్మీర్ రాష్ట్రాల్లో భారీవర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ అంచనాలప్రకారం పశ్చిమవైపునుంచి వస్తున్న ప్రతికూల పరిస్థితులు ఉత్తర భారతం ≫2

## అంతర్జాతీయ మ్యాప్‌లోకి గండికోట



ఆదివారం గండికోటలో ఒబెరాయ్ హోటల్స్‌కు భూమిపూజ చేస్తున్న సిఎం జగన్

### ఒబెరాయ్ గ్రూప్ పెట్టుబడులు శుభపరిణామం

### కొప్పర్తి డిక్సన్ ద్వారా మరో వెయ్యిమందికి ఉపాధి

### పలు కంపెనీలతో ఎంఒయులు: సిఎం జగన్

**జమ్మలమడుగు, జులై 9, ప్రభాతవార్త:** ఏపీలో మూడు చోట్ల సెవెన్ స్టార్ హోటళ్ల నిర్మాణానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం గండికోటలో భూమి పూజ చేశారు. వైఎస్‌ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు మండలం గండికోటలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించారు. ఒబేరాయ్ హోటల్ నిర్మాణానికి సిఎం శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు.

మూడు చోట్ల సెవెన్ స్టార్ హోటళ్ల నిర్మాణాలకు గండికోటలో సిఎం భూమి పూజ చేశారు. గండికోట, తిరుపతి, విశాఖలో వీటిని నిర్మించనున్నారు. ఒబెరాయ్ సంస్థ ప్రతినిధులతో సిఎం జగన్ సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఒబెరాయ్ హోటల్స్ ఎండీ విక్రంసింగ్ ఒబెరాయ్, డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, మంత్రులు ఆర్‌కే రోజా, ఆదిమూలపు సురేష్, ఎంపి అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.

**గండికోటను ప్రపంచానికి పరిచయం చేస్తున్నాం : సిఎం**

గండికోటను ప్రపంచానికి పరిచయం చేయబోతున్నామని ఒబెరాయ్ వంటి పెద్ద కంపెనీలు గండికోటలో స్టార్ హోటల్ ఏర్పాటు హర్షనీయమని సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన వైఎస్‌ఆర్ జిల్లా గండికోటలో ఒబెరాయ్ హోటల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విశాఖ, తిరుపతి ఒబెరాయ్ హోటల్స్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేసి ఆయన సభలో మాట్లాడుతూ ఒబెరాయ్ గ్రూప్ హోటల్స్ పెట్టుబడులు పెట్టడం శుభ పరిణామమన్నారు. స్టార్ గ్రూప్‌ల రాకతో గండికోటను టూరిజం మ్యాప్‌లోకి తీసుకెళ్తామన్నారు. గండికోట అంతర్జాతీయమ్యాప్‌లోకి వెళ్తుంది. ఒబెరాయ్ సెవెన్ స్టార్ హోటల్స్ ద్వారా ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కొప్పర్తి డిక్సన్ కంపెనీ ద్వారా మరో వెయ్యి మందికి ఉద్యోగాలు, కొప్పర్తిలో పలు కంపెనీలతో ≫2

## దక్షిణాదికి ప్రత్యేక అజెండా

### 11 రాష్ట్రాల బిజెపి అధ్యక్షులు, ప్రధాన కార్యాదర్శుల సమావేశంలో నిర్ణయం

### వెంటనే ఎన్నికలొస్తే సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించిన జాతీయ అధ్యక్షుడు నడ్డా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై9:** దక్షిణాది రాష్ట్రాల్లో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, ఎన్నికలు, పార్టీ బలోపేతం, విజయం సాధించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై...11 రాష్ట్రాల బిజెపి అధ్యక్షులు, సంస్థాగత ప్రధాన కార్యదర్శుల సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఉత్తరాదిన బలంగా ఉన్న పార్టీ దక్షిణాదిన బలోపేతం కాకపోవడానికి గల కారణాల పైన లోతుగా విశ్లేషించారు. హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్రకార్యాలయంలో ≫2

## వైఎస్సార్సీకి ఇక బైబై

### ఏలూరు సభ నుండి సిఎం జగన్‌ను ఏకవచనంతోనే పిలుస్తా

### రూ.1.18 లక్షల కోట్లు బడ్జెట్‌లో చూపలేదు

### మద్యంపై వచ్చిన ఆదాయంలో రూ.30 వేల కోట్లకు లెక్కల్లేవ్

### ఏలూరు బహిరంగ సభలో పవన్



ఆదివారం ఏలూరు బహిరంగ సభలో ప్రసంగిస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

**ప్రభాతవార్త-ఏలూరు:** హలో ఏపి..బైబై వైఎస్సార్సీ అనడానికి నాకుబాధగా వుంది.. ఇది ప్రజల నుండివచ్చిన నినాదం..నాకు నిజంగా రాజకీయం అవసరం లేదు.. అలాగే నా కుటుంబాన్ని, నా భార్య, తల్లిని వైఎస్సార్సీ నేతలతో తిట్టించుకోవడం సరదాకాదు..అంబేద్కర్ వంటి మహానుభావుల స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చా.. సిఎం స్థానంలో వున్న ఏ వ్యక్తిని అయినా నేను గౌరవిస్తా..అంతేగాని జగన్‌కి ఇచ్చే గౌరవం మాత్రం కాదు..ఏలూరు సభ నుండే జగన్‌ను ఏకవచనంతో పిలుస్తా..రాష్ట్ర యువత మొత్తం నీవైపు చూస్తుంటే నువ్వు దిగజారి మాట్లాడుతున్నావు..జగన్ అనే వ్యక్తి సిఎంగా అనర్హుడు..ప్రజలు సిఎం జగన్‌కు బానిసలు కాదు..ఏపి బడ్జెట్‌లో రూ.1.18 లక్షల కోట్లకు బడ్జెట్‌లో చూపలేదు..మద్యంపై వచ్చిన ఆదాయంలో రూ.30వేల కోట్లకు బడ్జెట్‌లో లెక్కల్లేవ్..అనేక సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించిన వేల కోట్లు పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేదు..వీటన్నింటిపై వైఎస్సార్సీ ప్రభుత్వం గద్దె దిగినతర్వాత ఊరు, వాడా జగన్‌ను వెంటాడుతా..2024 ఎన్నికల్లో నేను గెలుస్తానో..లేదో తెలియదుగాని నా ప్రజలకు అవసరమైన ≫2

## శ్రీకాళహస్తివద్ద ఘోర ప్రమాదం

## లారీని ఢీకొన్న కారు

### ఆరుగురు దుర్మరణం, మృతులంతా విజయవాడవాసులు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

**శ్రీకాళహస్తి, జులై 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పొలిమేరల్లో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడకు చెందిన ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో స్థానిక ఆసుపత్రిలో మెరుగైన చికిత్సలు అందిస్తున్నారు. ఈ సంఘటన పరిసరాల్లో విషాదం చోటు చేసుకుంది. సంఘటన జరిగిన వెంటనే తిరుపతి అడిషనల్ ఎస్‌పి కులశేఖర్, రేణిగుంట డివైయస్‌పి భవ్యకిషోర్, సిఐలు అంజూ యాదవ్, విక్రమ్, మల్లికార్జున్ వారి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని డ్రైవింగ్ సీట్లో ఇరుకున్న వ్యక్తిని బయటకు తీయటానికి ప్రయత్నించారు. కానీ సాధ్యం కాకపోవటంతో క్రేన్‌లను రప్పించారు. ఇక కారులో బెలూన్లు ఓపెన్ అయినప్పటికి కాలిపోయినట్లు ప్రాథమిక విచారణలో పోలీసులకు సమాచారం అందింది. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని మిట్టకండ్రిగ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం భారీ శబ్దం రావటంతో సమీపంలోని దుకాణ దారులు, పెట్రోల్ బంకులో పని చేసే సిబ్బంది ముందూ వెనుక వస్తున్న వాహనదారుల గుండె ఝుల్లుమంది. రెప్పపాటులో ఆరు ≫2





ప్రీమియం SUV ఫీచర్స్ ₹7.99 లక్షలకే* లభ్యం



DRLsతో LED హెడ్‌ల్యాంప్స్



40.64 cm డైమండ్ కట్ అలోయ్స్



4 ఎయిర్‌బాగ్స్ (ముందు మరియు పక్క రెండు వైపులా డ్రైవర్ మరియు ప్యాసెంజర్)



ఎలక్ట్రానిక్ స్టబిలిటీ ప్రోగ్రామ్ (ESP)

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com
for further details, connect on renault.co.in

terms and conditions apply. *price mentioned is for RXT(O) variant ex-showroom Delhi and is exclusive of all local taxes. corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on Kiger model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. finance at the sole discretion of Renault Finance. Price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 31st July 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

SHOWROOMS: ANDHRA PRADESH: GUNTUR: RENAULT Guntur Mob: +91 8860086167.


ఆదివారం సికింద్రాబాద్లోని ఉజ్జయిని మహంకాళి ఆలయంవద్ద అమ్మవారికి బోనం తీసుకెళుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

# వైఎస్సార్సీకి ఇక బైబై

విద్య, వైద్యం, ఉపాధి కోసం నేను ఎప్పుడూ పోరాడుతూనే వుంటా..అంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. వారాహి యాత్ర రెండవ దశ యాత్రలో భాగంగా ఆదివారం రాత్రి ఏలూరులోని పాతబస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ తాను రాజకీయ విలువల కోసం మాట్లాడుతుంటే వైఎస్సార్సీ నేతలు తన కుటుంబం గురించి చాలా నీచంగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా రూ.10 లక్షల కోట్లుకుగాను అందులో రూ.1.18 లక్షల కోట్లను (ఆఫ్ బడ్జెట్ బారోయింగ్) బడ్జెట్లో చూపలేదని కాగ్ నివేదికలు వెల్లడిస్తున్నాయని విమర్శించారు. 2021-2022 కాగ్ నివేదికలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై 25 లోపాలను ఎత్తిచూపిందని ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద తీసుకున్న అప్పు 22,504 వేల కోట్లను బడ్జెట్లో చూపలేదన్నారు. అలాగే రూ.11,237 వేల కోట్ల రాష్ట్ర ఖజానా అనుమతి లేకుండా 2 లక్షల అకౌంట్లకు సర్దుబాటు బదిలీ చేశారని విమర్శించారు.అంతేకాకుండా దేశంలో ప్రధాన కేంద్రాల్లో వున్న ప్రభుత్వసుపత్రుల్లో సౌకర్యాలు కల్పించడానికి ఏపికి ఇచ్చిన రూ.250 కోట్లు సరైన రీతిలో ఖర్చు చేసి వుంటే రాష్ట్రంలో ప్రభుత్వాసుపత్రుల్లో అత్యాధునిక పరికరాలు, సౌకర్యాలు పేద ప్రజలకు అందుబాటులో వుండేవన్నారు. రాష్ట్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులకు బడ్జెట్లో కేటాయించిన రూ.537.69 కోట్లలో కేవలం ఇప్పటి వరకు రూ.21.79 కోట్లు అంటే 4 శాతం మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు. వైఎస్సార్సీ అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం అమలు చేస్తానని గద్దెనెక్కిన సిఎం జగన్ నేడు రాష్ట్రంలో మద్యం విక్రయాలపై రూ.1.25 లక్షల కోట్లు అత్యధిక ఆదాయాన్ని ఆర్జించి వాటిలో కేవలం రూ.97 వేల కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపి మిగిలిన రూ.30 వేల కోట్లకు లెక్కలు చూపలేదన్నారు. బడ్జెట్లో చూపని ధనాన్ని రాబోయే 2024 ఎన్నికల్లో ఓట్ల కొనుగోలుకు జగన్ ఖర్చు చేస్తారని విమర్శించారు. ఏలూరు నగరంలో గతంలో 300 మందికి ఆకస్మిక మూర్ఛ వచ్చి అనారోగ్యం పాలైతే ఇప్పటి వరకు వాటిపై ఎటువంటి నివేదికలు సంబంధిత రోగులకు అందజేయలేదని విమర్శించారు. గతంలో జాయింట్ కలెక్టర్గా పనిచేసిన అరుణ్ బాబు ఏలూరు కార్పొరేషన్ అవినీతిపై 1800 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తే ఆయనను బదిలీపై ఏలూరు జిల్లా నుండి పంపించివేశారన్నారు. ఏలూరు నగరానికి గతంలో 37 కోట్లు అమృత్ పథకం క్రింద అండర్ గ్రౌండ్ డ్రైయినేజీకి కేంద్రం సొమ్ములిస్తే ఇప్పటి వరకు డ్రైయినేజీ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఒక వ్యక్తి లక్ష రూపాయలతో ఇల్లు కట్టిస్తానని చెప్పి పేదల నుండి రూ.35 వేలు వసూలు చేసి పత్తాలేకుండా పోయారని స్థానిక వైఎస్సార్సీ నేతలను ఘాటుగా విమర్శించారు. మనిషి బ్రతకడానికి విద్య, వైద్యం, ఉపాధి కల్పిస్తే సమాజంలో ప్రతి ఒక్క కులం లబ్ధి పొందుతుందని, వాటిని ప్రజలకు అందించేందుకు తాను ఎప్పుడూ పోరాడుతూనే వుంటానని చెప్పారు.

# తొమ్మిది రాష్ట్రాలు

వైపు మళ్లినట్లు చెపుతున్నారు. ముందురోజు కూడా భారీ వర్షాలు నమోదయ్యాయి. ఢిల్లీలో ఈ సీజన్లోనే అత్యధిక వర్షపాతం నమోదయింది. అనేక ప్రాంతాల్లో రోడ్లపైకి నీళ్ళు వచ్చి చేరడంతో ట్రాఫిక్జామ్లు ఎక్కువకనిపించాయి. 153 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 1982 తర్వాత ఒక్కరోజులో అత్యధిక వర్షపాతం మొదటిసారి నమోదయింది. 58 ఏళ్ల మహిళ ఢిల్లీలోచనిపోయింది. ఆమె నివసిస్తున్న ఇంటిపైకప్పు కూలిపోయింది. మరో నలుగురు వర్షాల కారణంగానే రాజస్థాన్లో చనిపోయినట్లు తేలింది. ఒక మహిళ ఆమె ఆరేళ్లకుమార్తెకూడా ఉత్తరప్రదేశ్లోని ముజఫర్నగర్లో ఆదివారం ఉదయం భారీ వర్షానికి చనిపోయింది. ఆమె నివసిస్తున్న ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో శిధిలాలకింద నలిగి చనిపోయారు. హిమాచల్ప్రదేశ్లోని సిమ్లాలో కూడా ఇదేపరిస్థితి ఎదురు కావడంతో ఒక మహిళ కుటుంబం పూర్తిగా విచ్ఛిన్నం అయిపోయింది. జమ్ముకాశ్మీర్లో ఇద్దరు సైనికులు పూంచ్జిల్లాలో వచ్చిన ఆకస్మిక వరదలకు కొట్టుకుపోయారు. రాజస్థాన్లోని తొమ్మిది జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరికలు అందాయి. రాజ్సమంద్, జాలోర్, పాలి, అజ్మీర్, అల్వార్, బన్స్వారా, భరత్పూర్, భిల్వారా, బుంది, చిత్తోర్ఘర్, దౌసా, ధౌల్పూర్, జైపూర్, కోట జిల్లాలకు భారీ వర్షాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇక సాలినా నిర్వహించే అమర్నాథ్ యాత్రను కూడా మూడోరోజు కూడా నిలిపివేశారు. కుండపోత వర్షాల కారణంగా మార్గం మొత్తం కొండచరియలు విరిగిపడుతుండడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. సుమారు మూడువేలకుపైగా వాహనాలు శ్రీనగర్ జమ్ము హైవేపై నిలిచిపోయాయి. రోడ్డుపై కొంతభాగం భారీ గుంతపడిపోవడంతో నిలిచిపోయాయి. ఇక దక్షిణాదిరంగానూ కేరళ, కర్ణాటకలోకూడా భారీ వర్షాలు నమోదయ్యాయి. కేరళ, కోజికోడ్, వాయనాడ్, కన్నూరు, కాసరగోడ్ జిల్లాల్లో ఎల్లో హెచ్చరికలు జారీచేసింది. హిమాచల్ప్రదేశ్లోని ఏడు జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్జారీచేసింది. అనేక జిల్లాల్లో కొండచరియలు విరిగిపడటంతోపాటు ఆకస్మిక వరదలతో అనేక రోడ్లు రాకపోకలకు అంతరాయంగా నిలిచాయి.సిమ్లా, సిర్మౌర్, లాహౌల్, స్పితి, చంబా, సోలన్ జిల్లాల్లో పరిస్థితి మరింతభయంకరంగా మారుతోంది. కుల్లుజిల్లాలో జాతీయ రహదారిపై కొంతభాగం కొట్టుకుపోయింది. బియాస్నదికి కట్టలు తెగి ప్రమాద హెచ్చరికలకు చేరుకుంది. హర్యానా, పంజాబ్రాష్ట్రాల్లోకూడా అనేక ప్రాంతాలు వర్షపునీటితో నిండిపోయాయి. వాతావరణశాఖ అంచనాలప్రకారం రెండురాష్ట్రాలకు కామన్ రాజధానిగా ఉన్న చండీఘర్ రోజంతా వర్షం కురుస్తూనే ఉంది. ఇదిలా ఉంటే జులై మొదటి వారానికి 10శాతం లోటు ఉన్న వర్షపాతం భారీ వర్షాలతో సాధారణ సగటుకంటే రెండుశాతం పెరిగింది. రుతుపవనాలసీజన్లో 243.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సాధారణ సగటుకంటే రెండుశాతం ఎక్కువ అంటే 239.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయినట్లు భారత వాతావరణశాఖ వివరించింది.ఇదిలా ఉంటే భారీ వరదలకు హిమాచల్ప్రదేశ్లోని ఒక హైవే కొట్టుకుపోయింది. జమ్ముకాశ్మీర్లో కూడా అకాల వర్షాల వరదలకు ఇద్దరుసైనికులు కొట్టుకుపోయినట్లు తేలింది. రాష్ట్రంలోని సురాన్కోట్ప్రాంతంలోన్న దోగ్రా నల్లా క్రాసింగ్లో వీరిద్దరూ కొట్టుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. ఇదిలా ఉంటే ఢిల్లీలో 41 ఏళ్లనాటి గరిష్టస్థాయి వర్షపాతం నమోదవడంతో రోడ్లన్నీ రాకపోకలు స్తంభించిపోయాయి. మరో 48 గంటలపాటు ఇదేపరిస్థితి ఉంటుందని తెలియడంతో కేంద్ర హోంమంత్రి అమిత్షా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్తో చర్చలుజరిపి సహాయ కార్యక్రమాలపై ఆరా తీసారు 24 గంటల్లో 153 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. 1982 జులైలో మాత్రం ఈస్థాయి వర్షపాతం నమోదయినట్లు వాతావరణశాఖ సైతం హెచ్చరించింది. ఢిల్లీపరిసరాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖకూడా హెచ్చరించింది. నరేలా, ఆలిపూర్, రోహిణి, బదిలి, పీతంపుర, పశ్చిమ్ విహార్, పంజాబిబాగ్, కాశ్మీరిగేట్, శీలాంపూర్, రాజౌరి గార్డెన్, రెడ్ఫోర్ట్, రాజీవ్చౌక్,ఐటిఒ, జాఫర్పూర్ ప్రాంతాలకు వర్షాల తాకిడి ఎక్కువ ఉంది.


ఆదివారం హిమాచల్ప్రదేశ్లోని పలు ప్రాంతాలు భారీ వరదలకు గురైన దృశ్యం

# వచ్చేది టిడిపి ప్రభుత్వమే..

## -మాజీ మంత్రి దేవినేని ఉమ

**విజయవాడ,జులై 9,ప్రభాత వార్త ప్రతినిధి:** అసత్యాలు, అరాచకత్వంతో ప్రజలను ఇబ్బందుల పాలు చేసిన సిఎం జగన్ ప్రభుత్వం ఇక అధికారంలో ఎంతో కాలం కొనసాగదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు (ఉమ) వ్యాఖ్యానించారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైకాంగ్రెస్పార్టీ అడ్రసు గల్లంతు కావడం ఖాయమన్నారు. జగన్ అరాచక పాలనను అంతమొందించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దమవుతున్నారన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీ 'భవిష్యత్తుకు గ్యారెంటీ' చైతన్యయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో దేవినేని ఉమా ఉద్వేగంతో మాట్లాడుతూ టిడిపి ఎన్నికల ప్రణాళికకు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేసారన్నారు. అధికార పార్టీ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కుట్రలు చేస్తుం దన్నారు. ప్రతిపక్ష నాయకుల ఆస్తులు ఎలా కూల్చాలనే ఆలోచిస్తోందన్నారు. ప్రజలకు ఏమి చేయాలో ఆలోచించడం లేదన్నారు.ప్రజలు జగన్ పాలనతో విసుగు చెందారన్నారు. ఆయన కట్టుకథలు, రివాజు ప్రసంగాలు వినలేకపోతున్నారన్నారు. రాజమండ్రి మహానాడులో టిడిపి ఎన్నికల ప్రకటించిన రోజునే వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పతనం ప్రారంభమైందన్నారు. ప్రజలు ఈ సారి టిడిపి పక్షానే నిలుస్తారన్నారు. అక్రమంగా గెలిచేం దుకు సిఎం జగన్ లక్షల్లో దొంగ ఓట్లు నమోదు చేయించిన బండారం బయటపడిందన్నారు. సీఎం జగన్ ఆదేశాలతో టిడిపి నేతలపై దాడులకు పాల్ప డుతున్నారన్నారు.తనపై జి,కొండూరు ప్రాంతంలో హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు.జగన్ మళ్ళీ సీఎం అవుతాననే భ్రమలో ఉన్నారన్నారు. ప్రజలు ఎటువంటి తీర్పును ఇస్తారో తెలుసుకోలేని స్థితి ఉన్నారన్నారు.

ఎంఎల్ఏ గద్దె రామ్మోహనరావు, టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ నాయకులు వర్ల రామయ్య, ఎంఎల్సీ పర్చూరి అశోక్బాబులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సిఎంగా చంద్రబాబు ప్రభుత్వాన్ని చేపడతారన్నారు. టిడిపి సభలుకు, లోకేష్ పాదయాత్రకు, చంద్రబాబు కార్యక్రమాలకు విశేషంగా స్వచ్ఛంధంగా ప్రజలు వస్తున్నారన్నారు. రాష్ట్రానికి అమరావతే ఏకైక రాజధానిగా తమ ప్రభుత్వంలో నిలుస్తోందన్నారు.

# గండికోట

సోమవారం ఎంవోయూలు చేసుకుంటామన్నారు. గండికోటలో గల్ఫ్ కోర్సును ఏర్పాటు చేయాలని ఒబెరాయ్ని కోరామన్నారు. త్వరలో కడప స్టీల్ ఫ్యాక్టరీకి ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ రాబోతోందని సిఎం జగన్ పేర్కొన్నారు.

**అభివృద్ధిని సిఎం జగన్ పరుగులు పెట్టిస్తున్నారు : మంత్రి రోజా**

రాష్ట్రంలో అభివృద్ధిని సిఎం జగన్ పరుగులు పెట్టిస్తున్నారని పర్యాటకమంత్రి రోజా అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన చేస్తున్నారని ఏపీలో పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రికార్డు సృష్టించా లన్నా బద్దలు కొట్టాలన్నా సిఎం జగన్కే సాధ్యమన్నారు.

**గండికోట చారిత్రాత్మక ప్రదేశం : సిఎస్ జవహర్రెడ్డి**

గండికోట చారిత్రాత్మక ప్రదేశమని సిఎస్ జవహర్రెడ్డి అన్నారు. పర్యాటక రంగంలో కొత్త అధ్యాయానికి సీఎం శ్రీకారం చుట్టారని, పోలవరం ప్రాంతాల్లో కూడా పర్యాటక అభివృద్ధి జరుగుతోందన్నారు. గండికోట దేశంలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు.

# ఎస్ఐ భార్య ఆత్మహత్య

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), జూలై 9, ప్రభాతవార్త:** పల్నాడుజిల్లా రాజుపాలెం ఎస్ఐగా పనిచేస్తున్న నారాయణ భార్య లక్ష్మీత (28) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.. సేకరించిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి భార్యభర్తమద్య చిన్న గొడవ జరగటంతో ఆమె ఊరేసుకుందని తెలిసింది.. వీరికి మూడేళ్ల నేత్ర, ఏడాది వయసున్న చైత్ర సంతానం ఉన్నారు. చైత్ర పుట్టినరోజు సోమవారం స్వగ్రామంలో చేసుకోవాలని అనుకున్నారు.. కాగా దుస్తుల కొనుగోలుకు వెళ్లే సయయంలో వీరిద్దరి మధ్య ఘర్షణ తలెత్తిందని తెలిసింది. దీంతో లక్ష్మి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా నెల్లూరు జిల్లాకు చెందిన నారాయణ పల్నాడుజిల్లా రాజుపలెంలో ఎస్ఐగా పనిచేస్తున్నారు. పోలీసులు ఈమేరకు దర్యాప్తు చేస్తున్నారు.



ఆదివారం హైదరాబాద్లో బిజెపి అధ్యక్షుల సమావేశంలో జెపి నడ్డా, కిషన్రెడ్డి తదితరులు

# దక్షిణాదికి ప్రత్యేక అజెండా

జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో దక్షిణాది ఏజెండాను రూపొందించాలని నిర్ణయించారు. ఇప్పటికప్పుడు ఎన్నికలు జరిగితే ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నారా? అంటూ నేతలను నడ్డా ప్రశ్నించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 9 ఏళ్ల పాటు చేపట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధిని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. జాతీయ నాయకత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. పలు రాష్ట్రాల అధ్యక్షుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన నడ్డా... తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై పని తీరు అద్భుతంగా ఉందని ప్రశంసించినట్లు సమాచారం. కేరళ,కర్ణాటక రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల పనితీరు బాగా లేనందున వారిని మార్చాలని అధిష్ఠానం యోచన చేస్తుందని సమాచారం. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పలు రాష్ట్రాల బిజెపి అధ్యక్షులకు జేపీ నడ్డా క్లాస్ ఇచ్చారని సమాచారం. వివరాల ప్రకారం... ఈ సమావేశంలో దక్షిణాది ఎజెండాను రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోడీ తొమ్మిదేళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు బిజెపి చీఫ్ జేపీ నడ్డా ఆదేశించారు. ఉత్తరాదిన బలంగా ఉన్న పార్టీ దక్షిణాదిన బలోపేతం కాకపోవడానికి కారణాలపై ముఖ్యంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల అధ్యక్షుల పనితీరుపై నడ్డా అగ్రహం వ్యక్తం చేశారు. పార్టీని పటిష్ట పరిచి బూత్ కమిటీలను పూర్తి చేయాలని నేతలకు నడ్డా ఆదేశించారు.దక్షిణ రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం, పార్లమెంట్ సీట్ల సంఖ్య పెంపుపై కూడా చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

**తెలంగాణ ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం**

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో 11 రాష్ట్రాల అధ్యక్షులు,సంస్థాగత ప్రధాన కార్యదర్శులతో ఉదయం నుంచి దాదాపు ఆరు గంటలకు పైగా జేపీ నడ్డా సమావేశం అయ్యారు. అనంతరం శంషాబాద్లోని నోవాటెల్ హోటల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్రెడ్డి అధ్యక్షతన తెలంగాణ ముఖ్యనేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తరుణ్చుగ్, ఈటల రాజేందర్, విజయశాంతి, కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి తదితరులు హాజరయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుని మార్పు తర్వాత తెలంగాణ బిజెపి నేతలతో నడ్డా తొలిసారి సమావేశమయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం,నేతల మధ్య సమన్వయం అంశాలపై వారితో చర్చించారు. సమావేశం ముగిసిన తర్వాత రాత్రికి నోవాటెల్ హోటల్లోనే నడ్డా బస చేశారు. సోమవారం ఉదయం తిరిగి డిల్లీకి వెళ్లనున్నట్లు బిజెపి వర్గాలు తెలిపాయి.

# లారీని ఢీకొన్న కారు

ప్రాణాలు గాలిలో కలసి పోయాయి. విజయవాడలో ఉద్యోగం చేస్తున్న తుంగ రమేష్బాబు ఆతని స్నేహితుడు నరసింహమూర్తిలతో కలసి తిరుమలేశుని దర్శనానికి కారులో బయలు దేరారు. శనివారం రాత్రి తిరుమలేశుని దర్శించుకున్న వారు ఆదివారం తిరుగుపయనమయ్యారు. దారిలో శివయ్యను దర్శించుకోటానికి వస్తున్నారు.శ్రీకాళహస్తి పొలిమేరల్లో మిట్ట కండ్రిగ వద్దకు రాగా ప్రమాదం జరిగింది.కారు శ్రీకాళహస్తి వైపు వస్తుండగా ఎదురుగా ఓ లారీ లోడ్తో తిరుపతి వైపు వెళుతుంది. కారుకు ఎదురుగా ఓ మోటార్ సైకిల్ రావటంతో దానిని తప్పించటానికి ప్రయత్నించగా ఎదురుగా వస్తున్న లారీని అదుపుతప్పి ఢీకొన్నట్లు సమాచారం.ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఆరుగురు మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. చనిపోయిన వారిలో తుంగల రమేష్బాబు (47), తుంగల రాజ్యలక్ష్మి (40),జంధ్యాల శ్రీలత (42),పడమట రమణ (39),పడమట మూర్తి (47), పడమట అక్షయ (17)లు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న తుంగల రమేష్బాబు కుమారుడు భరత్ (15) తీవ్ర గాయాలతో బయట పడినట్లు సమాచారం. అతన్ని శ్రీకాళహస్తిలోని ఓ కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందించారు. రమేష్ తమ్ముడు బెంగుళూరులో ఉద్యోగం నిర్వహిస్తున్నారు.

## వారం - వర్జ్యం

**10-7-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
అష్టమి రా.11-13; రేవతి రా.11-54
వర్జ్యం మ.12-26 ల 01-57
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**వృషభం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** ఉద్యోగం లభిస్తుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభం పొందుతారు.

**కన్య:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. వాహన యోగం. మనస్పర్థలకు అవకాశం.

**వృశ్చికం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** వ్యాపారులకు సమస్యలు. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కుంభం:** వృథా ఖర్చులుంటాయి. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**మీనం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:09/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 775328
2nd Prize Rs.7000/- 00250
3rd Prize Rs.3500/-
24058 27242 30597 36455 38891
61133 71958 81846 89954 90848
4th Prize Rs.200/-
0344 0717 0840 1382 3505 3521 4970
5154 6543 9957
5th Prize Rs.100/-
1606 3795 4467 5513 8247 8522 8537
8930 9114 9894
6th Prize Rs.50/-
0123 1807 3349 5187 6429 7625 9049
0190 1941 3398 5194 6732 7642 9053
0342 1992 3483 5326 6752 7654 9188
0391 2055 3485 5368 6819 7713 9337
0493 2129 3873 5477 6911 7769 9347
0621 2312 4185 5515 6931 7926 9490
0824 2335 4270 5603 7003 8051 9576
0913 2460 4390 5803 7086 8166 9727
0935 2463 4442 5824 7170 8271 9834
0973 2556 4508 5889 7187 8357 9903
0979 2606 4512 6018 7241 8374
1150 2792 4565 6081 7367 8433
1316 2854 4739 6120 7521 8446
1693 2905 4801 6310 7567 8885
1732 2974 4807 6335 7590 8941

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 127492
2nd Prize Rs.7000/- 86494
3rd Prize Rs.3500/-
26458 37143 41756 65894 76101
78506 80726 82448 88242 93990
4th Prize Rs.200/-
0635 2718 4677 5001 5694 6837 7083
7285 8097 8339
5th Prize Rs.100/-
1944 1979 2651 4309 4563 6393 7213
7366 7580 9410
6th Prize Rs.50/-
0047 1669 3085 4615 6536 7789 9127
0352 1732 3092 4623 6582 8036 9154
0419 1770 3221 4767 6602 8043 9193
0636 1829 3287 4785 6606 8092 9427
0724 1923 3402 4808 6703 8248 9513
0876 2036 3451 4999 6728 8307 9572
0907 2049 3604 5143 6865 8395 9734
1101 2050 3648 5146 6868 8426 9748
1120 2096 3661 5237 6926 8516 9778
1181 2121 3700 5480 7012 8609 9823
1243 2240 3793 5899 7418 8687
1334 2458 3934 5961 7474 8782
1399 2795 4025 6263 7529 8791
1513 2861 4391 6305 7735 8815
1585 2988 4483 6361 7767 8914

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:09/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 924285
2nd Prize Rs.7000/- 75172
3rd Prize Rs.3500/-
09950 12108 16801 37071 42764
67285 68918 79223 81912 84589
4th Prize Rs.200/-
1312 3192 3755 3833 7204 7902 8303
8900 9350 9951
5th Prize Rs.100/-
0036 0164 0624 2857 3380 4819 5277
5419 5912 7999
6th Prize Rs.50/-
0357 1526 2642 3909 5149 6199 8723
0543 1576 2821 3940 5160 6225 8792
0566 1686 2905 4057 5308 6250 8889
0569 1801 2929 4149 5353 6334 9091
0650 1899 2990 4179 5385 6524 9241
0735 1929 3256 4196 5617 6703 9417
0865 1934 3268 4214 5631 6818 9811
0933 1958 3330 4565 5676 6933 9859
0998 2018 3366 4604 5773 6999 9871
1014 2087 3374 4643 5806 7011 9999
1050 2148 3419 4766 5907 7340
1147 2161 3535 4797 5959 7818
1205 2445 3665 4805 5976 7826
1478 2596 3745 4832 6108 8044
1488 2629 3836 4957 6123 8213

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 523974
2nd Prize Rs.7000/- 98779
3rd Prize Rs.3500/-
16885 18515 34907 35759 72699
78618 80015 80570 87400 90447
4th Prize Rs.200/-
0540 1099 1288 3997 4222 6434 7121
7556 9912 9945
5th Prize Rs.100/-
0340 0572 1655 1664 2819 3629 4064
4762 5171 7122
6th Prize Rs.50/-
0022 2192 3369 4391 5701 7317 8851
0155 2263 3525 4497 5846 7736 8920
0409 2676 3699 4543 6027 7858 9150
0454 2811 3715 4544 6034 7867 9237
0611 2872 3773 4701 6046 7881 9313
1075 2905 3795 4744 6197 7964 9379
1084 3015 3811 4811 6418 8004 9564
1155 3076 3941 4978 6458 8077 9683
1182 3095 4008 4992 6473 8348 9779
1199 3239 4083 5082 6487 8438 9875
1268 3242 4090 5090 6708 8490
1534 3272 4147 5372 6804 8500
2064 3297 4239 5455 6951 8529
2111 3326 4252 5483 6996 8530
2165 3352 4282 5687 7176 8610

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:09/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 637217
2nd Prize Rs.7000/- 62134
3rd Prize Rs.3500/-
00828 19065 21368 40051 43590
59845 71983 79036 89667 98745
4th Prize Rs.200/-
0254 1927 4487 5220 5937 6754 6773
6846 7203 8133
5th Prize Rs.100/-
0967 1597 2664 3117 3296 3977 6071
6850 7931 8486
6th Prize Rs.50/-
0090 1853 2960 4451 5753 8058 9144
0281 1948 3322 4479 6289 8354 9281
0333 2033 3383 4502 6290 8399 9509
0361 2093 3436 4511 6507 8417 9519
0391 2116 3454 4541 6813 8431 9520
0532 2213 3843 4632 6859 8452 9547
0650 2312 3880 4711 6868 8484 9828
0979 2476 3988 4768 6903 8599 9873
0994 2480 3993 4890 7122 8609 9965
1009 2579 4057 4899 7233 8670 9999
1200 2602 4154 4925 7303 8821
1256 2703 4195 5115 7777 8847
1342 2734 4275 5399 7951 8863
1345 2782 4442 5491 8030 8958
1824 2881 4444 5501 8046 8993

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 318649
2nd Prize Rs.7000/- 40182
3rd Prize Rs.3500/-
00196 12818 23689 40729 43113
46638 61510 74070 74349 86982
4th Prize Rs.200/-
0859 1393 2354 3269 3435 4504 5378
6434 6967 8378
5th Prize Rs.100/-
0721 3822 5700 5855 6131 6365 6487
7589 8000 9958
6th Prize Rs.50/-
0110 2006 2981 4993 6171 7790 9065
0250 2010 3008 4994 6198 7833 9239
0444 2124 3107 5002 6440 7875 9370
0603 2217 3276 5068 6506 7925 9417
0671 2230 3607 5260 6606 8057 9580
0695 2262 3737 5266 6642 8133 9670
0939 2276 3740 5526 6832 8162 9675
1243 2312 3883 5549 6907 8202 9721
1439 2318 3950 5613 6915 8581 9735
1440 2346 4094 5669 7369 8709 9959
1450 2402 4109 5862 7377 8713
1460 2647 4116 6017 7479 8777
1643 2703 4401 6042 7480 8787
1924 2729 4417 6047 7586 8808
1956 2942 4702 6077 7608 8905

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:09/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 136391
2nd Prize Rs.7000/- 99216
3rd Prize Rs.3500/-
03100 54708 61594 82568 84238
89191 92118 93281 95946 96440
4th Prize Rs.200/-
1521 1599 3171 4469 4865 5951 7149
8237 9320 9442
5th Prize Rs.100/-
1177 1855 1892 2144 2901 3463 4409
5511 5819 8846
6th Prize Rs.50/-
0010 2049 3550 5189 6173 7566 9118
0280 2102 3681 5243 6306 7666 9160
0313 2215 3684 5355 6450 7681 9167
0431 2268 3977 5377 6462 7727 9369
0486 2270 4102 5522 6479 7734 9380
0535 2302 4176 5580 6565 7926 9527
0627 2455 4259 5592 6806 8131 9555
0855 2498 4263 5601 6916 8184 9892
1089 2665 4389 5762 6926 8489 9953
1141 2707 4429 6039 7013 8841 9993
1172 2964 4690 6076 7031 8920
1277 2995 4746 6091 7129 8964
1304 3094 4852 6148 7190 9015
1509 3497 4934 6164 7339 9064
1751 3527 5139 6167 7376 9097

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 844809
2nd Prize Rs.7000/- 13262
3rd Prize Rs.3500/-
06815 27841 30643 35515 39625
54042 65727 68388 76165 99270
4th Prize Rs.200/-
0838 1728 2170 2489 3329 4969 5085
5413 7249 7411
5th Prize Rs.100/-
0176 0289 0334 0620 0675 0899 0946
3666 4095 9567
6th Prize Rs.50/-
0005 0862 2737 4507 5945 7519 8797
0115 0969 2777 4508 5977 7664 8862
0184 1044 2966 4574 5981 7962 8868
0245 1240 3011 4646 6188 7999 8902
0308 1399 3219 4717 6241 8009 9033
0337 1411 3246 4895 6389 8029 9323
0465 1540 3308 4931 6474 8065 9364
0523 1718 3563 5196 6698 8106 9458
0550 1912 3595 5210 6717 8162 9509
0563 2183 3668 5372 6773 8239 9602
0647 2186 3812 5386 7221 8310
0667 2265 3850 5457 7321 8482
0728 2268 3878 5488 7364 8630
0763 2304 4142 5573 7368 8646
0774 2641 4373 5813 7444 8769

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:09/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 956785
2nd Prize Rs.7000/- 75110
3rd Prize Rs.3500/-
00261 17614 25250 32723 33702
63565 70344 92427 93179 99745
4th Prize Rs.200/-
0240 1081 1819 1944 4784 5172 6331
6901 7531 9152
5th Prize Rs.100/-
0750 1223 2249 3463 3821 6809 7670
8691 9502 9781
6th Prize Rs.50/-
0167 1754 2964 4191 5362 7152 9136
0205 1791 3022 4398 5387 7351 9321
0312 1932 3228 4403 5514 7504 9404
0339 2113 3295 4547 5602 7623 9444
0353 2137 3311 4638 5961 7653 9523
0466 2495 3410 4698 6025 7674 9622
0483 2658 3458 4855 6225 8317 9657
0487 2711 3512 4870 6375 8598 9884
0605 2734 3636 4927 6389 8633 9963
0717 2814 3735 5062 6400 8650 9992
0726 2837 3738 5181 6436 8756
0964 2843 4017 5220 6706 8822
1200 2851 4033 5234 6766 8956
1266 2900 4061 5332 6847 8985
1741 2909 4091 5354 6881 9045

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 835757
2nd Prize Rs.7000/- 45406
3rd Prize Rs.3500/-
08101 12320 17006 21732 63524
75756 78397 79821 81041 97854
4th Prize Rs.200/-
0301 0379 4378 4802 5755 6392 6638
6856 7569 8350
5th Prize Rs.100/-
0701 1968 2848 3061 4421 4430 4474
8190 8990 9252
6th Prize Rs.50/-
0205 1317 2918 4979 6127 7903 9070
0230 1368 3153 5038 6272 7931 9166
0287 1463 3254 5091 6328 8058 9264
0493 1512 3274 5112 6533 8075 9320
0713 1643 3794 5319 6543 8168 9444
0902 1900 3913 5347 6554 8199 9540
0946 1943 3948 5372 6662 8238 9575
0982 2179 4069 5424 6674 8340 9670
1036 2369 4337 5425 6864 8345 9785
1052 2464 4500 5436 6983 8405 9849
1129 2606 4581 5498 6993 8595
1165 2628 4582 5552 7514 8608
1201 2799 4615 5615 7601 8915
1270 2886 4741 5792 7623 8953
1310 2901 4940 6067 7654 9023

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:09/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 657436
2nd Prize Rs.7000/- 68939
3rd Prize Rs.3500/-
13712 24943 35615 46472 57125
68333 79526 81699 92219 92830
4th Prize Rs.200/-
0611 0927 1211 2366 4011 4311 5640
7105 7419 9756
5th Prize Rs.100/-
1811 2182 3075 3928 4358 5222 5992
7292 8286 9422
6th Prize Rs.50/-
0044 1692 2689 4059 5282 7805 9153
0056 1800 2711 4074 5351 7901 9177
0196 1959 2822 4129 5354 7965 9271
0329 1965 2945 4262 5488 8137 9483
0391 1979 3057 4458 5561 8144 9607
0397 2221 3073 4541 5793 8247 9609
0500 2291 3411 4763 5989 8260 9712
0976 2315 3467 4772 6073 8281 9780
1012 2359 3543 4799 6167 8591 9839
1279 2372 3583 4801 6383 8628 9975
1302 2418 3598 4902 6422 8635
1316 2436 3764 4906 7304 8715
1365 2487 3805 4915 7348 8785
1458 2638 3924 5012 7483 9035
1687 2681 4005 5153 7749 9116

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 523640
2nd Prize Rs.7000/- 56246
3rd Prize Rs.3500/-
12879 23979 34731 45592 56713
67483 78359 89176 89726 91618
4th Prize Rs.200/-
0574 1726 2468 4144 5528 6787 7292
8121 9723 9976
5th Prize Rs.100/-
1816 2148 2513 2635 3223 6216 6879
7132 7233 7934
6th Prize Rs.50/-
0126 1833 3214 4186 6180 7424 8565
0265 1904 3243 4466 6446 7494 8771
0365 1935 3263 4506 6510 7553 8899
0657 2034 3372 4606 6564 7557 9258
0745 2049 3491 4705 6652 7616 9265
0776 2231 3590 4713 6714 7651 9279
0821 2259 3635 5013 6851 7834 9550
0914 2428 3696 5015 6865 7847 9629
1064 2767 3792 5070 7020 7894 9690
1127 2881 3876 5116 7036 7923 9750
1180 2899 4002 5353 7243 7982
1312 2925 4027 5442 7245 8209
1313 2955 4107 5951 7330 8285
1469 3102 4177 5955 7338 8382
1560 3206 4180 6025 7402 8460



### శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో
# దేశప్రజలకు ఆయురారోగ్యాలు
### సుగుణేంద్రతీర్థస్వామి

**తిరుమల,జులై 9 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో దేశప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఉడిపి పుత్తిగిమఠం పీఠాధిపతి సుగుణేంద్రతీర్థస్వామి తెలిపారు. ఆదివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు వచ్చిన సుగుణేంద్రతీర్థస్వామి శిష్యులకు ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం బంగారువాకిలి ముందు కొలువైన గోవిందుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలుసమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. డిప్యూటీ ఇఒలు లోకనాథం, హరీంద్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# వారాంతంలో కొండపై భక్తుల లైన్లు కిలోమీటర్లు
### శిలాతోరణం వరకు బారులు

**తిరుమల, జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ముగిసినా వారాంతం రెండవ శని, ఆదివారాలు కలసిరావడంతో ఏడుకొండల్లో భక్తులు భారీగా చేరారు. శనివారం ఉదయం నుండి ఆదివారం సాయంత్రం వరకు కూడా కొండపై భక్తుల రద్దీ తగ్గలేదు. ఆదివారం ఉదయానికి సామాన్యభక్తుల లైన్లు నాలుగుకిలోమీటర్లు వెలుపల శిలాతోరణం వరకు చేరాయి. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. వేకువజామున 4గంటలకే వెలుపల శిలాతోరణం చేరడంతో అంతకంతకూ భక్తుల రద్దీ పెరిగింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,కంపార్టుమెంట్లు నిండిపోయి, నారాయణగిరిషెడ్లు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి సర్వదర్శనానికి ఉదయానికి 24గంటల సమయం నిరీక్షించారు. దేవదేవుని దర్శనం కోసం ఓ వైపు భక్తులు గంటలు తరబడి నిరీక్షిస్తుండగా మరోవైపు దర్శనానంతరం లడ్డూ ప్రసాదాల కోసం లడ్డూవితరణ శాలలో పూర్తిగా భక్తజనసంద్రంగా మారింది. అన్ని కౌంటర్లలో లడ్డూలు జారీచేసినా భక్తులు భారీగా రావడంతో కిటకిటలాడాయి. ఓ దశలో భక్తులు అడిగనన్ని లడ్డూల కోసం కౌంటర్‌లలోని సిబ్బందితో గొడవకు దిగారు. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో ప్రతి భక్తునికి 4లడ్డూలు మాత్రమే జారీచేశారు. ఇక 10,500 రూపాయలు శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం అదనపు ఇఒ క్యాంపు కార్యాలయం వద్ద భక్తులు బారులుతీరారు.

రోజుకు ఆఫ్‌లైన్‌లో 400 టిక్కెట్లు తిరుమలలోనే జారీచేస్తుండటంతో ఈ టిక్కెట్లకు భక్తుల నుంచి అనూహ్యంగా స్పందన వస్తోంది. ఈ టిక్కెట్లు కూడా దొరకక భక్తులు వెనుదిరుగుతున్నారు. ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు సంఖ్య మరికొంత పెంచాలని పలువురు భక్తులు అభిప్రాయం వెలిబుచ్చారు.

కాగా ఆదివారం సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. శనివారం రాత్రివరకు 87వేలమంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.

# నేటి నుంచి సీమలో వారం పాటు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, జులై 9 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్ పరిధిలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనుల కారణంగా తిరుపతి-కాట్పాడి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07581/07660 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 10 సోమవారం నుంచి 16 వరకు వారం రోజులపాటు రద్దు చేశారు. అలాగే విల్లుపురం-తిరుపతి-విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ 06854/43 మరో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 10 నుంచి 16 వరకు కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

### ఆర్బిటర్ లేకుండా ల్యాండర్, రోవర్లతోనే
# చంద్రయాన్-3 ప్రయాణం
### మూడోసారి జాబిల్లి యాత్రకు కొన్ని మార్పులు



ఈ నెల 14న ప్రయోగించనున్న చంద్రయాన్-3 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), జులై 9 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్-3లో కొన్ని మార్పులు చేసింది. ఈ నెల 14న ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికి రెండు జాబిల్లి యాత్రలు ముగిశాయి. అవి సాంకేతికంగా ఫెయిల్యూర్ అయినప్పటికీ పరిశోధనలో విజయం సాధించాయి. ఈ సారి చంద్రయాన్-3 సాంకేతికంగా కూడా సక్సెస్ సాధించాలన్న లక్ష్యంతో ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ చంద్రయాన్‌ను రూపొందించారు.

గతంలో జరిగిన జాబిల్లి యాత్రలను ఒకసారి పరిశీలిస్తే... 2008 అక్టోబర్ 22న పిఎస్‌ఎల్‌వి సి-11 రాకెట్ ద్వారా చంద్రయాన్-1 ప్రయోగించారు. 1380 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం అదే ఏడాది నవంబర్ 14న చంద్రునిపై దిగి పరిశోధనలు చేయాల్సి ఉంది. అప్పట్లో ఈ ఉపగ్రహంలో ఆర్బిటర్‌తో పాటు మూన్ ఇంపాక్ట్ ప్రోబ్‌ను అమర్చి పంపించారు. 312 రోజుల తర్వాత చంద్రయాన్-1తో భూకేంద్రాలకు సంబంధాలు తెగిపోయాయి. అయితే అప్పటి ప్రయోగం 95 శాతం సక్సెస్ అయినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇక చంద్రయాన్-2 ఉపగ్రహాన్ని 2019 జూలై 22న జిఎస్‌ఎల్‌వి-మార్క్3 రాకెట్‌ద్వారా ప్రయోగించారు. వాస్తవానికి ఈ ప్రయోగం జూలై 14నే జరపాల్సి ఉన్నప్పటికీ ఆఖరి క్షణంలో సాంకేతిక కారణాలతో నిలిచిపోయింది. ఎట్టకేలకు జరిగిన ప్రయోగం పాక్షిక విజయాన్ని సాధించింది. చంద్రయాన్-2లో 2379 కిలోల ఆర్బిటర్, 1471 కిలోల ల్యాండర్, 27 కిలోల రోవర్‌లను ఉపయోగించారు. అయితే విక్రమ్ పేరుతో నిర్మించిన ల్యాండర్ చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగక పోవడంతో అందులోని ప్రజ్ఞాన్ రోవర్‌తో పాటు నిరుపయోగమైంది. ఆర్బిటర్ మాత్రం చాలాకాలం చంద్రుని చుట్టూ తిరిగి తన పరిశోధనలు అందించింది. అప్పట్లో ఇస్రో శాస్త్రవేత్తలు 98శాతం ఈ ప్రయోగం విజయవంతమైనట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం చంద్రయాన్-3లో ఆర్బిటర్‌ను ప్రవేశపెట్టలేదు. కేవలం ల్యాండర్, రోవర్‌లను ఈ ప్రయోగంలో చేర్చారు. 3900 కిలోల బరువు ఉన్న ల్యాండర్, రోవర్, ఇతర ఉపకరణాలను ఎల్‌విఎం3-ఎం4 భారీ రాకెట్ మోసుకెళ్లనుంది.

2023 జూలై 14న ముహూర్తం కుదిరింది. ఈ ప్రయోగాన్ని పూర్తిగా విజయవంతం చేసి అమెరికా, రష్యా, చైనాలకు ఏమాత్రం తాము తీసిపోమని ప్రపంచానికి ప్రకటించాలని ఇస్రో శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. భారత ప్రభుత్వం 615 కోట్ల రూపాయలను ఇందుకోసం వెచ్చించింది. చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండర్, రోవర్‌లు క్షేమంగా, అత్యంత భద్రంగా సాఫ్ట్ ల్యాండింగ్ అయితే ఒక మూన్ డేలో జాబిల్లిపై పరిశోధనలు చేసి ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలకు అందించాల్సి ఉంది.



# భక్తిభావాన్ని పంచిన తొలివిడత అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమం కాంక్షిస్తూ తిరుమల పుణ్యక్షేత్రంలో నాదనీరాజనం వేదికపై తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులు, అర్చకులు, పండితులు చేపట్టిన అయోధ్యకాండ పారాయణంలో ఆదివారం ఉదయం అఖండ పారాయణం జరిగింది. అయోధ్యకాండ పారాయణం ప్రారంభమైన తరువాత ఆదివారం ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు తొలిసారిగా 1నుండి 3సర్గల వరకు 156 శ్లోకాలను పారాయణం చేశారు. వేదపండితులు అఖండ పారాయణం చేయగా భక్తులు వారిని అనుసరించి శ్లోకపారాయణం ముక్తకంఠంతో చేశారు. నాదనీరాజనం వేదికపై సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులను కొలువుదీర్చి వారి సమక్షంలో అయోధ్యకాండ అఖండపారాయణం చేశారు. ధర్మగిరి వేదపాఠశాల పండితులు ఆచార్య రామానుజాచార్యులు, అనంత గోపాలకృష్ణ, పివిఎన్‌ఎస్ మారుతి శ్లోక పారాయణం భక్తితో చేపట్టారు. పారాయణం ప్రారంభానికి ముందు టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఉదయభాస్కర్ బృందం భజనకీర్తనలను ఆలపించారు. చివరగా ఉత్సవమూర్తులకు కర్పూర హారతులిచ్చి భక్తులకు ఆశీస్సులందజేశారు. ఈ అఖండపారాయణంలో ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ ఆచార్య కుప్పా శివసుబ్రమణ్య అవధాని, పండితులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎస్వీగోశాలలో మరో రికార్డు!
### అద్దెగర్భంతో సాహివాల్ ట్విన్స్ ఆవుదూడల జననం

**తిరుమల, జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం పూర్తిగా దేశీయగోవుల పోషణపై దృష్టిసారించి, ఆదిశగా 200వరకు దేశీయగోవులను తీసుకువచ్చి ఇక్కడ పూర్తిగా స్వచ్ఛమైన పాలు, పెరుగు, నవనీతం, నెయ్యిసేకరించి గోవిందుని సేవలో వినియోగిస్తున్నారు. తిరుమల, తిరుపతి లోని ఎస్వీగోశాలలో దేశీయ గోవులను పోషించడానికి, ఉత్పత్తిచేయడానికి ఇప్పటికే చేపట్టిన అద్దెగర్భంతో దూడలజననంలో రెండవసారి రికార్డు సృష్టించారు. తొలివిడతగా అద్దెగర్భంతో సాహివాల్ ఆవుదూడకు జన్మనిచ్చిన దేశీవాళీ గోవు గిర్‌ఆవు అద్దెగర్భంలో పిండమార్పిడి పద్ధతిలో రెండవసారి శనివారం రాత్రి ట్విన్స్ సాహివాల్ అవుదూడలు జన్మించాయి. ఇప్పటికే దేశీయ సాహివాల్ దూడల పుట్టుకపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గోశాలలో దేశీయ గోవులను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధిచేసిన రెండు పిండ మార్పిడులను గిర్ ఆవు అద్దెగర్భంలో ప్రవేశపెట్టి రెండు దూడలకు జన్మనిచ్చేలా చూశారు. సాధారణంగా అద్దెగర్భంలో రెండు పిండాలు ప్రవేశపెట్టినా రెండు దూడలు పుట్టడం అరుదుగా భావిస్తున్నారు. ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయం, ఎస్వీ గోశాలల వైద్యులు సంయుక్తంగా దేశవాళీ గోవులను అభివృద్ధిచేసే దిశగా చర్యలు తీసుకున్నారు.

### పర్యావరణ పరిరక్షణకు తిరుమలలో
# స్టెయిన్‌లెస్ స్టీల్ చెత్తబుట్టలు



### రూ.3.10 కోట్లతో ఏర్పాటుకు ప్రతిపాదనలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లో తిరుమల క్షేత్రంపై సంపూర్ణప్లాస్టిక్ నిషేధం అమలులో ఇప్పటికే పూర్తిగా విజయవంతమైన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రస్తుతం చెత్తసేకరణకు వినియోగిస్తున్న ప్లాస్టిక్ చెత్తబుట్టల స్థానంలో స్టెయిన్‌లెస్‌స్టీల్ చెత్తబుట్టలు వినియోగించే దిశగా అడుగులు వేస్తోంది. తొలివిడతలో తిరుమలలో ఈ స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటుకు ధర్మకర్తలమండలి ఆమోదించింది. ఇందుకు అవసరమైన 3.10కోట్ల రూపాయలు బడ్జెట్‌ను ఆమోదించిన విషయం విదితమే. అన్ని ప్రాంతాల్లో రానున్న నెలరోజుల్లో ఈ స్టీల్ చెత్తబుట్టలు దర్శనమివ్వనున్నాయి. కలియుగ వైకుంఠం తిరుమలకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం రోజువారీగా లక్షమంది వరకు భక్తులు వస్తుండగా వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. భక్తుల తాకిడి ఎక్కువైతే చెత్తచెదారం కూడా మరింత అధికంగానే ప్రోగవుతుంది. తిరుమలకొండపై టిటిడి కార్యాలయాలు, భక్తుల తాకిడి ఉండే సిఆర్‌ఓ, ఎంబిసి, పద్మావతి విచారణ కార్యాలయం, సేవాసదన్ 1,2, ప్రాంతాలు, సామాన్యభక్తుల నుంచి ధనవం తుల వరకు బసచేసే కాటేజీలు, విశ్రాంతి భవనాలు, అతిథిగృహాల గదుల్లో రోజువారీగా 25టన్నుల వరకు చెత్త ప్రోగవుతుంది. వారాంతం, రద్దీపెరిగిన రోజుల్లో అదనంగా మరో 10టన్నుల వరకు చెత్తసకరణ జరుగుతుంది.

ఈ చెత్తనంతా తిరుమలకు సమీపంలోని పాప వినాశనం మార్గంలోని కాకులకొండ వద్దకు చేర్చి అక్కడ ఎరువు తయారీకి వినియోగి స్తున్నారు. ఇలా చెత్తసేకరణలో టిటిడి ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం ప్రత్యేకంగా టిటిడిలో ఆరోగ్య విభాగం, పారిశుధ్యం విభాగాలు ఉండి సుమారుగా 3వేలమంది వరకు కార్మికులు సేవలందిస్తున్నారు. ప్రతిరోజూ నిరంతరాయంగా తిరుమలకొండపై పూర్తిగా చెత్తసేకరణచేసి లారీల్లో తరలిస్తారు. ఇందు కోసం ఎన్నోఏళ్లుగా ప్లాస్టిక్ చెత్తబుట్టలు వినియోగిస్తున్నారు. అయితే తిరుమలలో పర్యావరణ పరిరక్షణతో బాటు కాలుష్యనియంత్రణకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నాలుగు సంవత్సరాల క్రిందట తగిననిర్ణయం తీసుకున్నారు. పూర్తిస్థాయిలో తిరుమలలో ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ సంచులు వినియోగం నిషేధించాలని, అదే సమయంలో ప్లాస్టిక్ మంచి నీటి సీసాలు నిషేధించారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలుచేశారు. వాటి స్థానంలో స్టీల్,రాగితో తయారు చేసిన మంచి నీటి సీసాలను వినియోగించేలా అందుబాటులోకి తీసుకువచ్చారు. అంతేగాక అతిథి గృహాలు, కాటేజీల వద్ద ఆర్‌ఓ నీటిప్లాంట్‌లు ఏర్పాటుచేసి, కాగితపు గ్లాజులను భక్తులకు అందుబాటులో ఉంచారు. కొండపై ప్లాస్టిక్ వస్తువులు, సంచులు కనబడవు. ఇంకా తిరుపతి నుంచి వచ్చే భక్తులు,యాత్రికులు, ఉద్యోగులుకూడా ప్లాస్టిక్ మంచినీటి సీసాలు తీసుకు రాకుండా చర్యలు చేపట్టారు. ఇదంతా పక్కాగా అమలవుతుండటంతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుంది. ఇదే సమయంలో టిటిడి చెత్తసేకరణకు అనేక చోట్ల వినియోగిస్తున్న ప్లాస్టిక్ చెత్తబుట్టల స్థానంలో స్టెయిన్‌లెస్ స్టీల్ చెత్తబుట్టలు వినియోగించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆలోచన చేసి తగిన విధంగా అడుగులు వేశారు. ఇందుకు టిటిడి ఉద్యోగులు, అధికారుల కార్యాలయాల వద్దనేగాక అతిథి గృహాలు, కాటేజీలు, విశ్రాంతి భవనాలు ప్రాంతాల్లో కూడా స్టెయిన్‌లెస్ స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటు దిశగా ప్రతిపాదనలు సిద్దం చేశారు. ఇందుకు 3.10కోట్ల రూపాయలు నిధులు కూడా మంజూరుచేస్తూ పాలకమండలి ఆమోదించింది. ఇవన్నీ మరోనెల రోజుల్లో కార్యరూపం దాల్చనుంది. భారీ మొత్తంలో చెత్తసేకరణకు పెద్దపెద్ద స్టీల్ చెత్తబుట్టలు రానున్నాయి.

# పవన్ రాజకీయాలంటే ఓ వెబ్ సీరిస్ అనే రీతిలో వ్యవహరిస్తున్నారు: మంత్రి గుడివాడ



**విజయవాడ, జులై9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలంటే ఓ వెబ్ సీరిస్ అనే రీతిలో జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్నారని ఏపీ పరిశ్రమలశాఖ గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. ఆయన ఆదివారం మీడియాకు విడుదల చేసిన సమాచారాన్ని అనుసరించి మంత్రి అమర్నాథ్ పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుని పడ్డారు.రాజకీయం అంటే సినిమాటిక్‌గా పవన్ భావిస్తున్నారన్నారు.ఆయన వారాహి అనే పేరుతో నారాహి యాత్రను చేపట్టా రన్నారు. బాగానే ఉంది దీని సంబంధించి పవన్ మొన్నటి వరకు యాత్ర పార్ట్-1 నిర్వహించానని, ఇప్పుడు పార్ట్-2 నిర్వహిస్తున్నానని చెబుతున్నారన్నారు. ఇది విచిత్రంగా ఉందన్నారు.రాజకీయం అంటే ఏమన్నా ఇటిటి వెబ్‌సిరిస్ కాదన్నారు.పవన్ సినిమాల్లో హీరో, రాజకీయాలో సైడ్ క్యారెక్టర్ అని విమర్శించారు. వారాహి యాత్ర పవన్ వారం చేయగానే మంచాన పడ్డారు. మళ్లీ నాలుగురోజుల రెస్ట్ తీసుకుని, ఇప్పుడు పార్ట్-2 అంటూ వచ్చారన్నారు. మిమ్మల్ని హీరోని చేయాలని మీ పార్టీ నాయకులు అనుకుంటుంటే, పక్క సినిమా హీరో పక్కన నిలుచుంటారు, అక్కడే సినిమాలో విలన్ చంద్రబాబు అన్నారు.

175 సీట్లలో పోటీ చేసి, అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తే ఎప్పుడో ఒకప్పుడు ప్రజలు అవకాశం ఇవ్వొచ్చునన్నారు. చంద్రబాబు తోక పట్టుకుంటే, కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదుతామంటే ఎలా అన్నారు. చంద్ర బాబును భుజాన వేసుకుని తిరగడానికి రాజకీయ పార్టీ దేనికి అని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. 175 సీట్లు ఎలా కొట్టాలా ! అని మేం చూస్తుంటే, అసలు 175 సీట్లలో అభ్యర్థులను ఎలా పెట్టాలా అని చంద్రబాబు, పవన్ ఆలోచిస్తున్నారు.ఎంత తేడా ఉందన్నారు.175 సీట్లలో పోటీ చేసేందుకు కుడా వాళ్లకు అభ్యర్థులు లేరు, అలాంటి మీకు, మాకుపోటీనా?మీరు ఎన్ని యాత్రలుచేసినా 2019 ఎన్నికల ఫలితాలే రిపీట్‌హ అవుతాయన్నారు.

### ఎసి ప్రయాణికులను ఆకర్షించేందుకు
# 25 శాతం చార్జీలు తగ్గించిన రైల్వే

**గుంతకల్లు రైల్వే, జులై 9 ప్రభాతవార్త:** రైల్వే శాఖ దేశ వ్యాప్తంగా ప్రారంభిస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతోసహా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన అనుభూతి, విస్టాడామ్ ఎసి బోగీల్లో సిట్టింగ్ సదుపాయం గల అన్ని రైళ్లలో వేసవికాలం ముగిసి, వర్షాకాలం ప్రారంభం కావడంతో ఎసి బోగీల్లో ప్రయాణించేవారి సంఖ్య తగ్గడంతో ఎసి బోగీల ప్రయాణికులను ఆకర్షించేందుకు రైల్వేశాఖ 25 శాతం మేర చార్జీలను తగ్గించాలని నిర్ణయించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అన్ని రైళ్లకు సంబంధించిన ఎసి చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ తరగతుల్లో ప్రయాణించే ప్రయాణికులను ఆకర్షించేందుకు రైల్వేశాఖ తాజాగా ఈ నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. నిర్ధేశిత సెక్షన్లలో గత 30 రోజుల్లో 50 శాతం కంటే ఆక్యుపెన్సీ రైళ్లలో ఈ మేరకు చార్జీలు తగ్గించాలని రైల్వే మంత్రిత్వశాఖ, రైల్వే జోన్‌లన్నింటికీ ఆదేశించింది. తగ్గించిన ఈ ధరలు వెంటనే అమలులోకి వచ్చాయని, తాజాగా ప్రవేశ పెట్టిన ఈ నూతన పథకం ఏడాది పాటు అమలులో ఉంటుంది. అయితే మొదటి చార్జ్ రూపొందించే వరకు, కరెంట్ బుకింగ్ సమయంలో బుక్ చేసుకున్న టికెట్లకు 25 శాతం చార్జీల తగ్గింపు ఉటుంది. చార్జీలు మాత్రం యదావిధిగా కొనసాగిస్తున్నట్లు రైల్వే ప్రకటించింది.

# మహిళపై యాసిడ్ పోసి హత్యాయత్నం
### ఘటనలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**విజయవాడ,జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలో ఓ ఘాతుకం చోటు చేసుకుంది.తనతో సహజీవనం చేస్తున్న సహచరిణిని, ఆమె బిడ్డలను యాసిడ్ పోసి హత్యచేసేందుకు ప్రయత్నించాడో వ్యక్తి.జిల్లాలోని నందిగామ మండలం అయితవరం ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ ఘటనలో గాయపడిన ముగ్గురిని నందిగామ ప్రభుత్వాస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం అక్కడి వైద్యుల సూచన మేరకు విజయవాడ గొల్లపూడిలోని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రికి తరలించారు.వివాహమై భర్తతో విడిపోయిన తిరుపతమ్మ అనే యువతి తన కుమారుడితో కలిసి నివశిస్తుంది. ఆమె ఇటీవల సోషల్‌మీడియాలో పరిచయమైన మణిసింగ్‌తో ప్రేమలోపడింది.అది సహజీవనానికి దారి తీసింది.ఈ క్రమంలో అనారోగ్యానికి గురైన మణిసింగ్‌కు వైద్య చికిత్స తిరుపతమ్మమే చేయిస్తుంది. అయితే అతన్ని దూరంగా ఉంచుతుంది.తన సహచరిణి పట్ల అనుమానం పెరిగింది.ఆమె తనను విడిచిపెట్టాలని చూస్తుందని అపోహపడ్డాడు. ఆమెకు మరొకరితో కుటుంబ సభ్యులు వివాహంచేస్తారనే కొందరు చెప్పిన మాటలు విన్నాడు.దాంతో తిరుపతమ్మపై కక్షపెట్టుకున్నాడు. ఆమెను చంపాలనే ఆలోచనకు వచ్చాడు.ఈ క్రమంలో తిరుపతమ్మ తన కుమారుడు,బంధువుల అమ్మాయితో కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా శనివారం అర్ధరాత్రి సమయంలో యాసిడ్ తెచ్చి ఆమెను చంపెందుకు యాసిడ్ పోసాడు.ఈ ఘటనలో నిద్రిస్తున్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.వారు కేకలు వేయడంతో పక్కింటి వాళ్ళు వచ్చి,వారిని 108 అత్యావసర వైద్యసేవల వాహనంలో ఆస్పత్రికి తరలిచచారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.మరో వైపు అతని దుశ్చర్య కారణంగా గాయపడ్డ తిరుపతమ్మ,ఆమె కుమారుడు, బంధువల అమ్మాయి పరిస్థితి ఆందోళనకరంగా ఉందంటున్నారు.

# విఆర్వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా భూపతిరాజు



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎన్నికైన అసోసియేషన్ సభ్యులు

**విజయవాడ, జులై 9, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా భూపతిరాజు రవీంద్రరాజు, కార్యదర్శిగా ఎమ్ అప్పలనాయుడు ఎన్నికయ్యారు. ఆదివారం గాంధీనగర్ ఫిలిం చాంబర్ హాల్లో జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన భూపతిరాజు రవీంద్రరాజు మాట్లాడుతూ అసోసియేషన్ కృషితో అనేక విజయాలు సాధించడం జరిగిందని అన్నారు. జీవో నెం.64 ద్వారా విఆర్వోల పదోన్నతులు చట్టబద్ధత, బయోమెట్రిక్ హాజర్ మినహాయింపు, సర్వీస్ రూల్స్ సవరణ, జాబ్ చార్టెడ్‌లో అనేక విధులను సచివాలయ ఉద్యోగులకు బదలాయించుకోవడం ద్వారా పని భారాన్ని తగ్గించుకోగలమని ఆయన అన్నారు.

జీవో 658 ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్ ద్వారా సాధించుకోవడం జరిగిందని అన్నారు. కారుణ్య నియామకాలు సాధించడం గతంలో విఆర్వో మరణిస్తే గ్రేడ్-2 విఆర్వో ఇచ్చి 15వేల వేతనం వచ్చే, నేటి విఆర్వోలు మరణిస్తే జూనియర్ అసిస్టెంట్‌గా నియమించేలా సంఘం చేసిన కృషి ఫలితంగా పశ్చిమ గోదావరి జిల్లాలో విఆర్వో కుటుంబానికి న్యాయం జరిగిందన్నారు. లీవ్స్ సర్వీస్ మేటర్స్ అన్ని తాసిల్దార్ పరిధిలో ఉండే విధంగా పార్ట్‌టైమ్ విఆర్వోలకి పదివేల పారితోషికం ఇవ్వడం ద్వారా వారి ఆత్మాభిమానాన్ని ఇనుమడింపచేసి వారి కుటుంబాలను ఆదుకోవడం జరిగిందన్నారు. విఆర్వోల పరిష్కారానికి సంఘంద్వారా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో చిరంజీవిరావు, సుగుణ, నాగసాయి ఎన్నికలకు పర్యవేక్షణదారులుగా వ్యవహరించారు. ఏపి ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి, ఏపి జిఇఎ రాష్ట్ర కార్యదర్శి ఆస్కారరావు, ఏపి రెవెన్యూ జెఎసి చైర్మన్ వాసా దివాకర్ తదితరులు పాల్గొన్నారు.


భారత ప్రభుత్వం
రైల్వేల యొక్క మంత్రిత్వ శాఖ
PUB/0745
పత్రికా ప్రకటన

గుంటూరు డివిజన్ యొక్క గుంటూరు-పగిడిపల్లి సింగిల్ లైన్ బ్రాడ్ గాజ్ విద్యుద్దీకరణ సెక్షన్ యొక్క బొమ్మాయిపల్లి మరియు పగిడిపల్లి స్టేషన్‌ల మధ్య UP 12703 HWH - SC ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ యొక్క 07.07.2023న 11.30 గం.ల వద్ద జరిగిన అగ్ని ప్రమాదంపై ఉన్నత స్థాయి విచారణ నిర్వహిస్తోంది.

పై ప్రమాదంపై హైలెవెల్ కమిటీ 10.07.2023 మరియు 11.07.2023న ఉ.09.30 గం. వద్ద ఆపైన (5వ అంతస్తు, సంచాలన్ భవన్, సికింద్రాబాద్ డివిజన్, సికింద్రాబాద్)లో ప్రజలకు మరియు రైల్వే సిబ్బంది కొరకు విచారణ నిర్వహిస్తోంది.

పై ప్రమాదానికి సంబంధించిన ఎరుక మరియు అక్కడి సంబంధిత విషయాలు తెలిసిన ప్రజా సభ్యులు, సాక్ష్యం ఇవ్వగల కోరిక ఉన్నవారు విచారణ యొక్క తేదీ 10.07.2023న (ఉ.9.30 గం. నుండి సా.06.00 గం. మధ్య) మరియు 11.07.2023న కూడా పైన పేర్కొన్న స్థలంలో ఆ విధంగా చేయవచ్చును.

A1047 CPRO, దక్షిణ మధ్య రైల్వేచే జారీ చేయబడినది

వార్త

నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.

-సత్యసాయి బాబా

# క్రికెట్‌లోను తగ్గని పాకిస్థాన్ లొల్లి!


ఎప్పుడు ఏ పరిస్థితి ఎదురయినా సరే భారత్‌ను ఆడిపోసుకోవడం దాయాది దేశానికి పరిపాటిగా మారుతూ వస్తోంది. రాజకీయాలనుంచి భౌగోళిక ఉద్రిక్తతలపైన, ఆర్థిక వాణిజ్యరంగాల్లోను ఏరంగంలోకూడా భారత్‌ను వదిలి పెట్టిన పాపానపోలేదు. చివరకు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందిన క్రికెట్‌లోకూడా పాకిస్థాన్ లొల్లి చేస్తూనే ఉంది. ఈ యేడాది పాకిస్థాన్ నిర్వహించాల్సి ఉన్న ఆసియాకప్‌కు రాకుంటే తాము వన్డే వరల్డ్‌కప్‌కు రాబోమంటూ ఖరాఖండిగా తేల్చిన పాకిస్థాన్ ఒకవేళ భారత్ జట్టు పాకిస్థాన్‌లో పర్యటిస్తే వారి భద్రతకు పూచీగా నిలుస్తుందా అన్నది మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఈ పరిస్థితుల్లో 2020 నుంచి కూడా పాకిస్థాన్‌లో పర్యటించేందుకు భారత్ జట్టు భద్రతా కారణాలరీత్యా వెళ్లడం మానుకుంది. ఈసారి కూడా ఆసియాకప్ పోటీలు పాకిస్థాన్‌లోనే జరిగితే అందుకు వెళ్లబోమని భారత్ తెగేసి చెప్పింది. దీనితో పాకిస్థాన్ కూడా అందుకు ప్రతిగా తాము వన్డే వరల్డ్‌కప్‌కు ఆతిథ్యం ఇస్తున్న భారత్‌కు వెళ్లబోమంటూ భీష్మించుకుని కూర్చుంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్‌గా బిసిసిఐ కార్యదర్శి జైషా వ్యవహరిస్తుండటంతో ఇపుడు ఐసిసి జోక్యం అనివార్యం కావడం అందుకు అనుగుణంగానే ఐసిసి పాకిస్థాన్ క్రికెట్‌బోర్డుకు క్లాస్ తీసుకోవడంవల్లనే ఇపుడు ఆసియా కప్ ఆతిథ్యానికి ఎట్టకేలకు హైబ్రిడ్ మోడల్‌కు అనుమతినిచ్చింది. గతనెల మధ్యస్తం వరకూ కొనసాగిన ఈ రగడచివరకు ఐసిసి జోక్యంతోనే సద్దుమణిగింది. నాలుగు మ్యాచ్‌లు పాకిస్థాన్‌లోను మిగిలిన తొమ్మిది మ్యాచ్‌లు శ్రీలంకలోను నిర్వహించేందుకు అంగీకారం కుదిరింది. అంతా బాగానే ఉంది. ఇపుడు వన్డే వరల్డ్‌కప్‌పరంగా చూస్తే పాకిస్థాన్ అనుసరించిన మొండివైఖరికి ఐసిసి ఝలక్ ఇచ్చిందనే చెప్పాలి. భారత్‌లో ఆడే పరిస్థితిలేదని, అందుకు భారత్ మాజట్టుకు జవాబుదారి అవుతుందా అంటూ లెక్కలేనన్ని ప్రశ్నలు గుప్పించింది. మాజీ ఛైర్మన్ రమీజ్‌రజా నుంచి ప్రస్తుత ఛైర్మన్ నజమ్‌సేథివరకూ నరేంద్రమోడీ స్టేడియంలో అయితే ఆడబోమని వేదికలు మార్చాలంటూ గొణిగింది. ఏదో ఒకరూపంలో భారత్‌కు క్రికెట్‌రంగంలో ఉన్న పట్టుపై దెబ్బకొట్టాలన్న కుట్రలే పాకిస్థాన్‌కు ఆది నుంచి ఆలవాటుగా మారాయి. వాస్తవానికి అప్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, భారత్, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక దేశాలు ఆసియా క్రికెట్ మండలిలో సభ్యదేశాలుగా ఉంటున్నాయి. ఆసియా కప్ రగడ వీడిందనుకుంటే ఇపుడు భారత్ నిర్వహిస్తున్న వన్డే వరల్డ్‌కప్‌కు సవాలక్ష షరతులు విధించి పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మరీ బయట పెట్టుకుంది. గతంలో క్రికెట్‌నుంచి రాజకీయాల్లోకి వచ్చి ప్రధాని అయిన ఇమ్రాన్ ఖాన్ హయాంనుంచి ప్రస్తుత షెహబాజ్ హుస్సేన్‌ప్రభుత్వంలో కూడా ఇదే లొల్లి కొనసాగుతోంది. భారత్‌కు తమ జట్టును పంపించేముందు పాకిస్థాన్ ఆడే మ్యాచ్‌లున్న వేదికలవద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలనకు ఒక ఉన్నతస్థాయి బృందాన్ని పంపించాలని నిర్ణయించింది. అక్టోబరులోప్రారంభిస్తున్న ఈటీమ్‌కు పాక్ విదేశాంగమంత్రి క్షుణ్ణంగా పరిశీలిస్తారు. అన్నికోణాలనుంచి భారత్‌వైపు నుంచి తమకు ఎదురయ్యే ముప్పు ఏదైనా ఉందా అంటూ శోధించి నివేదిక ఇచ్చినతర్వాత పాకిస్థాన్ తన దేశ క్రికెట్‌బోర్డుకు వన్డే వరల్డ్‌కప్ జట్టును పంపించేందుకు అనుమతినిస్తుంది. ఇప్పటికే ఐసిసి, బిసిసిఐలు వన్డేవరల్డ్‌కప్ షెడ్యూలును విడుదలచేసాయి. ఈతరుణంలో పాకిస్థాన్ జట్టు ఆడే మ్యాచ్‌లున్న క్రికెట్ నగరాలను సందర్శించి స్వయంగా గ్రౌండ్‌లోకి వెళ్లి అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నివేదిక ఇస్తుంది. ఇందుకోసం పాక్ తాత్కాలిక ఛైర్మన్ జకాఅష్రాఫ్‌ను ఐసిసి సమావేశానికి హాజరుకావాలని ఆదేశించడంతో అటుగా ఇపుడు వన్డే వరల్డ్‌కప్‌పైనే చర్చించేందుకు వెళ్లారు. ఏది ఎలా ఉన్నా క్రీడలకు రాజకీయాలకు ముడిపెట్టి చూడటం మంచిపద్ధతి కానేకాదు. ప్రతిభ ఎక్కడ ఉన్నా ప్రోత్సహించి పైకి తీసుకురావడం పాలకుల ముందున్న తక్షణకర్తవ్యం. అంతేకాని భౌగోళిక ఉద్రిక్తతలు, రాజకీయాలు, కుట్రలు కుతంత్రాలు, మిలిటెంట్ల జొరబాట్లను ప్రోత్సహిస్తూ చివరకు ప్రపంచ వ్యాప్త ఆదరణ పొందిన క్రికెట్‌లోకూడా తనవంతు వక్రబుద్ధిని ప్రదర్శిస్తే పాకిస్థాన్‌ను ఆ దేశ క్రికెట్‌బోర్డును క్రికెట్ అభిమానులు క్షమించరు. ఎక్కడైనా మ్యాచ్‌లు ఆడతాం, ఏస్టేడియంలో ఎక్కడ నిర్వహించినా మా సత్తా చూపిస్తామని జబ్బలు చరుచుకుంటున్న పాక్‌జట్టును చూసిఅయినా ఆదేశం ఎందుకు ముందుకురావడంలేదన్నది అంతుబట్టని రహస్యం. కేవలం రాజకీయం కోసమేనా పాకిస్థాన్ ఈ నాటకాలు ఆడుతున్నదనడానికి అటు ఆసియాకప్, ఇటు వన్డేవరల్డ్‌కప్‌లో చూపుతున్న ఆంక్షలు, షరతులు ప్రత్యక్ష నిదర్శనంగా మారతాయనడంలో ఎలాంటి సందేహంలేదు. నిరంతరం సరిహద్దుల వెంబడి డ్రగ్స్ స్మగ్లింగ్‌ప్రోత్సహించడం, ఆపైన అంతర్జాతీయ సరిహద్దురేఖ వెంబడి మిలిటెంట్ చొరబాట్లను ప్రేరేపించడం భారత్‌లో అశాంతిని రెచ్చగొట్టాలన్న కుట్రలే తప్ప స్నేహపూరితవాతావరణంలో ఇరుదేశాలు కనీసం క్రికెట్‌లో అయినా చేయిచేయి కలిపి ముందుకు నడిస్తే ప్రపంచ దేశాలు సైతం ఎంతో సంతోషిస్తాయని పాకిస్థాన్‌కు ఇప్పటికీ తెలియడంలేదు. ఇమ్రాన్‌ఖాన్ హయాంలో పెచ్చుమీరిన ఉద్రిక్తతలను కనీసం షరీఫ్‌ప్రభుత్వంలో అయినా తగ్గుతాయని, ఇరుదేశాల మధ్య స్నేహం చిగురిస్తుందని అందరూ ఆశించారు. కనీసం క్రికెట్‌నుంచి అయినా ఆ మైత్రికి బీజం పడుతుందని క్రికెట్ అభిమానులు ఆశించారు. కానీ ఆ దిశగా ముందుకు అడుగులు పడలేదు సరికదా మరింతగా ఆంక్షలు పెడుతూ గొంతెమ్మ కోరికలు కోరి పాకిస్థాన్ మరోసారి క్రికెట్ ప్రపంచంలో చులకన అయిందని తెలుసుకోకపోతే క్రీడలరంగంలో కూడా అభాసుపాలు కాకతప్పదు.

మానవునికి తెలిసిన అతి ప్రాచీనమైన దివ్య ఔషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేకపోవచ్చు. కానీ మిత్రుని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు

### గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రస్తుతం ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను చూస్తుంటే ఎల్నినో ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది. దీనివల్ల కరవు నుంచి అతి తీవ్ర కరవు ఏర్పడే అవకాశం ఉంది. భూతాపం కూడా రెండు డిగ్రీల సెల్సియస్ మేర పెరిగే అవకాశంఉంది. ఇప్పటికే వర్షాభావ పరిస్థితుల వల్ల పంట విత్తు వేయడం నెల రోజులు ఆలస్యం అయింది. పంటల విస్తీర్ణంతోపాటు, దిగుబడి కూడా తగ్గే అవకాశం ఉంది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా ఆహార ధాన్యాల దిగుబడి తగ్గి, ఆహారధాన్యాల కొరత ఏర్పడి, ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ఆహార ధాన్యాలధరలను కట్టడి చేయాలంటే ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి పంటలను కొనుగోలు చేసి ప్రజలకు సరసమైన ధరలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి..

-పాలెప్పగారి రంగనాథ్ యాదవ్, సింగెపల్లి

### పెండింగ్ దరఖాస్తులు

రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో కొన్ని నెలలుగా పరిష్కారానికి నోచుకోని పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలుతీసుకోవాలి. రసీదులు ఇచ్చి నెలలకొద్ది ప్రజలను తిప్పుతున్నారు. ఒకవారం రోజులపాటుపెండింగ్ దరఖాస్తులను పరిశీలించడానికి ప్రభుత్వం ఒక ప్రణాళిక రూపొందించాలి. ప్రజలు ఆఫీసుల చుట్టూ ప్రతిరోజూ తిరుగుతున్నారు. గ్రామస్థాయి ఆఫీసునుండి రాష్ట్రస్థాయి ఆఫీసు వరకు ప్రతి ఆఫీసులో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### స్థలాల కబ్జాను అరికట్టాలి

వికలాంగుల ఇంటి స్థలాలుకబ్జా చేసిన వారిపై రెవెన్యూశాఖకు పోలీసు శాఖ ఫిర్యాదులు చేసి మూడు నెలలు గడిచినా పరిష్కరించని అధికారులపై ప్రభుత్వ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. వికలాంగుల ఇంటి స్థలాలను ఆక్రమించడమే కాక వారిపై దాడులు దౌర్జన్యాలు రౌడీయిజం చేస్తున్న ఇండ్ల స్థలాల అక్రమదారులపై వికలాంగుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం శిక్షించాలని ప్రభుత్వానికి మనవి. వికలాంగులపై అధికారులు వివక్షత చూపుతున్నారు. ఇంటి స్థలం సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరిగి తిరిగి వేసారి పోతున్నారు. ఇంటిస్థలాలకు సంబంధించిన సమస్యను పరిష్క రించి న్యాయం చేయాలి. స్థలాలను కబ్జాచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. స్థలాలను కబ్జా చేసినా ఫలితం లేకుండా చట్టాలు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### పెరుగుతున్న పచ్చదనం

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సర్వేల్లో ఎంపిక కాబడే ఉత్తమ గ్రామపంచాయతీలు, ఉత్తమ పట్టణాలు, ఉత్తమ జిల్లాలన్నీ తెలంగాణలోనే ఉండడం రాష్ట్రవాసులందరికీ ఎంతో గర్వకారణం. స్వచ్ఛసర్వేక్షణ్ పేరుతో కేంద్రంచేపడుతున్న సర్వేలో రాష్ట్రంలోని నగరాలుఅగ్రగామిగా నిలుస్తున్నాయి. పట్టణీకరణలో దేశంలోనే తెలంగాణ ఐదవస్థానంలో ఉన్నదంటే నగర కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎంత చక్కగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. పట్టణాభివృద్ధి శాఖ చేపడుతున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయంటూ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీసైతం ప్రశంసించడం విశేషం. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం అటవీ విస్తీర్ణం పెరగడా నికి దోహదపడింది. గతం కంటే తొమ్మిది శాతం అదనంగా పచ్చదనం పెరిగినట్టు దేశంలోనే ఈ పెరుగుదల అత్యధికం అని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళంజిల్లా

### విద్యుత్ ఛార్జీలు పెంచవద్దు

తెలుగుదేశంప్రభుత్వంహయాంలో ఐదుసంవత్సరాలలో 24/7 సరఫరాతోపాటు ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. ప్రభుత్వం అధికారం చేపట్టినతర్వాత ఈ నాలుగేళ్లలో ఎనిమిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి కార్మికులు, సామాన్య ప్రజల నడ్డి విరగ్గొడుతున్నారు. చిన్నపరిశ్రమల్లో పనిచేసేకార్మికులకు కరెంటు సరఫరా లేని మూలంగా పనులు లేక రోడ్డున పడుతున్నారు. బోర్లు పనిచేయక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయి కర్షకుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఎన్నికల ముందు పాదయాత్రలోజగన్మోహన్‌రెడ్డి ఛార్జీలుపెంచబోమని, ఇరవై నాలుగు గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని, అల్పాదాయ వర్గాలకు రెండువందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏరుదాటక బోడిమల్లయ్యగా మారడంతో పాటు వేల కోట్ల భారం ప్రజలపై వేయడం దారుణం.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

### సొమ్ము ఒకరిది సోకు ఒకరిది

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి కెసిఆర్‌ను సిఎంను ఆయన కుటుంబ సభ్యులను మంత్రులను చేసింది కాంగ్రెస్‌పార్టీ. కల్వకుంట్ల కుటుంబం కాంగ్రెస్ పుణ్యంతో కోటీశ్వరులై రాజభోగాలు అనుభవిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో అధికార పదవులను అనుభవిస్తున్నారు. రాష్ట్రసాధనలో తీవ్రంగా నష్టపోయిన కాంగ్రెస్ పార్టీకి మాత్రం రిక్తహస్తమే మిగిలింది.

-రాశి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చుక్కలు చూపిస్తున్న ధరలు

**స్వాతంత్ర్యనంతరం నిత్యవసర సరుకుల ధరల వ్యాపారంపై ప్రభుత్వ ఆజమాయిషీ ఉంది. ధరలు పెరిగిన సందర్భాల్లో ప్రభుత్వం ధరలు నిర్ణయించడమేకాక సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం ప్రత్యేక అమ్మకపు దుకాణాల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు సరుకులు అందించాలి. వ్యాపారస్తుల సరుకుల నిల్వపై అధికారుల నియంత్రణ ఉండాలి. నియంత్రణకు మించి సరుకులు ఉంటే వ్యాపారస్తులు వాటిని అనివార్యంగా మార్కెట్‌కి విడుదల చేయాలి. సరుకులు మార్కెట్లోకి రాగానే గత ధరలకు, ఈధరలకు పెద్దతేడా లేకుండా అమ్మకాలు జరగాలి. ప్రతి మార్కెట్లో కిరాణం షాపుముందు ధరల బోర్డు పెట్టాలి. దాన్ని తప్పకుండా అమలుపరచాలి.**

లకావత్ చిరంజీవి నాయక్

దేశంలో రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలతోపాటు కూరగాయల ధరలు అమాంతంగా పెరగడంతో సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. రోజువారి ఆదాయం మూరెడైతే ఖర్చు మాత్రం బారెడవుతుండటంతో బతుకు ఎలా సాగించాలన్న సందిగ్ధంలో పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు తల్లడిల్లుతున్నారు. ప్రతిరోజూ ధరలు పెరుగుతుండడంతో సామాన్యుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. నిత్యవసర కూరగాయల ధరలు రోజురోజుకు పెరగడంతో పట్టపగలే వినియోగదారుడికి చుక్కలు కనిపిస్తున్నాయి. చిల్లర దుకాణాల నుంచి సూపర్ మార్కెట్ల దాకా వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయి. దీంతో కేంద్రప్రభుత్వం ధరలను ఇష్టారాజ్యంగా పెంచేస్తున్నది. దీంతో సామాన్య ప్రజలు ఇంటి నుండి మార్కెట్‌కు వెళ్లాలంటే జంకుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలను పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వాలు ప్రకటించినా ఆ దిశలో అధికారుల చర్యలు లేకపోవడంతో వినియోగదారులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా పెరిగిన ధరలతో సామాన్య ప్రజల బతుకులు అస్తవ్యస్తంగా మారింది. దీనికి ఉదాహరణ కూరగాయలు మార్కెట్లో టమాట, పచ్చిమిర్చి ధరలే నిదర్శనం. దేశంలో ఉండే పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన సామాన్య ప్రజలు ఏకూరకు అయినా వాడే టమాట రోజురోజుకు విపరీతంగా కొనలేని ధరలతో పెరుగుతుంది. ప్రతిరోజు సుమారు కిలోకు 200 రూపాయల నుండి 300 రూపాయల వరకు ధరలు పలుకుతుంది. ఇక మిర్చి అయితే కొనలేక వెనుక తిరుగుతున్నారు. ఇక నిత్యవసర వస్తువుల ధరలు మంచి నూనె, పాలు, పప్పులు రాకెట్ వేగంతో దూసుకుపోయే పరిస్థితి ఈ దేశంలో ఉన్నది. దేశంలో సుమారు 27శాతం మంది సామాన్యపేద ప్రజలు పప్పువాడకం మానేశారు. నిత్యవసర వస్తువులు వాడడం తగ్గించారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణకు సవరణ చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో ఎలా ఓటు రాబట్టుకోవాలో అనే ఆలోచనలో పథకాలు రచిస్తున్నారు తప్ప దేశ ప్రజానీకం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో కనీసం ఆలోచన కూడా చేయకపోవడం శోచనీయం. మొక్కుబడి పర్యటనలు చేయడం ద్వారా అసలు సమస్యలకు పరిష్కారం లభించదు అని ఇకనైనా గ్రహించాలి. దేశంలో చాలా మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం పాలకులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. దీనికి తోడు దేశవ్యాప్తంగా జులైనెల ప్రారంభమైనా సరైన వర్షపాతం నమోదు కాలేదు. తూతూ మంత్రంగా వర్షాలు పడతాయని వాతావరణశాఖ తెలుపుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో రైతులకు




లాభసాటిగా వ్యవసాయరంగం మార్చేందుకు పాలకులు నూతన విధానాన్ని ప్రవేశపెట్టాలి. నూతన వంగడాలు పంటల సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించాలి. రాబోయేకాలంలో ఆహార ఉత్పత్తులకు ఆటంకం లేకుండా చూడాలి. తద్వారా దేశ జనాభా అనుగుణంగా ఆహారధాన్యాలు భద్రత కల్పించవచ్చు. అధిక ధరలకు కళ్లెం వేయవచ్చు. అదే సమయంలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయాలి. అప్పుడు మాత్రమే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే అవకాశం ఉంటుంది అని గ్రహించాలి. జిఎస్టీ నెలకు లక్షా యాభై కోట్ల రూపాయలు సమకూరినా సెన్సెక్స్, నిఫ్టీ వంటివి లాభాల బాటలో పయనించినా నిత్యవసర వస్తువుల ధరలు మాత్రం నియంత్రణ చేయకుండా ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా దేశం వాస్తవ అభివృద్ధి సాధించలేదు అని గ్రహించాలి. మార్కెట్లో కూరగాయల ధరలు కిరాణా సరుకులతో పోటీ పడుతున్నాయి. మేమేమీ తక్కువ కాదు అనుకుంటున్నాయోఏమో ఆ మాటకొస్తే డీజిల్, పెట్రోల్, విద్యుత్, వంట గ్యాస్, నిత్యవసర ధరలతో పైపై అంటున్నాయి. నిత్యవసర ధరలతోపాటు కూరగాయల ధరలు రోజురోజుకు ఆకాశం అంటుతూ వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. వడగాల్పు దెబ్బ తగిలినా కోలుకోవచ్చు. కానీ కూరగాయాల దెబ్బ తగిలితే మాత్రం కోలుకోలేమని ప్రజలు గ్రహిస్తున్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరి ఇంట్లో వాడుకునే నిత్యవసర ధరలతోపాటు కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రోజువారీ కూలీ చేసే ప్రజలు మూడుపూటలు తిండి తినలేని పరిస్థితి ఎదురవుతుంది. ప్రజలకు అవసరమయ్యే ఏదో ఒక వస్తువుకు ధర రోజురోజుకు విపరీతంగాపెరగడంతో నిత్యంప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ధరలు పెరుగుతున్న వేల పేదలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు ఎవరికీ పట్టడం లేదు. ప్రజలు ఇంట్లో నుంచి మార్కెట్‌కి వెళ్లాలనుకుంటే కనీసం నెలకు సరిపడా నిత్యావసర వస్తువుల కొనాలంటే సుమారు మూడువేల రూపాయల నుండి నాలుగువేల రూపాయల వరకు తీసుకెళ్తేనే ఒక్కపైసా కూడా మళ్లీ మిగలడం లేదు. వారానికి సరిపడా కూరగాయలను కొనాలని మార్కెట్‌కి వెళ్లాలనుకుంటే ఐదువందల రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకు ఖర్చు అవుతుందని సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్వాతంత్ర్యనంతరం నిత్యవసర సరుకుల ధరల వ్యాపారంపై ప్రభుత్వ ఆజమాయిషీఉంది. ధరలు పెరిగిన సందర్భాల్లో ప్రభుత్వం ధరలు నిర్ణయించడమేకాక సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం ప్రత్యేక అమ్మకపు దుకాణాల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు సరుకులు అందించాలి. వ్యాపారస్తుల సరుకుల నిల్వపై అధికారుల నియంత్రణ ఉండాలి. నియంత్రణకు మించి సరుకులు ఉంటే వ్యాపారస్తులు దాని అనివార్యంగా మార్కెట్‌కి విడుదల చేయాలి. సరుకులు మార్కెట్లోకి రాగానే గత ధరలకు, ఈధరలకు పెద్దతేడా లేకుండా అమ్మకాలుజరగాలి. ప్రతి మార్కెట్లో కిరాణం షాపుముందు ధరల బోర్డు పెట్టాలి. దాన్ని తప్పకుండా అమలుపరచాలి. సామాన్యప్రజలు కూలీచేసిన వారి మొత్తం సంపాదన ఇంటిఖర్చులకే సరిపోతోంది. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో దిక్కుతోచనిస్థితిలో సామాన్యమధ్యతరగతి ప్రజలున్నారు. ●

# మానవ అక్రమ రవాణా ఇకనైనా ఆగేనా?

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ప్రపంచవ్యాప్తంగా అనాథలైన బాల, బాలికలను అపహరించే దొంగల ముఠాలు తయారయ్యాయి. వీరుకాసుల కోసం కక్కుర్తిపడి, పిల్లలను సుదీర్ఘ ప్రాంతాలకు వివిధ పద్ధతుల్లో తరలిస్తున్నారు. ఇలా వీరిని అక్రమ రవాణా చేసి వివిధ అసాంఘిక చర్యలకుపాల్పడే అక్రమ వ్యాపారులకు వారిని అమ్మేస్తున్నారు. నేడు డ్రగ్స్, ఆయుధాలు అక్రమ రవాణా సరసన, మానవ అపహరణ, రవాణా కూడా నేర ప్రపంచంలో లాభదాయక వ్యాపార వస్తువుగా చెలామణి అవుతుంది. ఇలా అపహరణకుగురైన బాలబాలికలను బానిసలుగా మార్చి గనులలో, ఫ్యాక్టరీలలో వెట్టిచాకిరీ చేయిస్తారు. కొందరిని లైంగిక అవసరాలకు వాడుకుంటారు. ఇలా మనుషులను అక్రమ రవాణా చేసే ముఠాలకు ఇండియా కూడా ఒక లాభసాటి వ్యాపారఅడ్డాగా మారిపోయింది. ఇదే విషయాన్ని 2018లోనే అమెరికా విదేశాంగ శాఖ నివేదికలో వెల్లడించింది. ముఖ్యంగా అందంగా ఉన్న పేద, అనాథ యువతులను ఉద్యోగాలు, సినిమాల్లో అవకాశాలు ఇప్పిస్తామని ప్రలోభపెట్టి వారిని లోబరుచుకుంటారు. ఇటీవల బంగ్లాదేశ్ నుంచి అందమైన అమ్మాయిలను కోల్‌కత్తా తీసుకువచ్చి వ్యభిచార కూపంలో దించిన ఉదంతాలెన్నో పత్రికలలోచూశాం. వారిలో వయసు ఉడిగిపోయిన వారి నుండి మూత్రపిండాలు, కాలేయాలు, అంగట్లో సరుకులైనాయి. ఇలాంటి దారుణ దందా కథనాలు కూడా చదివాం. ఇలాగే నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ నుండి ఇటువంటి తరలింపులు నేటికీ కొనసాగుతున్నట్లు తాజా కథనాలు తెలుపుతున్నాయి. ఇలా ఇరుగుపొరుగు దేశాల నుండి తరలించిన అమ్మాయిల్ని ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ నగరాలకు చేర్చి ఆపైన పశ్చిమ ఆసియా, ఆగ్నేయాసియా దేశాలకు అక్రమ రవాణా చేస్తున్నట్లు సంబంధిత అధికారులే వెల్లడిస్తున్నారు. ఇలా అక్రమ రవాణాలో చిక్కుకొని తెలివిగా తప్పించుకున్న వారి కోసం వసతిగృహాలు ఏర్పరిచి, వారికి జీవనోపాధి కల్పించాలన్న సూచనలు గతంలోవినిపించాయి. ఆ స్ఫూర్తిని బలపరుస్తూ, సరిహద్దుప్రాంతాల్లో ప్రత్యేకవసతి గృహాలు ఏర్పాటునిమిత్తం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతప్రభుత్వాలు ముందుకువస్తే సహకరించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తపరిచింది. ఈ పునరావాస కేంద్రాలలో బాధితులకు ఆశ్రయం, ఆహారందుస్తులు, ప్రాథ



మిక ఆరోగ్య సదుపాయాలు వంటివి సమకూర్చాలని నిర్ణయించారు. లోగడ బీహార్, మణిపూర్, మేఘాలయ తదితర రాష్ట్రాల్లోని బాలల సంరక్షణ కేంద్రాలు వెలిశాయి. అయితే అవి అసలు లక్ష్యాలనువిస్మరించి 'కంచేచేను మేసినట్లు'గా వక్రమార్గంపట్టాయి. ఉదాహరణకు ముజాఫర్‌పూర్ సంరక్షణ కేంద్రంలో ఆశ్రయం పొందిన 34 మంది బాధిత బాలికలపై లైంగిక దాడులు చేసిన దురాఘాతం బయటపడింది. సుప్రీంకోర్టు ఈ కేసును అత్యంత తీవ్రమైన విషయంగా పరిగణించింది. ఈమధ్య కొత్తగా సరిహద్దు ప్రాంతాల్లో నెలకొల్పుతామంటున్న వసతి గృహాల్లో ఇటువంటి నేరపూరిత చర్యలేమీ పునరావృతంకాకుండా ప్రభుత్వాలు తగిన కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. నేటికీ దేశంలో రోజుకు సగటున వందమందికిపైగా పిల్లలు అదృశ్యమైపోతున్నారంటూ బచపన్ బడావో ఆందోళన్ అనే స్వచ్ఛందసంస్థ 2013లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అలాంటి వారిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంద్వారా వారి ఆచూకీ కనిపెట్టాలని కోరింది. పటిష్టసంకల్పంతో సరైన కార్యాచరణతో రాష్ట్రాలుపూనుకోవాలని ఆ సంస్థ అభ్యర్థించింది. అయినాకేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు తమఉదాసీనతను వీడటం లేదు. వారి నిర్లక్ష్యం, అసమర్థత కారణం గా ఈ అక్రమ రవాణా ఇంకా కొనసాగుతుంది. ఇప్పటికే భారత దేశం నుండి లక్షల సంఖ్యలో ఆడపిల్లలు వ్యభిచారకూపంలో చిక్కుకొనిఉంటారని అంతర్జాతీయ కార్మికసంస్థ అంచనా వేసింది. భారత్‌లోకి ఈశాన్య ప్రాంతాలైన నేపాల్, బంగ్లాదేశ్, యువతుల అక్రమ తరలింపు జరుగుతుందని అంచనా. చిన్నపిల్లలతో అశ్లీల చిత్రాలు రూపొందించి చెలామణి చేస్తున్న వాళ్లపైఆపరేషన్ మేఘచక్ర పేరిట దేశవ్యాప్తంగా సిబిఐ విస్తృత దాడులుచేసింది. అయినా ఈ అక్రమ రవాణా ఆగడాలు తగ్గడం లేదు. దేశంలో ఇప్పటికీ ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒకరుచొప్పున చిన్నారులు తప్పిపోతున్నారు. వారి ఆచూకీ దొరకటంలేదు. వారిలో సగం మందివరకు శాశ్వతంగా అదృశ్యమైపోతున్నారు. బాలబాలికలపై లైంగికదాడులకు తెగబడ్డ వాళ్ల భరతం పట్టేందుకు 2012లో 'ఫోక్సో చట్టాన్ని' కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. అయినా 2023 జనవరి నాటికి 2.43 లక్షల ఫోక్సో కేసులు కోర్టుల్లో అపరిష్కృతంగా పోగుపడి ఉన్నాయి. ఇలాంటి చట్టాన్ని రూపొందించడం ఒకఎత్తైతే దాన్ని అమలు పరచడంలో మరో సవాలు మన ప్రభుత్వాల అలసత్వవైఖరి చట్టస్ఫూర్తినే తూట్లుపొడుస్తున్నాయి. ఈ దుష్కరమూకల పీచమణచాలంటే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్యవివిధ దేశాల మధ్య సమన్వయం ఉండాలి. పటిష్టమైన ప్రణాళిక, ఉమ్మడి కార్యాచరణ ఉండాలి. ●

# విదేశాంగ విధానంలో భారత్ కొత్త పుంతలు

బి. లలితానంద ప్రసాద్

ఒకప్పుడు 2005లో వీసా తిరస్కరించబడిన వ్యక్తికి అదే దేశం ఇప్పుడు సమస్త రాజ మర్యాదలతో ఆహ్వానం పలికింది. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు కాలంలో ఇంతటి గౌరవం పొందిన బహుకొద్ది మందిలో అరుదైన వారు కావడం మనప్రధాని ప్రత్యేకత. గత నెలలో అక్కడి కాంగ్రెస్ని మన ప్రధాని రెండోసారి అడ్రస్ చేశారు. అలాగే అక్కడ అధికార, అనధికార, వ్యాపార, మేధో విభాగాల వారు అనేకులుని కలిశారు. అంతమాత్రాన మనదేశం అమెరికాకి పొత్తు కుదుర్చుకున్న పూర్తి మిత్రదేశం అనడానికి లేదు. వారు ఆశిస్తున్న రీతిలో ఏ విధంగానూ భాగస్వామికాదు. ఇందుకు దాఖలాలు అనేకం. ఇక్కడ అక్కడ రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఎవరు నెగ్గినా ఇదే పరిస్థితి ఉండవచ్చును. మనదేశంలో వలస పాలన తాలూకు దాష్టీకాలు ఇక్కడ ఎవరూ ఎప్పటికీ మరువరు. ఆ కారణంగాను ఇంకా అనేక ఇతర కారణాల వలన ఇండియా ఎప్పుడు స్వతంత్ర పంథానే అనుసరిస్తుంది. తన సార్వభౌమత్వాన్ని సందేహాతీతంగా నిరూపించుకుంటూ ఉంటుంది. అనేక ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అలీన దేశాలలో కీలక భాగస్వామిగా ఉండి ఇరుపక్షాలలో ఎటువైపు మొగ్గలేదు. అది ఇప్పటి బహుళపక్ష దౌత్య విధానాలకు అన్ని విధాల దారితీసింది. వాటిని మరింత పటిష్టపరుస్తుంది. మన విదేశాంగ మంత్రి మాటల ప్రకారం 'ఇండియా' అన్ని దేశాల నుండి సత్సంబంధాలు ఆశిస్తుంది అన్నారు. ఎవరైనా తాము ఒక్కరితోనే భారత్ సంబంధాలు కలిగి ఉండాలి అనుకుంటే నిరాశ చెందాల్సిందే. తన సార్వభౌమత్వాన్ని కాపాడుకునే ప్రయత్నంలో ఏ దేశంతో అయినా సంబంధాలు కలిగిఉండి వాటిని మెరుగుపరుచుకునే హక్కులను మనదేశ ప్రయోజనాలరీత్యా ఎవరికీ తాకట్టు పెట్టదలుచుకోలేదు. రష్యా, ఇరాన్, అవసరమైతే చైనాతోనూ పరస్పర సంబంధాల పటిష్టతకు ఏమాత్రం వెనుకాడటం లేదని ఇటీవల ప్రయత్నాలు పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఇందుకు గతంలోనూ దాఖలాలుఅనేకం. 9/11అమెరికాలో ట్విన్‌టవర్స్పై దాడులు అనంతరం మన సైనిక దళాలను అఫ్ఘాన్‌కి పంపాలని అమెరికా కోరింది. మన మిలిటరీ దాన్ని తిరస్కరించింది. అలాగే అమెరికా 2003లో ఇరాక్‌ని ఆక్రమించినప్పుడు అప్పటి మన ప్రధాని వాజ్‌పేయి మన సైనిక మద్దతును నిలుపుదల చేశారు. అదే రీతిలో ఇప్పుడు కూడా రష్యా ఉక్రెయిన్ ఘర్షణల్లో అమెరికాని ఏమాత్రం పట్టించుకోకుండా స్వతంత్ర పంథా పాటించడం మనకు మన ఆత్మస్థైర్యానికి ప్రతీక్ష. ఇది స్వతంత్ర వ్యక్తిత్వాన్ని ద్విగుణీకృతం చేసింది. రష్యాపై ఆంక్షలను ఏమాత్రం పరిగణించక రష్యా నుండి రికార్డుస్థాయిలో ముడిచమురు మనదేశం దిగుమతి చేసుకుంటుంది. ఎప్పటి నుండో దిగుమతులు అయిన రక్షణ పరికరాలు, ముడి పదార్థాలు, మన భారీపరిశ్రమ స్థాపనలో వారి సహాయసహకారాలు, విపత్కర సమయాల్లో వారి స్నేహహస్తం లాంటివి ఎవరూ కాదనలేనివి. పలుసందర్భాలలో అమెరికా నిర్ణయాలు విధానాలకు సంబంధించి మనదేశం తన అసమ్మతిని ఎన్నడూ దాచుకోలేదు. వీటిలో బహిరంగ మార్కెట్లో ఇరాన్, వెనిజులా ఆయిల్ కొనుగోలు నిషేధం లాంటివి ఉన్నాయి. అలాగే ఇరాన్‌ని ఎస్‌సిఒ(షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్) బహుళపక్షం వేదికలో చేర్చడానికి మన ప్రభుత్వం కృషి చేసింది. ఈ సంస్థ2001లో రష్యా, చైనాల చొరవతో ఏర్పడింది. మే నెలలో దీని విదేశాంగ మంత్రుల సమావేశానికి ఆతిథ్యదేశం అయింది. తాజాగా మన ప్రధాని తన వర్చువల్ ప్రసంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదాన్ని ప్రస్ఫుటంగా ప్రస్తావించారు. ఒకపక్క చైనా, పాకిస్థాన్‌తో మనకు సరిహద్దు ఉద్రిక్తత, వివాదం ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఉన్నప్పటికీ అంతలోనే ఓ పదిహేను రోజుల్లో క్వాడ్ (అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, ఇండియా సభ్యులు గలసంస్థ)సమావేశం జరిగింది. ఏమీ లేనట్లు, అసలేమి జరగనట్టు మన ప్రధాని అమెరికా అధ్యక్షుడు పరస్పరం కరచాలనాలు, ఆలింగనాలతో మీడియాసాక్షిగా చిరునవ్వులు చిందించారు. క్వాడ్‌సభ్యుల పరస్పర సహకారం చైనాకి కంపరం పుట్టిస్తుంది అనడంలో సందేహంలేదు అవునుమరి. చైనాఇండియా సరిహద్దు వివాదాలు ఇప్పటివి కావు. సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం మనదేశం తన 20మంది సైనికులను కోల్పోయింది. హిమాలయాల్లో కొంత ప్రాంతంతోపాటు, అంతమాత్రాన చైనా విషయంలో అమెరికా వారి నుండి ప్రేరణ పొందాల్సిందేమీ లేదని మన వారికి తెలియనిది కాదు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రాబల్యాన్ని, విస్తరణను అన్ని విధాల నిరోధించడానికి భారత్‌ను ఎంతగా వాడుకోవాలో అంతగా వాడుకోవడానికి అమెరికా సర్వసన్నద్ధంగా ఎల్లప్పుడూ ఉంటుంది. అయినప్పటికీ ఇండియాకు ఇతర దేశాలతో తన సంబంధాలను తాను ఎలా నెలకొల్పి పటిష్టపరుచుకోవాలో బాగాతెలుసు. ఇప్పటికీ పొరుగు చైనా సరిహద్దు వివాదం పరిష్కారానికైవారితో 18 సార్లు సంప్రదించింది. 19వ రౌండ్ సంప్రదింపులు త్వరలో జరగనున్నాయి. వీటి ద్వారా పరిష్కారాల కోసం ఇరుదేశాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఇదే సందర్భంలో చైనాకు అధికవాటా కలిగినటువంటి 'ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్‌లో ఇండియా కూడా కీలక భాగస్వామి. ఒక వ్యవస్థాపక సభ్యునిగా ఇండియాకు దీనిలో చైనా తర్వాత అత్యధిక ఓటింగ్‌రైట్స్ ఉన్నాయి. అది 30శాతం అవ్వడం వలన ఆయా నిర్ణయాలకు సంబంధించి 'వీటో' అధికారం ఉటుంది. ఆయా దేశాల ఆర్థిక అవసరాలు తీర్చడంలో ఈ ఉభయ దేశాలు కలిసి పనిచేయాల్సి ఉంటుంది. మన విదేశీ వాణిజ్యం వారిపై ఎంతగా ఆధారపడి ఉన్నది గణాంక వివరాలు ఎప్పటికప్పుడు తెలియపరుస్తూనే ఉన్నాయి. ఎవరూ వాటిని కాదనలేరు. అలాగని అమెరికా ఇండియా మధ్య సారూప్యం లేదని అనుకోనవసరం లేదు. రెండూ ప్రజాస్వామ్యదేశాలు. ఒకటి అతిపెద్ద, మరొకటి అతి పురాతనం అని తరచూ ప్రస్తావిస్తుంటారు. ఇరు దేశాల నేతలు. స్వేచ్ఛ, భావప్రకటన వైవిధ్యమే శక్తిగల దేశాలు కూడా ఈ పంచుకునే విలువలలో వైవిధ్యం, వైరుధ్యం వాటి ఆచరణ కూడా వీరి ఐక్యతకు తరచూ ప్రతిబంధకాలు అవుతూ ఉంటాయి. పైగా ఇప్పుడుఅంతా విశ్వవ్యాపితం భౌగోళిక రాజకీ యాల నేపథ్యంలో ఎవరి ప్రయోజనాలకు వారు అత్యంత ప్రాధా న్యం ఇవ్వటం సర్వసాధారణమైంది. ఏది స్థిరం కాదు. సర్వత్రా స్వార్థం నైతికతను హరిస్తుంది. ఇండియాకు తెలుసు చైనాను వ్యూహాత్మకంగా నిరోధించడం అత్యవసరం అనే విషయం. దీన్ని అంగీకరించి తన జాగ్రత్తలో తాను ఉండటానికి కూడా ఏమాత్రం వెనుకాడదు. ఈ నేపథ్యంలో ఇండియా తమ దౌత్యసంబంధాలలో మరీ ముఖ్యంగా పొరుగు దేశాలతో ఎంతో జాగరూకతతో వ్యవ హరించాలి. ఇప్పటికైనా చైనా అనేక చిన్న దేశాలకీ తన పేరుకున్న ధనాన్ని విసురుతూ దక్షిణాసియాలో నేపాల్, శ్రీలంక, భూటాన్‌లలో తన ప్రభావం పెంచుకుంటుంది. లేక కొనుక్కుంటుంది. హిందూ సముద్ర ప్రాంతంలోను విస్తరణకు అన్నివిధాల ప్రయత్నిస్తోంది. ఇది ఇండియాకి వ్యూహాత్మకంగా పెరటి లాంటి ప్రాంతం. ప్రస్తుత బహుళ ధ్రువప్రపంచంలో ఇండియా కూడా ఒక ధ్రువం. అంతేగాని ఏ ఒక్కదేశానికి ప్రత్యేక భాగస్వామి కాదు. పొత్తుదారు అంతకన్నా కాదు. ఈ రీతిలోనే తన భవిష్యత్తు విదేశాంగ విధానంలో తన ప్రత్యేకతను విశిష్టతను కాపాడుకుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. మన విదేశాంగ విధానం నెహ్రూ కాలం నుండి కూడా ఇప్పటికి వరకు ఆదర్శంతో ప్రారంభించి వాస్తవంలో పయ నించి బహుళత్వానికి చేరింది. నిజానికి ఈమూడింటి సమ్మిశ్రమం నేటి కాలపు అవసరం. అది అన్ని విధాలా ఇక్కడి బడుగు జీవుల బతుకుల్లో ఏ కొంచెమైనా వెలుగుని నింప కలిగితేనే ఈ బహుళత్వానికి, ప్రత్యేకతకు ప్రపంచస్థాయి అగ్ర రేటింగ్లకు సార్థకం. ●

# దశాబ్దాలకుపైగా అఖండ విజయాలు

## -శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ రావు

అమరావతి, జూలై 9, ప్రభాతవార్త ప్రతినిధి: అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం సర్వశ్రేష్టమని 38 సంవత్సరాలుగా విద్యాయజ్ఞం చేస్తూ లక్షలాది మందికి ఆ యజ్ఞఫలాలను ఫలితాల రూపంలో అందిస్తున్న ఏకైక సంస్థ శ్రీచైతన్య అని చైర్‌పర్సన్ డాక్టర్ బొప్పన ఝాన్సీలక్ష్మీబాయి అన్నారు.. శనివారం కృష్ణాజిల్లా కంకిపాడులో ప్రముఖ హోటల్‌లో అనేక మంది విద్యార్థుల సమక్షంలో ఏర్పాటుచేసిన 'స్లెండోరియా నీట్-2023 సక్సెస్‌మీట్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ఝాన్సీలక్ష్మీబాయి మాట్లాడారు.. దృఢసంకల్పం అకుంఠిత దీక్ష ఉంటే ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.. శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్



రావు మాట్లాడుతూ, మూడున్నర దశాబ్దాలకు పైగా నిర్విరామ కృషితో పటిష్టమైన ప్రణాళికలతో ఏ ఇతర విద్యాసంసంస్థలు సాధించలేని అఖండ విజయాన్ని సాధించగలిగామని అన్నారు.. జాతీయస్థాయిలో 'నీట్ 1ర్యాంకు, జెఇఇ మెయిన్స్‌లో 1ర్యాంకు, జెఇఇ అడ్వాన్స్డ్ 1 ర్యాంకును శ్రీచైతన్య విద్యార్థులు సాధించిన సందర్భంగా సక్సెస్‌మీట్‌లో అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ మాట్లాడుతూ,. 140 కోట్ల మంది ప్రజలు 29 రాష్ట్రాల్లో ఒకే ఒక్క సంస్థ శ్రీచైతన్య నీట్, జెఇఇ మెయిన్స్, జెఇఇ అడ్వాన్స్డ్‌లో ఫస్ట్ ర్యాంకులు సాధించటం చారిత్రక విజయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ సరైన లక్ష్యం మీదనే దృష్టి పెట్టాలని హితవు పలికారు.. ఫస్ట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈసందర్భంగా ఘనంగా సత్కరించారు. బిలో 100, బిలో 500, బిలో 1000 ర్యాంకులు సాధించిన విద్యార్థులను కూడ సన్మానించారు. కార్యక్రమంలో గోసల జోన్ ఎగ్జిక్యూటివ్ డీన్స్, డీన్స్, ఎజిఎంలు, ప్రిన్సిపాల్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

# యూసిసికి వ్యతిరేకంగా లూథరన్ చర్చిల్లో సంతకాల సేకరణ



గుంటూరు కల్చరల్, జూలై 9, ప్రభాతవార్త : యూసీసీ వద్దంటూ నార్త్ ప్యారిష్ చర్చి ఈస్ట్ ప్యారిష్ చర్చి,ట్రినిటీ ప్యారిష్ చర్చి వద్ద క్రైస్తవ సంఘాల వారు ప్రధానంగా ఐక్య ఆలిండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవ భక్తుల నుండి సంతకాలు సేకరించారు.వెస్ట్ ప్యారిష్ చర్చి దగ్గర తిప్పాపతిని గాబ్రియేల్,ఈస్ట్ ప్యారిష్ చర్చి వద్ద మద్దు ప్రేమ జ్యోతిబాబు,నార్త్ ఫ్యారిష్ వద్ద హెబెల్ ట్రినిటి ప్యారిష్ వద్ద కందుల తీరమండ్ రాజుల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ జరిగింది.సంతకాల సేకరణ సోమవారం సాయంత్రం వరకు జరుగుతుంది.ప్రస్తుతానికి పదివేల వినతిపత్రాలను జూలై ఢిల్లీలోని భారత లా కమీషన్‌కు సమర్పిస్తామని ఐక్య జాతీయ వ్యవస్థాపకులు డాక్టర్ గోళ్ళమూడి రాజసుందర బాబు పత్రికలకు తెలియజేశారు.దేశంలో మైనార్టీ మతాల వారి పట్ల వివక్షత దాడులు ప్రాణహానీ పలుసంఘటన జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం యుసిపి రూపొందించే పరిస్థితులు దేశంలో లేవనే డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందర బాబు అన్నారు.యూసిసి ఏర్పాటు చేయడమంటే ప్రస్తుత అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని కించపరచటమేనని,రాజ్యాంగంలోని సెక్యూలర్ వ్యవస్థకు సంబంధించి సమానత్వానికి సంబంధించిన పలు అధికరణాలను తీసివేయడం జరుగుతుందని డాక్టర్ గోళ్ళమూడి పత్రికల వారికి తెలిపారు.రాజ్యాంగాన్ని మార్చి ఎసీ స,ఎస్టీ,బిసీ,మైనార్టీలకు అన్యాయం చస్తే సహించేది లేదని డాక్టర్ గోళ్ళమూడి తెలిపారు.

# 'మద్దు రామకృష్ణయ్య చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవలు అభినందనీయం'

గుంటూరు కల్చరల్, జూలై 9, ప్రభాతవార్త : ఆకలైన వారికి అన్నం పెట్టడం,దాహార్తులకు మంచినీరు,విద్యార్థులకు ఉపకార వేతనాలు,వృద్ధులకు వైద్యసేవలు,ఫించన్ల ద్వారా ఆదుకోవడం తమ కులదైవమైన "వాసవి మాత"ఆర్యవైశ్యులకు ఇచ్చిన గొప్ప వరమని గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు మద్దాళి గిరిధర్ పేర్కొన్నారు.ఆదివారం మద్దు రామకృష్ణయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరుసగా 4వ సంవత్సరం 200మంది వృద్ధులకు ప్రతి నాలుగు నెలలకు రూ.1600ల చొప్పున రూ.3లక్షల 20వేలు ఫించన్లతో పాటు వృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులు అందించే కార్యక్రమం స్థానిక కాకానిరోడ్డు ఎఎస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించారు.ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి వృద్ధాప్య ఫించన్లు అందించిన అనంతరం ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే గిరి మాట్లాడుతూ రాష్ట్ర



ముఖ్యమంత్రి ప్రతినెలా 1వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమందికి రూ.2750లు చొప్పున వృద్ధాప్య పెన్షన్లు అందజేయడం దేశచరిత్రలో సువర్ణాధ్యాయం అని పేర్కొన్నారు.తమ పుట్టినరోజు నాడు వృద్ధుల కళ్ళల్లో ఆనందం చూడాలని మద్దు రామకృష్ణయ్య తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా లక్షలాది రూపాయలు అందించడంతోపాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వారికి కడుపునిండా భోజనం పెట్టడబ వర్తమాన సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలియజేశారు.చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రామకృష ్ణయ్య మాట్లాడుతూ సమాజ సేవ చేసేందుకు తన తల్లిదండ్రులు,భార ్య,బిడ్డలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు.కార్యక్రమంలో మద్దు సత్యవతి,జయలక్ష్మి, శ్రీమన్నారాయణ, భావన్నారాయణ, మున్నలూరి గౌరీశంకర్,కొత్తమాసు ఏకనాథ్,శ్రీనివాస్,వైద్యులు డాక్టర్ వందనపు నవీన్,డాక్టర్ ఉప్పుటూరి అజింత్,డాక్టర్ ఎం.వినోద్,డాక్టర్ కె.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంగా హత్యపై సిబిఐ విచారణకు ఆదేశించాలి

## -బిఆర్ఎస్ ఏపి అధ్యక్షుడు డాక్టర్ తోట

గుంటూరు, జూలై 9, ప్రభాతవార్త : పేదల పక్షపాతిగా నిలిచిన దివంగత వంగవీటి మోహనరంగా ఆశయ సాధన బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం రంగామిత్ర మండలి ఆధ్వర్యంలో గాజులరామారంలో ఏర్పాటుచేసిన పది అడుగుల రంగా కాంస్య విగ్రహాన్ని తోట చంద్రశేఖర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని అక్కున చేర్చుకొని వారికి అండగా నిలిచిన రంగాను కొందరు దుర్మార్గుల ప్రోద్బలంతో అత్యంత దారుణంగా హత్యచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగా హత్యోదంతంపై వైసీపీ ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. వంగవీటి మోహనరంగా కుమార్డు వంగవీటి రాధ,కుతుబుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,125డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరిరావు,మరియు ఇట్టి విగ్రహ ఆవిష్కరణకు స్థల దాత రెడ్డి సాంబశివరావు,మిరియాల,రాఘవరావు,తదితర కాపు నాయకులు,రంగా అభిమానులు పెద్దఎత్తున పాల్గొనా ్నరు.



# గుంటూరు వార్త



# 'అవగాహన'లో 'మనమూ పాడుదాం రండి'

గుంటూరు కల్చరల్, జూలై 9, ప్రభాతవార్త : ప్రతినెలా ఔత్సాహిక గాయనీ గాయకుల కోసం నిర్వహిస్తున్న మనమూ పాడుదాం రండి కార్యక్రమం జూలై 10వ తేది సోమవారం సాయంత్రం 6గంటలకు అవగాహన కార్యాలయంలో నిర్వహించబడుతుంది.సినిమా పాటలు,ప్రైవేటు పాటలు,పద్యాలు,కవితలు కూడా మనమూ పాడుదాం రండి కార్యక్రమంలో అలాపించవచ్చని,కొత్తవారికి ప్రత్యేక అవకాశం ఇవ్వబడుతుందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.కార్యక్రమంలో ప్రముఖ సంగీత విద్వాంసులు మంగళంపల్లి బాలమురళీకృష్ణ జయంతి కార్యక్రమం నిర్వహించబడుతుందని మంచి పాటలు పాడాలని,వినాలనే ఆసక్తి గలవారు కార్యక్రమానికి హాజరు కావచ్చని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేసింది.

# అంతిమ విజయం అమరావతిదే

**చిలకలూరిపేట,జూలై 9,ప్రభాతవార్త:** ఎప్పటికైనా అంతిమ విజయం అమరావతిదే-కొన్నినెలలలో రాష్ట్రానికి, అమరావతికి పట్టిన పీడ వదిలిపోతుంది అని మాజీమంత్రి ప్రత్తిపాటి అన్నారు. ఆదివారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకుంఠిత దీక్షతో చేస్తున్న రైతుల పోరాటం తప్పకుండా సఫలీకృతమవుతుందని అన్నారు. పోలీసుల నిర్బంధాలు, ప్రభుత్వ అణచివేతలు, లెక్కలేనన్ని కేసులు, అవమానాలు, అడ్డంకులు సృష్టించినా లెక్కచేయకుండా ఉక్కు సంకల్పంతో రాజధాని రైతులు, మహిళలు ఉద్యమం కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. ఎత్తిన పిడికిలి దించకుంటా పోరాటం చేస్తున్న రాజధాని రైతులు ఉద్యమం 1300 రోజులుగా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తున్నారని ప్రతి పాటి పేర్కొన్నారు. అమరావతి కోసం రైతులు, మహిళలు మహోద్యమం నడుపుతున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. నాలుగేళ్లలో నరకపాలనలోను ప్రభుత్వ ఆంక్షలను ఎదురొడ్డి చెక్కుచెదరని ఆత మవిశ్వాసంతో రైతులు, మహిళలు నిర్విరామంగా పోరాటం సాగిస్తున్నారని వివరించారు. రైతులు ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం వేల సంఖ్యలో పోలీసులను ప్రయోగించి అష్టదిగ్బంధనం



**కొన్నినెలల్లో రాష్ట్రానికి, అమరావతికి పట్టిన పీడ వీడనుంది: 'పత్తిపాటి'**

చేసినా, ఇళ్లలోకి వెళ్లి అర్ధరాత్రి తనిఖీలు చేసినా, దీక్షచేస్తున్న మహిళలపై లాఠీలతో విరుచుకుపడినా తట్టుకొని ఇన్నిరోజులపాటు ఉద్యమప్రస్థానం కొనసాగించడం అసాధారణమని ప్రత్తిపాటి తెలిపారు. రాజధాని రైతులు న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పేరుతో తుళ్లూరునుంచి తిరుమలకు చేపట్టిన మహాపాదయాత్రకు అడుగడుగునా ప్రభుత్వం అడ్డంకులు సృష్టించారని, రైతులకు ఆశ్రయం ఇచ్చినవారినికూడా వేదించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అరసవెల్లి వరకు పాదయాత్ర చేపట్టిన రైతులకు దారిపొడవునా వైసిపి నాయకులే అడ్డు తగిలారని, పోలీసుల ప్రతిఘటనతో మహాపాదయాత్రకు తాత్కాలిక విరామం ప్రకటించినా, అమరావతినుంచి అరసవెల్లి పాదయాత్రను పరిపూర్ణం చేశారన్నారు. తీవ్రవాదులతో వ్యవహరించినట్లు పోలీసులు రైతులతో వ్యవహరించారని, మహిళలపై దాడిచేసి అసభ్యంగా ప్రవర్తించారని ప్రత్తిపాటి అన్నారు. సిఎం జగన్ అనాలోచిత నిర్ణయంతో రాజధాని ప్రాంతంలో చాలామంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి ఉద్యమంతో రైతుల పోరాట స్ఫూర్తి ప్రపంచానికి తెలిసిందన్నారు. తిరుపతి సభద్వారా అమరావతి రాష్ట్ర భవితతో ముడిపడిన అంశం అని ప్రజలలోకి తీసుకువెళ్లడంతో సపలీకృత మయ్యారని పేర్కొన్నారు. ఏకైక రాజధానిగా అమరావతినే ప్రకటించాలని అకుంఠిత దీక్షతో సాగుతున్న రైతుల పోరాటం తప్పకుండా సఫలీకృతమవుతుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. రాజధాని విషయంలో ఎందుకు మాటతప్పారో, మడెం తిప్పారో జగన్ చెప్పాలని అన్నారు. అమరావతి ఏ ఒక్క కులానికో, మతానికో చెందింది కాదని, 5కోట్ల ఆంధ్రుల భవిష్యత్‌ను నిర్దేశించే నగరం అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఎప్పటికైనా, పోలవరానికి పూర్తి చేసేది చంద్రబాబేనని కొన్ని నెలలలో రాష్ట్రానికి, అమరావతికి పట్టిన పీడ వదిలిపోతుందని ప్రత్తిపాటి ఉద్ఘాటించారు.

# గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ సమావేశం

గుంటూరు, జూలై 9, ప్రభాతవార్త : గుంటూరు నగరం తాలూకా కార్యాలయంలో ప్రభుత్వ పెన్షన్ అసోసియేషన్ హాల్లో గ్రామవారు సచివాలయం ఉద్యోగుల సంఘం రిజిస్టర్ నెంబర్ 13-2020 రాష్ట్ర కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించారు.ఏపిజిఈఎఫ్ ప్రధాన కార్యదర్శి అరవపాల్ మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు,వారికి రావాల్సిన ప్రయోజనాలు సాధించుకోవడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు,సంఘం బలోపేతానికి సంఘ



సభ్యత్వంలో ఉద్యోగులను చేర్చుకోవడం ప్రతి జిల్లాల కార్యవర్గం మండలం కార్యవర్గం ఏర్పాటుచేయడానికి తీసుకోవలసిన చర్యలు,ఇంకా పరిష్కారం కానీ సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలి ఉద్యోగుల సంఘాలు ఐకమత్యంగా ఉంటే ఏ సమస్యలు అయినా పరిష్కరించుకోవచ్చనే విషయాలు వివరించడం జరిగింది.సమావేశంలో ఏపిజిఈఎఫ్ రాష్ట్ర ఉద్యోగుల సంఘ నాయకులు భాస్కరరెడ్డి,దేవపాల్,రామకృష్ణ,మొదలైన నాయకులు పాల్గొని ఉద్యోగులు సంఘం విలువలు,వాటిని బలోపేతం చేయడం కోసం తీసుకోవలసిన చర్యలు వంటి వాటిపై విలువైన సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల అంకమ్మరావు,బిఆర్ఆర్ కిషోర్,విప్పర్తి నిఖిల్ కృష్ణా,భార్గవ్ సుతేజ్,మధుబాబు,పిల్లి హరీష్ రెడ్డి,భవనం వెంకట్రామిరెడ్డి, రవికుమార్,సువర్ణ,బండారు శ్రీనివాసరావు,ఆళ్ళ శ్రీధర్‌రెడ్డి,దారపు రెడ్డి తాతాజీరావు,గుజ్జర్ల శ్రీనివాస్,తోట మహేష్ తోట పూర్ణ,మరియు 26జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# టిటిడి ధర్మప్రచార మండలి సభ్యునిగా పూర్ణయ్య



గుంటూరు కల్చరల్, జూలై 9, ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార మండలి సభ్యునిగా గుంటూరు కి చెందిన తిరువళ్ళకోరి పూర్ణయ్యను నియమిస్తూ దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉత్తర్వులు జారీ చేశారు.మూడు సంవత్సరాల ఈ పదవికాలంలో స్వామివారి ధర్మప్రచార సేవకు తనకు అవకాశం కల్పించిన టిటిడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి,రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి,మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పూర్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

# 'మాల హరిదాసులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

గుంటూరు, జూలై 9, ప్రభాతవార్త : రాష్ట్రంలోని దాదాపుగా అన్ని వర్గాలకు కారొ ్పరేషన్లు ఏరా ్పటుచేసిన ప్రభుత్వం తమకు కూడా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి తమ జాతి పురోభవృద్ధికి తోడ్పాటును అందించాలని ఆంధ్ర హరిదాసు అభివృద్ధి సంక్షేమ సంఘం (ఆహా) వ్యవస్థాపక అధ్యక్షులు మొండెం లక్ష్మయ్య డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక టిటిడి కల్యాణ మండపంలో ఆహా ఆధ్వర్యంలో మాలదాసు మాల దాసరి దాసు బంధువుల రాష్ట్రస్థాయి ఆత్మీయ సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిధిగా ఉభయ తెలుగు రాష్ట్రాల హోంగార్డు అసోసియేషన్



మాజీ చైర్మన్ పొత్తూరు రామకృష్ణారావు మాట్లాడుతూ తమ జాతీయ అభివృద్ధికి తాను శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు.ఐకమత్యంతోనే దేనినైనా సాధించవచ్చ అని తమ జాతిలోని సంఘాలని ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.విశిష్ట అతిధిగా పాల్గొన్న చిలకలూరిపేట ఆర్టీవో నాగలక్ష్మీ మాట్లాడుతూ తమ జాతిలోని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని ముఖ్యంగా అట్టడుగు ఉన్నవారిని బలోపేతం చేసే దిశగా ఉన్నతస్థితిలో ఉన్నవారు సహకరించాలని కోరారు.సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు.లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు కులాలకు గౌరవప్రదమైన పేరును ఆపాదించినట్లే ప్రభుత్వం గజిట్‌లో తమకు గౌరవప్రదమైన హరిదాసు పదం చేరా ్చలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆహా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరివి పుల్లయ్య,రాష్ట్ర కార్యదర్శి చెవుల నాగరాజు,రాష్ట్ర ఉప కార్యదర్శి దాసరి యర్రన్న,రాష్ట్ర కోశాధికారి జోగి తిరుమలరావు,రాష్ట్ర కమిటీ సభ్యులు మొండెం బాలకృష ్ణ,పొత్తూరు శంకర్,చెవుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# సిఏ ఫైనల్‌లో అనూహ్య ఫలితాలు: 'మట్టుపల్లి'



గుంటూరు, జూలై 9, ప్రభాతవార్త : ఐసిఏఐ ప్రకటించిన సిఏ ఫైనల్ ఫలితాల్లో దేశవ్యాప్తంగా సిఏ ఫైనల్ పూర్తిచేసి చార్టర్డ్ ఎకౌంటెన్సీ పట్టా పొందుతున్న విద్యార్థులు 13,430మంది ఉన్నారని మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థల అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు.దేశవ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలనుండి ఎగ్జామ్స్ రాసి పాస్ అయిన సిఏ ఫైనల్ విద్యార్థుల ఫలితాలు,మరో విశేషం ఏమంటే సిఏ ఫైనల్ పరీక్షలు సంవత్సరానికి రెండుసార్లు ఉంటాయి,మళ్ళీ జనవరి 2024లో సిఏ ఫైనల్ ఫలితాలు ఉంటాయి.ఆయా ఫలితాల్లో మళ్ళీ ఒక 13వేలు లేదా 14వేల మంది పాస్‌అవుతారు.మొత్తం కలిపితే ఈరెండు ఫలితాల మీద సుమారుగా 28000నుంచి 30000మంది దాకా సిఏ ఫైనల్ పాస్ అవుతున్నారు.ఇది చాలా గొప్ప రిజల్ట్,సిఏ కోర్సు చాలా కష్టమైందని చాలా మందికి ఉన్నటువంటి ఒక అనుమానాన్ని నివృత్తి చేయడం కోసమే ఈ సమాచారాన్ని పంచుకోవడం జరిగిందని మోహన్ తెలిపారు.

# సమస్యలపై బసవతారకానగర్‌వాసుల ఏకరవు!



గుంటూరు, జూలై 9, ప్రభాతవార్త ప్రతినిధి: గంటూరు తూర్పు నియోజకవర్గం బసవతారకా నగర్ ప్రాంతంలో గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నజీర్ పార్టీ శ్రేణులతో కలిసి 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలు పథకాలను వివరించారు.. తెదేపా ప్రవేశపెట్టిన ఎన్నికల తొలి మేనిఫెస్టో పత్రాలను ప్రజలకు అందించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. స్థానిక ప్రజలు తమ సమస్యలను నసీర్‌కు తెలిపరాఉ.. అనే మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు నిబంధనల పేరిట పెద్దఎత్తున సామాజికి పెన్షన్లు తీసివేశారని, వాలంటీర్లలను అడిగితే ఏదో వంక చెబుతూ లంచాలు డిమాండ్ చేస్తున్నారని ప్రజలు వాపోయారు.

**తెదేపా పాలన రాగానే సమస్యలకు సత్వర పరిష్కారం: నసీర్ హామీ**

వీధుల్లో కనీసం వీధిదీపాలు , మురికి కాల్వలు లేవని మురుగునీరు రోడ్లపైకి చేరి అవస్థలు పడుతున్నామని పేర్కొన్నారు. పారిశుధ్య సిబ్బంది ఒక్కరుకూడ కనీసం ఇటువైపు రావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే ఎవరూ కూడ తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై స్పందించటం లేదని విమర్శించారు. కార్యక్రమంలో డివిజన్ తెదేపా అధ్యక్షుడు పఠాన్ జబి, సాయ్యేద్ అన్వార్, బెల్ల వెంకటేశ్వరరావు, కొమ్మినేని హరి, రాంబాబు, రత్తయ్య, యూసుఫ్, రాకేష్, బాషా, మహేష్, చిన్న, కిరణ్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరిగా పోటే చేసే సత్తా తెదేపాకు లేదు

-ఎంపి మోపిదేవి

**చెరుకుపల్లి, జూలై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ ఒంటరిగా పోటీ చేసే సత్తా ఆ పార్టీకి లేదని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు చేరవేతపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ చంద్రబాబునాయుడు 94లో ఎన్‌టి రామారావును వెన్నుపోటు పొడిచి పార్టీ చేజిక్కించుకున్నప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా ఒంటరిగా పోటీ చేసిన దాఖలాలులేవన్నారు. కానీ జగన్మోహనరెడ్డి పార్టీ పెట్టినప్పటి నుంచి ఒంటరిగానే పోటీ చేసి విజయాన్ని సాధించి నేడు 151 ఎమ్మెల్యేలతో అధికారంతో ప్రభుత్వాన్ని నడుపుతున్న ఘనత వైకాపాకు చెల్లుతుందన్నారు. రానున్న కాలంలో మరిన్ని స్థానాలలో విజయం సాధించే దిశగా సిఎం జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బుడా ఛైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, ఎంపిపి మత్తి దివాకరరత్నప్రసాద్, జడ్‌పిటిసి మర్రివాడ పావని ప్రసాద్, బండారు రామారావు, మాజీఎంపిపి చెన్ను కోటేశ్వరరావు, కామినేనికోటేశ్వరరావు, పార్టీ కన్వీనర్ పైనం ఏడుకొండలరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన తుమ్మల నరేంద్రనాధ్

**చెరుకుపల్లి, జూలై 9, ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధిలో మూడు దశాబ్దాల కాలంగా కీలకపాత్ర పోషించిన పార్టీ నాయకుడు తుమ్మల నరేంద్రనాధ్ మృతి పార్టీకి తీరనిలోటని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకరమణారావు అన్నారు. ఆదివారం కావూరులో తుమ్మల నరేంద్రనాథ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయనముఖ్యఅతిధిగా పాల్గొని నరేంద్రనాధ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కావూరు గ్రామం అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం నరేంద్రనాధ్ నిరంతరం కృషేనని ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఆయనసేవలను ఆదర్శంగా తీసుకుని రానున్న కాలంలో గ్రామాన్ని ముందుకు నడిపించాలని మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు అన్నారు. కార్యక్రమంలో పార్టీ



నాయకులు పైనంఏడుకొండలరెడ్డి, చెన్ను కోటేశ్వరరావు, కామినేని కోటేశ్వరరావు, గ్రామస్థులు, పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

# సీతారామయ్య మృతి పార్టీకి తీరనిలోటు

**చెరుకుపల్లి, జూలై 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొనకాల సీతారామయ్య మృతి పార్టీకి తీరనిలోటని రేపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. మండలంలోని బలుసులపాలెంలో ఆదివారం నిర్వహించిన కొనకాల సీతారామయ్య సంతాపసభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ కార్యక్రమాలను



ముందుండి నడిపించటంలో సీతారామయ్య సేవలు పార్టీకి ఆదర్శనీయమని మండలపార్టీనాయకులు పూషడపు కుమారస్వామి అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసిగ్రామంలోని ప్రజలకు రానున్న కాలంలో మరింత సేవ చేస్తానని రేపల్లె నియోజకవర్గ పార్టీ నాయకులు పంతాని మురళీధరరావు అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తాతా ఏడుకొండలు, పున్నారావు, పేరం శంకర్, మండలంలోని పలు గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీనాయకులు మండవ తాతాజీ, కావూరు సర్పంచ్ చుక్కా జ్యోతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్‌కు భరోసా చంద్రన్న మినీ మ్యానిఫెస్టో

మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, జులై 9, ప్రభాత వార్త :** రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా జగన్మోహనరెడ్డి పాలనలో నరకాన్ని అనుభవిస్తున్న ప్రజలకు మెరుగైన పరిపాలన ద్వారా సంక్షేమాన్ని, సంపదను చేరువ చేయాలన్న లక్ష్యంతో తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు విజన్ ద్వారా వెలుగుచూసిన మినీ మ్యానిఫెస్టో లక్ష్యాలను ప్రజలకు తెలియజేయడంలో తెలుగు యువత క్రియాశీలకంగా పని



చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక మండలంలోని బుర్రిపాలెం గ్రామ కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి మండల తెలుగు యువత విస్తృత కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలుగు యువత కార్యవర్గ కార్యచరణపై దిశాదశ నిర్దేశం చేశారు. ముఖ్యంగా మహానాడు కార్యక్రమంలో చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఆరు అంశాల మినీ మ్యానిపెస్టో యువతకు ప్రయోజనం కలిగించే అంశాల పట్ల తెలుగు యువత గ్రామాల్లో యువతకు అర్ధమయ్యే విధంగా విశ్లేషించాల్సిన అవసరాన్ని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు, యువతకు ప్రాధాన్యత కల్పించే అంశాలున్న మినీ మ్యానిపెస్టో అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే విషయంలో అనుసరించాల్సిన విధానాన్ని విపులీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, నన్నపనేని సుధాకర్, కంచర్ల ఏడుకొండలు, రమ్య, చందు సాయిబాబు, గిరిగణేష్ తదితర పార్టీలోని తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఇరువురు అరెస్టు

3 కిలోల గంజాయి స్వాధీనం - పొన్నూరు రూరల్ సిఐ ప్రభాకర్

**పొన్నూరు,జూలై 9 ప్రభాతవార్త:**
గంజాయి అక్రమ రవాణా చేసినా..విక్రయించినా..సేవించినా వారిపై ఉక్కుపాదం మోపుతామని పొన్నూరు రూరల్ సిఐ టి.ప్రభాకర్ హెచ్చరించారు.చేబ్రోలు పోలీస్‌స్టేషనులో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.చేబ్రోలులో గంజాయి విక్రయిస్తున్న మండల పరిధిలోని కొత్తరెడ్డిపాలెం గ్రామానికి చెందిన షేక్ అసర్,ఒరిస్సా రాష్ట్రం కటక్ జిల్లా కిందరపడ్డ గ్రామానికి చెందిన రాజేష్ పరికి అనువారి వద్ద మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు.గంజాయి



అక్రమ రవాణా విక్రయించటం ,సేవించటం అనేవి చట్టరీత్యా నేరమన్నారు.యువత గంజాయి,డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.అసాంఘీక కార్యక్రమాలు చేపట్టేవారిపై పోలీసు వారి డేగ కన్ను ఉందన్నారు.ఎవరైనా గంజాయి రవాణా చేస్తున్న,విక్రయించినా పోలీసు వారికి తెలపాలన్నారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేస్తున్నామన్నారు.గత నెల రోజుల నుండి సుమారు 100 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసామన్నారు.మత్తుపదార్ధాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకోద్దన్నారు.గంజాయి విక్రయిస్తున్న వారిని అరెస్టు చేయటంలో కీలకంగా వ్యవహరించిన చేబ్రోలు పోలీసులు ఎస్ఐ కె.ఆనంద్,ఎస్ఐ జి.వెంకటాద్రి,ఇన్‌స్పెక్టర్ రౌటర్ శ్రీనివాసరావు,కానిస్టేబుళ్ళు ఎ.అప్పలనాయుడు,ఎం.ధర్మరాజు,జి,.నాగరాజు, పి.శివనాగరాజు ఎ.శివకృష్ణ,మహిళా కానిస్టేబుళ్ళు స్వాతి,హోం గార్డు సురేష్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# శాఖా గ్రంధాలయానికి ఫ్యాన్ అందజేత

**బాపట్ల. జులై9, ప్రభాతవార్త :**
బాపట్ల పట్టణంలోని శాఖా గ్రంధాలయానికి రోటరీ క్లబ్ అధ్వర్యంలో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఉద్యోగి వంకాయలపాటి హరిబాబు మూడు ఫ్యాన్‌లను అందించారు. ఈసందర్భంగా బాపట్ల జిల్లా శాకా గ్రంధాలయం లైబ్రేరియన్ అంగలకుదురు శివాజిగణేష్ శాఖా గ్రంధాలయానికి దాతల సహాయం





చేయడం అభినందనీయమన్నారు.కార్యదర్శి కోళ్ళపూడి ఉపేంద్రగుప్త మాట్లాడుతూ భవిష్యత్‌లో బాపట్లశాఖా గ్రంధాలయానికి రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల నుంచి సహాయసహాకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బి.రాంబాబు,,ఎం.సుధీర్ కుమార్,బి.శివరామకృష్ణ,సిహెచ్ వెంకటేశ్వరరావు,టి.మల్లిఖార్జునరావు,అనంతరం గ్రంధాలయ అధికారి రోటరీ క్లబ్ సభ్యులు అందరికి ప్రత్యేక ధన్యవాధాలు తెలియజేసారు.

# నేతన్నలపై దాడిచేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

-బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్

**మంగళగిరి, జూలై 9, ప్రభాతవార్త :** ఏపి బిసి సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం ధర్మవరంలో నేతలపై జరిగిన అరాచకాలను ఖండిస్తూ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు.గత 20 రోజుల క్రితం జరిగిన అరాచకమైన చర్య విజయవాడ ఆలయ సిల్క్స్ యాజమాన్యం ధర్మవరం నుంచి బట్టలు తెచ్చి వారికి అప్పుగా ఇచ్చి



వ్యాపారం చేసే నేతన్నలు గిరి రాజా శశి,కోటం ఆనంద్‌లను బకాయిలు చేసే దిశలో సంవత్సరం నుంచి రావాల్సిన మొండి బకాయిలు వసలూచేసే నేపధ్యంలో,వారిని నమ్మకంగా షాపుకి పిలిపించి నిర్భంధించి ఒంటిమీద బట్టలు విప్పి తాళ్ళతో కట్టేసి అతి కిరాతకంగా కర్రలతో కొట్టి దుర్భాషలాడటమే కాకుండా నీకు దిక్కున్న చోట చెప్పుకో అనటం చాలా దారుణమైన చర్య ఈ చర్యను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు,యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ తీవ్రంగా ఖండిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి స్వాతిగౌడ్,వుడతా శ్రీనివాస్,ఆలా శివాజీ,నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్,జొన్నాదుల రామాంజనేయులు,మంద్రు సత్యనారాయణ,నరసింహరావు,మాదు నాగదుర్గ, మాదు వెంకటేశ్వరరావు,పద్మశాలీయ సంఘ నాయకులు దామర్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పెదవడ్లపూడిలో యువకులకు క్రికెట్ కిట్ల పంపిణీ

**మంగళగిరి, జూలై 9, ప్రభాతవార్త :** పెదవడ్లపూడి గ్రామంలో శివాలయం సెంటర్ నందు రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్ సహకారంతో గ్రామంలోని యువకులకు మూడు క్రికెట్ కిట్లు,మూడు వాలీబాల్ కిట్లను నారా లోకేష్ స్ఫూర్తితో పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మాదల రమేష్‌బాబు,కొడవలి ఆనంద్,చిట్టిబొమ్మ



వెంకటేశ్వరరావు,పత్రా శ్రీను,మొద్దుకూరి రమేష్,మినిగుల వెంకటేష్,చల్లపల్లి శ్రీను,బొర్రా శ్రీకాంత్,గడ్డిపాటి సాంబశివరావు,జవ్వాది ఆంజనేయులు,కొండూరు నరేంద్ర,సారంగపాణి,కటారి సాంబయ్య,షేక్ కరీముల్లా,శృంగారపాటి రాజశేఖర్,కంచర్ల బద్రి,దుర్గారావు,మన్నం మురళీ,శీలం రవిచంద్ర,ఓంకార్,కటారి అవినాష్,తదితరులు పాల్గొన్నారు.

# వేద పారశాల నిర్మాణానికి విరాళం అందజేత

**తెనాలి, జులై 9, ప్రభాత వార్త :** స్థానిక నాజరుపేటలోని వేదిక బ్రాహ్మణ సేవా సమాఖ్య పర్యవేక్షణలో నిర్మాణంలో ఉన్న విద్యాశంకర నృసింహా భారతి సధనం అభివృద్ధికి డాక్టర్ బుర్రా కుటుంబ శాస్త్రి జ్ఞాపకార్థంగా ఆయన సతీమణి స్వర్ణాంభ ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో లక్షా నూటపదహారు రూపాయల చెక్కును సంస్థ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రదాన కార్యదర్శి



తాడేపల్లి సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య చేపట్టే కార్యక్రమాల్లో శ్రీ విద్యాశంకర నృసింహా భారతి సధనం నిర్మాణం ఒక భాగమని, ఇందుకు సహకరించిన వధాన్యులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా చల్లా శ్రీరాములు రూ.5వేలు చెక్కును అందజేశారు. వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య సేవలకు లభిస్తున్న ఆదరణ సంస్థ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి దక్షిణామూర్తి, సంస్థ ప్రతినిదులు పింగళి వేణుధర్, బుర్రా ప్రభాకర్, మేళ్ళచెరువు అనీల్, జొన్నలగడ్డ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# తెనాలిలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన శాఖ ప్రారంభం

**తెనాలి,జులై 9, ప్రభాత వార్త :** స్థానిక సుల్తానాబాద్‌లోని కుమార్‌పంప్స్ ఎస్టేట్‌లోని సత్సంగ్ సమావేశపు హాలులో ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం విశేషంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎవిఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్‌చంద్ అధ్యక్షత వహించగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు కేంద్ర నియంత్రణ కమిటీ ఛైర్మన్ ఎన్.రామచంద్రారెడ్డి ఆత్మీయ అతిధిగా



పాల్గొని ఆధ్యాత్మిక ఉపన్యాసం చేస్తూ ఉపనిషత్తులోని పలు అంశాలను ప్రస్తావిస్తూ ఉపన్యాసాన్ని రక్తికట్టించారు. కాగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం, రీజనల్ ఛైర్మన్‌గాను, మునగాల శ్యామ్‌ప్రసాద్, ఘట్టమనేని నాగేశ్వరరావు, తెనాలి పట్టణ హనుమత్ భక్తులు వరదరాజులు, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజి రిటైర్డ్ ప్రిన్సిపల్ సలహాదారులుగా నియమితులయ్యారు. డాక్టర్ రామ్‌చంద్ ఛైర్మన్‌గాను, డాక్టర్ శారద కో ఛైర్మన్‌గాను, కళ్యాణి ప్రెసిడెంట్‌గాను, శ్రీనివాసబాబు కార్యదర్శిగాను, రిటైర్డ్ ప్రిన్సిపల్ సోమయ్య శాస్త్రి, కఠకం ప్రసాద్, వెంపటి సత్యనారాయణలు డైరెక్టర్లుగాను నియమితులు కాగా ధనుంజయరావు, రాజేశ్వరి, రాఘవరెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. పోస్టు శ్రీనివాసబాబు ఈ సందర్భంగా మానవతా సంస్థకు మార్చురీ బాక్సును విరాళంగా ప్రకటించారు. మానవతా గుంటూరుశాఖ ఛైర్మన్ పావులూరి రమేష్, డైరెక్టర్ ఉప్పల సాంబశివరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించగా ప్రముఖ గాయకుడు వెంపటి సత్యనారాయణ ఆలపించిన సంగీత లహరి ఆహుతులను అలరించింది. సంస్థ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ రామానుజలురెడ్డి, కన్వీనర్ జానకి రామరాజు, వజ్రాల రామలింగాచారి, పట్టణానికి చెందిన పలువురు మానవతా వాదులు పాల్గొన్నారు.

# వైకాపాను గద్దె దించేందుకు మహిళలు సిద్ధం కావాలి

- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు,జూలై 9,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సుపరిపాలన అందించలేని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు మహిళలంతా సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వల్లభరావుపాలెం గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న నరేంద్రకుమార్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను సక్రమంగా అమలుచేయలేకపోయారన్నారు. పెన్షన్ రూ.3వేలు అని చెప్పి అందించకపోవడం మాట తప్పడం



కాదా..? అని ప్రశ్నించారు. అమరావతి రాజధాని అభివృద్ధిని పూర్తిగా ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. మూడు రాజధానుల పేరుతో ప్రాంతీయ బేధాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు సిద్ధమయ్యారన్నారు. సుపరిపాలన అందించలేని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలంతా ఐకమత్యంతో సిద్ధపడాలన్నారు. గ్రామాల్లో రోడ్లు, కాలువలు, ఇతర మౌళిక వసతులు లేక కునారిల్లుతున్నా ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదన్నారు. ఇక ఎమ్మెల్యేలు, మంత్రులు వారి ఇష్టం వచ్చినట్లు వివిధ రకాల దోపిడీలకు పాల్పడుతూ సొమ్ము చేసుకొంటున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో తన నాయకత్వాన్ని బలపరచాలని నరేంద్రకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, చలంశెట్టి సీతారామయ్య, మాదల వెంకటేశ్వరరావు, షేక్ బాజిసాహెబ్, పఠాన్ పిరోజ్‌ఖాన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దానబోయిన మృతి పార్టీకి తీరనిలోటు

- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు,జూలై 9,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, నారాకోడూరు గ్రామ టిడిపి ఉపాధ్యక్షుడు దానబోయిన నాగరాజు మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. నారాకోడూరు శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో దానబోయిన నాగరాజు మృతి చెందారు. విషయం తెలుసుకొన్న



నరేంద్రకుమార్ గుంటూరు ప్రభుత్వాసుపత్రి వద్దకు వెళ్ళి దానబోయిన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. దానబోయిన కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

# కరాటేలో పొన్నూరు క్రీడాకారుల ప్రతిభ

**పొన్నూరు,జూలై 9,ప్రభాతవార్త:**
పదవ స్టూడెంట్స్ ఒలంపిక్ స్టేట్ గేమ్స్-2023-24లో భాగంగా పొన్నూరుకు చెందిన కరాటే క్రీడాకారులు అత్యధిక ప్రతిభ కనబరచి పతకాలను సొంతం చేసుకొన్నారు. బాపట్ల జిల్లా చీరాల మండలం, వేటపాలెంలోని శ్రీ వివేక స్కూల్‌లో రెండు రోజులపాటు జరిగిన పోటీల్లో పొన్నూరు విద్యార్థులు



ప్రతిభ కనపరచినట్లు నిర్వాహకులు కె.నరేంద్రరెడ్డి, రేవంత్‌లు తెలిపారు. వివిధ కేటగిరీలలో జరిగిన ఈ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన క్రీడాకారులను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

# వాగ్దానాల అమలుపై వైకాపా ప్రభుత్వం దృష్టి పెట్టాలి

- జనసేన పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా

**పొన్నూరు,జూలై 9,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను అడ్డుకోవడంపై కాకుండా ఇచ్చిన వాగ్దానాల అమలుపై దృష్టిపెట్టాలని జనసేన పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర మొదటి విడత విజయవంతం కావడంతో వైకాపా నాయకులకు మైండ్ బ్లాక్ అయిందని, దీంతో జనసేనానిపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని, రెండవ విడత యాత్రను ఏదోఒక విధంగా భగ్నం



చేసేందుకు కుట్ర చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. జనసేనానికి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక వైకాపా నాయకులు అభద్రతా భావంలో ఏదోదే మాట్లాడుతున్నారన్నారు. జనసేనానిని రాజకీయంగా ఎదుర్కోలేక విమర్శలకు దిగడం భావ్యం కాదన్నారు.తమ నాయకుడు పవన్ కళ్యాణ్ కడిగిన ముత్యం అని చెప్పారు. 23మంది ఎంపీలను ఇస్తే కేంద్రం మెడలు వంచుతామన్నారు. కేంద్రం మెడలు ఏ విషయంలో వంచారో చెప్పాలన్నారు. అమరావతి, పోలవరం అభివృద్ధికి జగన్మోహనరెడ్డి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. ఈ నాలుగేళ్ళలో 29సార్లు ఢిల్లీ వెళ్ళిన జగన్మోహనరెడ్డి ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పాలన్నారు. ప్రజా ధనాన్ని వృధా చేస్తూ ఢిల్లీ వెళ్ళి స్వప్రయోజనాలను మాత్రమే మాట్లాడుకొని వచ్చారన్నారు. చెత్తపైన పన్ను విధించిన చెత్త ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని చెప్పారు. విశ్రాంతి కోసం వచ్చే పర్యాటకులకు బీచ్‌లోకి ప్రవేశించేందుకు ఎంట్రీ ఫీజు వసూలు చేస్తున్న పెయిల్యూర్ ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనన్నారు. 2024లో జగన్మోహనరెడ్డి ఇంటికి వెళ్ళక తప్పదన్నారు. ఇకనైనా జనసేనానిపై నోరు పారేసుకోకుండా ఉంటే మంచిదని, లేకపోతే జనసైనికుల గర్జనతో కొట్టుకుపోతారన్నారు. సమావేశంలో జనసేన జిల్లా కార్యదర్శులు తాళ్ళూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, పట్టణ ఉపాధ్యక్షుడు యరసాని నాగభూషణం, మల్లిబోయిన గోపికృష్ణ,పున్నారావు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బసవయ్య మృతి బాధాకరం

- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు,జూలై 9,ప్రభాతవార్త:** తెనాలి డివిజన్ విశ్రాంత గృహనిర్మాణశాఖ ఈఈ కొల్లూరు బసవయ్య మృతి చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. బసవయ్య సర్వీసులో ఉండగా ఎంతోమంది పేదలు ఇంటి నిర్మాణాలకు సహాయ సహకారాలు అందించారన్నారు. బసవయ్య మంచి వ్యక్తిగా ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారన్నారు. బసవయ్య మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



తెలిపారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

# దేవాలయ అర్చక వ్యవస్థకు సిఎం నిర్ణయంతో పునర్జీవం

**తెనాలి,జులై 9 ప్రభాత వార్త :** రాష్ట్రంలో 10లక్షల లోపు ఆదాయం కలిగిన ఆలయాల బాధ్యతలను ధర్మకర్తలకు అర్చకులకు అప్పగిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రలో విప్లవాత్మకమైన నిర్ణయంగా చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎపి అర్చక సంఘ వైఎస్ఆర్‌సిపి అభిమాన సంస్థ వ్యవస్థాపక అర్చకులు ఆర్.ఎన్.గోపాలకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తమ హర్షం వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి నిర్ణయం ద్వారా రాష్ట్రంలోని దేవాలయాల అర్చక వ్యవస్థలకు పునర్జీవం చేసిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. అనాధిగా అర్చకులు వేతన జీవులు కాదని, కేవలం తమకు శాశ్వత రాయితీ హక్కులో దాతలు ఏర్పాటు చేసిన భూముల నుండి లభించే ఫలసాయంతో ఆలయంలో నిత్య అర్చన, కైంకర్యాలను నిర్వహించే వారని, తిరిగి అప్పటి ధర్మాచరనని నిర్వహణకు జగన్మోహనరెడ్డి జీవం పోసి దార్శనికునిగ నిలిచిపోయారని అన్నారు. జగన్ ప్రభుత్వం చేసిన ఈ సహాయన్ని రాష్ట్రంలోని అర్చకులు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని, ఇప్పటి వరకు అభద్రతా భావంతో ఆవేదన చెందుతున్న అర్చకుల కుటుంబాలకు ముఖ్యమంత్రి రక్షణ కల్పించడం మరువలేని అంశమని గోపాలకృష్ణ అన్నారు.

# వృత్తి విద్యా కోర్సులు చేస్తే ఉజ్వల భవిష్యత్తు

: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**పెదకూరపాడు, జూలై 9 ప్రభాతవార్త :** వృత్తి విద్యా కోర్సులు చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ఆదివారం స్థానిక అమరావతి రోడ్డులో నూతనంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన వేద పారా మెడికల్ కాలేజ్‌ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు కళాశాల డైరెక్టర్ చింతా రమేష్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ నర్సింగ్ పారా మెడికల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థులకు,



తల్లిదండ్రులకు కోర్సుల గురించి అవగాహన కల్పించాలన్నారు. హై కోర్టు న్యాయవాది ఉల్లం శేషగిరిరావు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో జీవితంలో స్థిరపడే కోర్సులను గ్రామీణ ప్రాంతాలకు చేరువ చేస్తున్న వేద విద్యా సంస్థలను ఆయన అభినందించారు. తరగతి గదులను డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి, ప్రయోగశాలలను పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజులు ప్రారంభించారు. అనంతరం జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీపీ వీరయ్య, క్రోసూరు యార్డు ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డిలు ప్రారంభించారు. వైద్య శిబిరంలో డాక్టర్ దాసరి రజనీకాంత్, డాక్టర్ శారదారెడ్డి, డాక్టర్ జి.రవిశంకర్‌రెడ్డిలు రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ చింతాడ సూర్యప్రకాష్, ఎంపిటిసి, జెడ్పీటీసీ, స్థానిక నాయకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరెంట్ స్తంభాలు విరిగినా స్పందించని అధికారులు

**క్రోసూరు, జూలై 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన క్రోసూరులోని అందుకూరు రోడ్డు ప్రక్కన చిలకా శ్రీను అనే రైతు పొలం వద్ద విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. నాలుగు రోజులు గడిచినప్పటికీ విద్యుత్‌శాఖ అధికారులు ఇంతవరకు స్పందించలేదు. పొలం వద్ద పశువులు కాసుకునే రైతులు, పత్తి విత్తనాలు నాటే కూలీలు కరెంట్ తీగలు చూసి భయ పడుతున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రమాదం సంభవించకుండా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# ఘనంగా పట్టణ,మండల విశ్వబ్రాహ్మణ సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం

**పిడుగురాళ్ల ,జులై 9,ప్రభాతవార్త:** పిడుగురాళ్ళ పట్టణంలోని అడితీల సెంటర్లోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామివారి దేవస్థానం నందు ఆదివారం పిడుగురాళ్ళ పట్టణ,మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటి ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి నెమలికొండ శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు .విశ్వబ్రహ్మ ణ పట్టణ,మండల కమిటి సభ్యులు మిరియాల వీరబ్రహ్మాచారి,సిద్ది గోపాల కృష్ణ మూర్తి,నెమలికొండ శ్రీనివాసా చారి పదిర జగన్నాధం (పిజేఎన్ ధన్)కొమ్మూరి లక్ష్మణాచారి, నూతన కమిటి సభ్యులచే ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ కార్యక్ర మాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు వేద పండితులు వాస్తు సిద్దాంతి కొమ్మూరి విశ్వరూపాచార్యులు వేద



స్వస్తితో ప్రారంభించారు.పట్టణ అధ్యక్షులుగా సుతార నాగమల్లేశ్వరరావు,ప్రధాన కార్యదర్శ చంద్రవరపు వెంకటాచారి,కోశాధికారి దార్ల ఆంజనేయచారి,ఉపాధ్యక్షులుగా ఒప్పిచర్ల అమరలింగాచారి,మమ్మిడి శివరాం ప్రసాద్,పదిరి శివరాం ప్రసాద్,పదిరి అమరలింగాచారి,సహాయకార్యదర్శులుగా వేల్పూరి సైదాచారి,పదిర శ్రీనివసాచారి,చిన్నపల్లి బ్రహ్మయ్య చార్యులు,పిడుగురాళ్ళ మండల కమిటి అధ్యక్షులుగా మల్లెం నాసరాచారి,ప్రధాన కార్యదర్శి రాగి శ్రీనవాసాచారి,కోశాధికారి ములుగు రాఘువాచారి,ఉపాధ్యక్షులుగా సిద్దు గోపాలకృష్ణమూర్తి,మంగళగిరి కోటేశ్వరరావు,ఎలమర్తి శ్రీనవాసాచారి,సహాయ కార్యదర్శులుగా కటకం రమేష్,రంగు శ్రీనివాసాచారి,మధిర బ్రహ్మయ్య చార్యులు,పట్టణ మండల కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొని వారికి శుభాకాంక్షలు తెలియజే సారు.ఈ కార్యాక్రమంలో పట్టన,మండల విశ్వబ్రహ్మణ సోదరులు పాల్గోని నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులకు అభివందనలు తెలియజేసారు.పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన సుతర మల్లేశ్వరరావ మాట్లాడుతూ నన్ను ఏకగ్రావంగా ఎన్నకొన్నందుకు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే సారు.సంఘ అభివృద్దికి తోడ్పడతానని పార్టీలకు అతీతంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# ప్రభుత్వ ప్రచార ఆర్భాటమే కాని ప్రజలకు జరుగుతున్న మేలు శూన్యం

**నకరికల్లు, జూలై 9 ప్రభాతవార్త :** ప్రభుత్వ ప్రచార ఆర్భాటం మినహా ప్రజలకు మేలు జరుగుతుంది మాత్రం శూన్యమని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మాయ చేసేందుకు అధికారపార్టీ మోసం చేస్తుందన్నారు. అమ్మఒడి దగ్గర నుండి రైతు భరోసా వరకు ముఖ్యమంత్రి, ప్రభుత్వ పెద్దలు చేస్తున్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో ఎవరికీ అందడం లేదన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలను నష్టపోయిన రైతులకు నాలుగేదు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు నష్టపరిహారం అందించలేదన్నారు. ఏ విధంగా రైతులకు మేలు జరిగిందో ప్రభుత్వం వివరించాలన్నారు. గత టిడిపి హయాంలో రైతులకు అందజేసినటువంటి చేయూతను ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వలేకపోతుందన్నారు. సబ్సిడీపై సాగు పరికరాలను నేరుగా రైతులకు అందజేస్తే ప్రస్తుతం మాత్రం రైతులకు పరికరాలను అద్దెకు ఇస్తున్నారని తెలిపారు. అదే విధంగా మధ్యతరగతి ప్రజలకు ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ నిర్మాణాలు చేశామంటూ పత్రికా ప్రకటనలు ఇస్తున్నారన్నారు. ఒక వైపు అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలతో ప్రజలు అల్లాడిపోతున్నారని, మరో వైపు ప్రభుత్వం ఉత్తుత్తి ప్రకటనలతో మరోసారి ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఖచ్చితంగా 2024 ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య తెలిపారు.



# ఏఐఎస్ఎఫ్ నిర్మాణ మహాసభ

**నరసరావుపేట టౌన్, జూలై 9 ప్రభాతవార్త :** ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మహాసభను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం మాజీ రాష్ట్ర నాయకులు కాసా రాంబాబు హాజరయ్యారు. ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు శిలార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో వసతులు కల్పించాలన్నారు. కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపడతామన్నారు. ప్రభుత్వం సమస్యలపై స్పందించడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బంద్ చేస్తామని శిలార్ హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వీరేంద్ర, వాద్గే నాయక్, మీర్జా, మధు, సాయి, రాజా తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, జూలై 9 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. వివరాలను ఆలయ కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డి తెలియజేశారు. ఆదివారం ఆషాడమాసాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలను, అభిషేకాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయినగర్ భక్త బృందం అమ్మవారికి ఆషాడమాస సారెను సమర్పించారు. అదే విధంగా అమ్మవారికి పొంగళ్ళు సమర్పించారు. చండీ హోమం నిర్వహించారు. 600 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణం జరుగుతుందని, భక్తులు విరాళాలు అందించాలని ఈవో టి.సుధాకరరెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# బాలుర అంతర్‌జిల్లాల పోటీలు

**నరసరావుపేట, జూలై 9 ప్రభాతవార్త :** బాలుర అంతర్‌జిల్లాల పోటీలను స్థానిక ఏసిఏ ఎస్కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు ఆదివారం నిర్వహించారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 19 సంవత్సరాలలోపు బాలుర టెస్ట్ క్రికెట్ పోటీలు జరిగాయి. ప్రకాశం జిల్లా జట్టు తొమ్మిది వికెట్ల నష్టానికి 437 పరుగులతో డిక్లేర్ చేసింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పశ్చిమ గోదావరి జిల్లా జట్టు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 302 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఆ జట్టులోని రేవంత్‌నాగ్ 103 పరుగులు చేశారు. హర్షవర్ధన్ 54 పరుగులు చేశారు. సాయితేజ 38 పరుగులు చేశారు. ప్రకాశం జట్టులో గురుపార్ధసారధి, బాలాజీ చెరో మూడు వికెట్లు సాధించారు. గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావు, ఏపి క్రికెట్ కౌన్సిల్ అపెక్స్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావులు పర్యవేక్షించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ పోటీలు

**నరసరావుపేట, జూలై 9 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం స్విమ్మింగ్ పోటీలు జరిగాయి. స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో 8వ సబ్ జూనియర్, ఇంటర్ డిస్ట్రిక్ స్విమ్మింగ్ ఫైనల్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఫైనల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్మింగ్‌తో




ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా కనీసం 30 నిమిషాల పాటు స్విమ్మింగ్ చేయగలిగితే ఎంతో ఆరోగ్యంగా ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకొని జూనియర్, సబ్ జూనియర్, రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా పోటీల నిర్వాహకులు, అసోసియేషన్ నాయకులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామలింగారెడ్డి, కార్య దర్శి వై.వి.సుబ్బారెడ్డి, కోచ్ సురేష్, అసోసియేషన్ సభ్యులు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గోనెపూడిలో టిడిపి నాయకుల పర్యటన

**నరసరావుపేట, జూలై 9 ప్రభాతవార్త :** మండలంలోని గోనెపూడి గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి పార్టీ మినీ మేనిఫెస్టోను వారు వివరించారు. భవిష్యత్తుకు గ్యారంటీని చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు ఇస్తున్నారని తెలిపారు. గత ఎన్నికల్లో



అధికారపార్టీని నమ్మి ఓటు వేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా తెలుగుదేశాన్ని గెలిపించుకోవాలన్నారు. ప్రజలకు మంచి చేసేది తెలుగుదేశమేనని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని తెలిపారు. ములకలూరు వద్ద ఇరిగేషన్ కాలువలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, అధిక పన్నులు, విద్యుత్ బిల్లులు భారంగా ఉన్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, విశ్వేశ్వరరావు, కడియం కోటి సుబ్బారావు, హనుమంతరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసరెడ్డి చిత్రపటానికి ఘననివాళి

**మాచర్ల, జూలై 9 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని మూడో వార్డుకు చెందిన మెట్టు శ్రీనివాసరెడ్డి ప్రధమ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# అనారోగ్య కారణాలతో అధైర్య పడొద్దు

ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, జూలై 9 ప్రభాతవార్త:** అనారోగ్య కారణాలతో ఎవరూ అధైర్య పడొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మాచర్ల పట్టణానికి చెందిన విడియాల గుప్తా అనారోగ్య కారణాలతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు రూ. లక్షల చెక్కు మంజూరైంది. ఈ నగదు చెక్కును ఆదివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పీఆర్కే చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కారంపూడి, జూలై 9 ప్రభాతవార్త:** ఎక్కడో పుట్టాం.. ఇక్కడ చదివాం.. ఇప్పుడు మరలా కలిశాం.. చదువులమ్మ చెట్టు నీడలో.. అంటూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోలాహలంగా జరిగింది. కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ 2001-02 బ్యాచ్ విద్యార్థుల




సమ్మేళనం పట్టణంలోని అంజనా కల్యాణ మండపంలో శనివారం జరిగింది. ఒకరినొకరు కరచాలనం చేసుకుంటూ గతంలో పాఠశాలలో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తెలుగు పండిట్ రంగయ్య, ఇంగ్లీష్ మాష్టారు గౌస్, పీఈటీ లక్ష్మణ్‌లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకొని పాఠశాలను, ఉపాధ్యాయులను మర్చిపోకుండా విద్యార్థుల సమ్మేళనం ఆనందించదగిన విషయమన్నారు. రానున్న రోజుల్లో కూడా పాఠశాలను మర్చిపోకుండా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే వైకాపా లక్ష్యం

ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, జూలై 9 ప్రభాతవార్త:** రైతు శ్రేయస్సే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలోని మార్కెట్‌యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని శనివారం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. రైతులు ఏవైనా



సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ పంటల సాగుపై తగు సలహాలు, సూచనలు అందించాలన్నారు. రైతు ఆనందంగా ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. రైతుల కోసం గ్రామ గ్రామాన రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచామన్నారు. అనంతరం ఎమ్మెల్యే పీఆర్కేను పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, ఏడీఏ జగదీశ్వరరెడ్డి, ఏవోలు లక్ష్మారెడ్డి, పుల్లారెడ్డి, యలమందారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని పశువైద్యశాలలో పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల భవన నవీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో బియ్యం, నూతన వస్త్రాలు పంపిణీ

**వినుకొండ, జులై 9, ప్రభాతవార్త:** నియోజకవర్గ బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని జీ.వి మాధవరావు కార్యాలయంలో పేద బ్రాహ్మణ కుటుంబాలకు బియ్యం, నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చిలకలూరిపేట ఆదిత్య బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు ఏకా మారుతిరామ శర్మ, కార్యదర్శి పోలూరి రామచంద్రమౌళి, కోశాధికారి పావులూరి శేషగిరిరావులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పాటల పల్లకి నూతన పుస్తకావిష్కరణ

**వినుకొండ,జులై9,ప్రభాతవార్త:** జన విజ్ఞానవేదిక అధ్యక్షులు కమలారామ్ రచించిన పాటల పల్లకిలో నూతన పుస్తకావిష్కరణ కార్యక్రమం స్థానిక సీపీఎం కార్యాలయంలో భాగవతుల రవికుమార్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పి.వి సురేష్‌బాబు, గాలి శ్రీనివాసరావు, గాలి రమణ, జాన్ సుందరరావు, మధు, భవాని తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం,మైనార్టీలఅభివృద్ధిచంద్రబాబుతో సాధ్యం

**వినుకొండ,జులై9,ప్రభాతవార్త:** ముస్లిం, మైనార్టీల అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని తెదేపా జిల్లా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ తెదేపా ముస్లిం మైనార్టీ అనుబంధ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జీ.వీ మాట్లాడుతూ ఈ నెల 13వ తేది నర్సరావుపేట పట్టణంలో జిల్లా మైనార్టీ సెల్ అనుబంధ కమిటీ సమావేశం జరగనుందని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైకాపా పాలనలో ముస్లిం, మైనార్టీలపై దాడులు పెరిగాయని విమర్శించారు. అనంతరం పలువురు ముస్లిం, మైనార్టీ నాయకులు మాట్లాడారు. కార్య క్రమంలో షమీం, సౌదాగర్‌జానీ, షరీఫ్, అమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రిజ్ కంప్రేషర్ పేలి బాలికకు గాయాలు

**నూజెండ్ల,జులై9,ప్రభాతవార్త:** మండలంలోని వి. అప్పాపురం గ్రామంలో ఫ్రిజ్ కంప్రేషర్ పేలి మంటల చెలరేగాయి. పక్కనే ఉన్న గ్యాస్ సిలీండర్‌కు మంటలు అంటుకొని వ్యాపించారు. దీంతో అక్కడే ఉన్న బాలికకు గాయాలయ్యాయి. బాలికలను వెంటనే 108 ద్వారా చికిత్స కోసం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# గడపగడపకు కార్యక్రమం వాయిదా

**క్రోసూరు, జూలై 9 ప్రభాతవార్త :** మండలంలోని దొడ్లేరు -1 సచివాలయ పరిధిలో ఆదివారం జరగాల్సిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలియజేశాయి. తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రకటిస్తామన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గమనించాలన్నారు.

# 11న దివ్యాంగులకు శిబిరం

**క్రోసూరు, జూలై 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన క్రోసూరులోని ఏపి మోడల్ స్కూల్‌లో ఈ నెల 11న దివ్యాంగులకు అలింకో సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం ఏర్పాటు చేయనున్నారని ఎంపిడిఓ మహేష్ తెలియజేశారు. వికలాంగులకు చేతికర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల సైకిల్స్, ఎంఎస్ఐఈడి కిట్లు, అంధుల చేతి కర్రలు, లైప్రసి కిట్లు, డైసీ ప్లేయర్, కృత్రిమ అవయవాలు మొదలగు ఉపకరణాలు, సహాయ పరికరాల పంపిణీకి అర్హులైన వారిని ఎంపిక చేస్తారాన్నరు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు శిబిరం ఉంటుందన్నారు. దారిద్ర్య రేఖకు లోబడి ఆదాయం కలవారు, 40 శాతం వికలాంగత్వం కలవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అచ్చంపేట, పెదకూరపాడు, అమరావతి, క్రోసూరు, బెల్లంకొండ మండలాలకు చెందిన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నీలి రాజ్య స్థాపనకు కదలిరావాలి

**సత్తెనపల్లి, జూలై 9 ప్రభాతవార్త :** ఆర్థిక, సామాజిక, రాజకీయంగా దోపిడికి గురవుతున్న ఆంధ్రులు నీలి రాజ్య స్థాపనకు కదలి రావాలని జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్రంలో సహజ సంపదను కొల్లగొడుతున్నారన్నారు. సమ సమాజ స్థాపనకు తమ పార్టీ కృషి చేస్తుందన్నారు.



సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోడ పత్రికలను పార్టీ కేంద్ర కార్యాలయంలో జడ శ్రావణ్‌కుమార్ ఆవిష్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.సుధాకరరావు, కమల్‌కుమార్, వెంకట్రావు, సుధాకర్, శ్రీనివాస్, వెంకట్, పద్మారావు, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో సంక్షేమ సామ్రాట్ వైఎస్సార్

: ఎమ్మెల్యే శంకరరావు

**క్రోసూరు, జూలై 9 ప్రభాతవార్త :** పేదల గుండెల్లో సంక్షేమ సామ్రాట్‌గా వైఎస్సార్ జీవించి ఉన్నారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. వైఎస్సార్ 74వ జయంతి సందర్భంగా క్రోసూరు నాలుగు రోడ్ల సెంటర్‌లో జయంతి వేడుకలను నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. దేశంలో ఎక్కడా తెలియని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్ వంటివి ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రం విడిపోవడం వై.ఎస్.లేకపోవడం వలన



జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు వంటి వ్యక్తులు విభజనకు కారకులు అయ్యారని తెలిపారు. పేదలకు మంచి చేయడంలో తండ్రిని మించి జగన్ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. వై.ఎస్.వారసునిగా సిఎం జగన్ చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలకు సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు. ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థ వైఫల్యం

**సత్తెనపల్లి, జూలై 9 ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిజంగా సంక్షేమ ప్రభుత్వమైతే రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ఎందుకు వైఫల్యం చెందుతుందని టిడిపి నాయకులు దివ్వెల శ్రీనివాసరావు ఆదివారం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తిగా ప్రజలకు దూరమవుతుందన్నారు. అనేక నెలల నుండి కందిపప్పు ఇవ్వడం లేదన్నారు. కందిపప్పు ఇస్తే మార్కెట్‌లో అన్ని రెట్లు కందిపప్పు ధర పెరిగేది కాదన్నారు. కేంద్రం ఇస్తున్న బియ్యాన్ని సైతం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయలేకపోతుందన్నారు. కేంద్రం ఇచ్చే ఉచిత బియ్యాన్ని లబ్దిదారులకు అందించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టాలని దివ్వెల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.



# పేద ప్రజల గుండె చప్పుడు వైఎస్సార్

### ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, జూలై 9 ప్రభాతవార్త:** పేద ప్రజల గుండె చప్పుడు డాక్టర్ వైఎస్ఆర్ అని, భౌతికంగా ఆయన దూరమైనప్పటికీ ఇప్పటికీ పేద ప్రజలు హృదయాల్లో చిరస్మరణీయునిగా ఉన్నారని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలో శనివారం జరిగిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిలో ఆయన పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్, రింగురోడ్డు సెంటర్ ప్రాంతాల్లోని వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ కోట్లాధి కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందన్నారు. ఇప్పటికీ చాలా కుటుంబాల్లో వైఎస్ఆర్ చిత్రపటాలను ఉంచుకొని స్మరించుకుంటున్న ప్రజలున్నారని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రానికి వైఎస్ఆర్ చేసిన సేవలు ఎంతటివో తెలిపేందుకు ఇది నిదర్శమన్నారు. రైతుల పక్షపాతిగా ఉండి రైతు కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు నిరంతర శ్రమించిన నేత వైఎస్ఆర్ అని



ప్రశంసించారు. రైతు రుణమాఫీతో కోట్లాది మంది రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. నవరత్నాల పథకాలు అమలు చేసి ప్రతి ఇంటి చిరునవ్వులు చిందిస్తున్నారన్నారు. సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా గ్రామంలోని సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చేశారన్నారు. వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను తీసుకొచ్చారన్నారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటూ ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు. ఎమ్మెల్యే పీఆర్కే తన చేతుల మీదుగా పులిహోర పంపిణీ చేశారు. అనంతరం వందలాది బైకులు వెంటరాగా పట్టణంలో భారీ బైకు ర్యాలీ జరిపారు. వందలాది మంది నేతలు, కార్యకర్తల మధ్య వైఎస్ఆర్ జయంతిని కోలాహలంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యూత్ జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, పోలూరి నరసింహారావు, మేరాజ్యోత్ హనుమంతునాయక్, శ్రేరెడ్డి గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీల యజమానులు నిబంధనలు పాటించాలి

### ఉద్యానవన శాఖాధికారి మోహన్



**మాచర్ల, జూలై 8 ప్రభాతవార్త:** నర్సరీల యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని జిల్లా ఉద్యానవన శాఖాధికారి బీజే బెన్నీ హెచ్చరించారు. శనివారం ఆయన మాచర్ల, దుర్గి మండలాల పరిధిలోని నర్సరీలను పరిశీలించి నర్సరీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బెన్నీ మాట్లాడుతూ నర్సరీల నిర్వాహకులు నర్సరీ లైసెన్సు, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. షెడ్డు చుట్టూ 8 నుంచి 14 అడుగుల ఎత్తులో ఇన్సెక్ట్ ప్రూఫ్ నెట్‌తో రక్షణ కల్పించాలన్నారు. నెట్ హౌస్‌లో డబుల్ డోర్ సిస్టం కలిగి ఉండాలన్నారు. నెట్‌లో ఎక్కడా రంధ్రాలు లేకుండా చూసుకోవాలన్నారు. మిరప విత్తనాలను పోట్రేలలో నాటి ఎత్తయిన మడులలో ఉంచాలన్నారు. నర్సరీ యజమానులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. లైసెన్సు కలిగి ఉన్న యజమానులు రెన్యువల్ చేసుకోవాలన్నారు. రైతులకు నాసిరకం నారు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మిరప విత్తనాలు కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదిచాలన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఉద్యానవన శాఖాధికారి సురేష్, వీహెచ్‌ఏ తులసీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాధికారికి ఘన సత్కారం

**దుర్గి, జులై 9, ప్రభాతవార్త :** దుర్గి మండల వ్యవసాయశాఖాధికారి అమీర్‌రెడ్డికి ఘన సత్కారం జరిగింది. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పంటల భీమా నియోజకవర్గంలోనే రూ.9కోట్ల మంజూరుకు కృషి చేసిన అమీర్‌రెడ్డిని అభినందిస్తూ దుశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, మార్కెట్‌యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, వైసిపి రాష్ట్ర నాయకులు హనుమంతునాయక్, వున్నం వెంకటేశ్వర్లు, సాయిమార్కొండారెడ్డి, కటకం చిన్నవెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా

### ఇద్దరు మృతి...ఆరుగురికి గాయాలు





**దుర్గి, జులై 9, ప్రభాతవార్త :** భక్తుల ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు మృతి చెంది ఆరుగురికి గాయాలైన సంఘటన అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి దేవాలయం సమీపంలో ఆదివారం జరిగింది. కారంపూడి మండలం నరమాలపాడుకు చెందిన పాతూరి గురవయ్య కుటుంబం నిదానంపాటిఅమ్మవారికి మొక్కులు తీర్చుకునేందుకు తమ సొంత ట్రాక్టర్‌లో కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలసి బయలుదేరారు. మార్గ మధ్యలో అమ్మవారి సన్నిధి సమీపంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఆ సమయంలో ట్రాక్టర్‌లో వున్న 20 మందికి గాయాలయ్యాయి. వారిలో 8 మందికి తీవ్ర గాయాలవ్వటంతో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ పాతూరి లక్ష్మీనారాయణ(43), దేవర్ల భూదేవయ్య(40)లు మృతి చెందగా షేక్.ఇమాంసా, మంచాల చౌడయ్య, పాతూరి వెంకటేష్, అక్కిశెట్టి కిష్టయ్య, జమ్ముల సాంబయ్య, కామసాని యలమందలను ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకు నర్సరావుపేట, పిడుగురాళ్ళకు తరలించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విలువలతో కూడిన సేవతోనే పదవులకు వన్నె చేకూరుతుంది

**తెనాలి,జులై 9 ప్రభాత వార్త :** సమాజం పట్ల బాధ్యతగా తోటి వారికి సహాయం చేయడంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ చేపట్టే పనులను విలువలకు ప్రాధాన్యం ఇస్తూ చేసే సేవ ద్వారా లభించిన పదవులకు వన్నె చేకూరుతుందని రోటరీ క్లబ్ సభ్యులు, హోటల్స్ అసోసియేషన్ నాయకులు తాజాగా రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ట్రెజరర్‌గా నియమితులైన ఈదర పూర్ణచంద్ తనకు జరిగిన సత్కారాన్నినుద్దేశించి అన్నారు. స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ప్రత్యేకంగా ఈదర పూర్ణచంద్ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ కోశాధికారిగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని రోటరీ సభ్యులు పలువురు, అభిమానులు పూర్ణచంద్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానుద్దేశించి గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి మాట్లాడుతూ తొలి నుండి తెలుగుదేశం



పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న ఈదర పూర్ణచంద్ అనేక సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో రోటరీ సభ్యులుగా తమ కార్యాచరణను కొనసాగిస్తున్నారని ఇదే క్రమంలో హోటల్ యజమానిగా, హోటల్స్ అసోసియేషన్ నాయకుడుగా అంచలంచలుగా ఎదిగి ప్రస్తుతం రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్‌కు కోశాధికారిగా సేవలందించే గౌరవాన్ని పొందడం ముదావహమన్నారు. ఈ సందర్భంగా తనకు జరిగిన సత్కారానికి ఈదర పూర్ణచంద్ మాట్లాడుతూ చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో చేపట్టే కార్యక్రమాన్ని సేవా దృక్పదంతో కొనసాగించడం ద్వారా లభించిన పదవులతో వన్నె చేకూరుతుందని, తాను నమ్మిన సత్యాన్ని, సిద్దాంతాన్ని అమలు చేసే విషయంలో నిబద్ధతతో ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ చైర్మన్ పావులూరి రాంబాబు, కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, కోశాధికారి కోగంటి జగదీశ్వరాంబ, జిల్లా అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీ, సభ్యులు షేక్ సలామ్, సయ్యద్ నజీమ్, కనగాల నాగభూషణం, నూతన పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# క్షతగాత్రునికి 'ప్రత్తిపాటి' పరామర్శ



**చిలకలూరిపేట,జులై9,ప్రభాతవార్త:** పట్టణంలోని 9వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త జె చిన్నీ ప్రమాదవశాత్తు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ప్రత్తిపాటి వారి నివాసానికి వెళ్లి చిన్నిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్‌మోహన్, కామినేని సాయిబాబు, ఒంటిపులి వెంకట్, రాయి పద్మ. షేక్ అజారుద్దిన్, ఫ్రాన్సిస్,నాగరాజు, సుబ్బారావు, రాజేష్, శేషు, రాజు, మహేష్, అశోక్ పాల్గొన్నారు.

# తెదేపా నేత లక్ష్మీనారాయణకు ఘననివాళి



**చిలకలూరిపేట,జులై9,ప్రభాతవార్త:** మండలంలోని గోరంట్లవారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కామన లక్ష్మీనారాయణ శనివారం రాత్రి మృతిచెందారు. కాగా వారి నివాసానికి మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వెళ్లి లక్ష్మీనారాయణ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, కామినేని సాయిబాబు, నాగభైరు ఆంజనేయులు తదితరులు నివాళులు అర్పించారు.

# గణేష్ మృతికి 'ప్రత్తిపాటి' నివాళి



**చిలకలూరిపేట,జులై9,ప్రభాతవార్త:** పట్టణంలోని 25వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త చిలక పాన్‌షాప్ గరికపాటి గణేష్ ఆదివారం మృతి చెందారు. కాగా వారి నివాసానికి మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వెళ్లి గణేష్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గణేష్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరికి ఆర్థికసాయం



**చిలకలూరిపేట, జులై 9, ప్రభాతవార్త:** ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్య ంలో పట్టణంలోని 11వవార్డుకు చెందిన జక్కుల రంగా గుండె సంబందిత వ్యాదితో బాధపడుతున్నారు. వారి కుటుంబానికి పార్టీ నాయకులు రూ10వేలు ఆర్ధిక సహాయం అందచేశారు. అదేవిధంగా అదే వార్డుకు చెందిన షేక్ హసన్‌వలి భార్య కిడ్నీ సంబందిత వ్యాదితో బాధపడుతుంటే తెలుసుకున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా పార్టీ నాయకులు హసన్‌వలికి రూ10వేలు ఆర్ధిక సహాయం ఆదివారం అందచేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, షేక్ అజారుద్దిన్, కల్లి వీరారెడ్డి, బెజ్జం రవి, కె ప్రతాప్, సుభాషిణి, సుజాత, పి అంకమ్మ, యాసిన్, కాలేషా పాల్గొన్నారు.

# నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 700మందికి ఉచిత భోజనం



**చిలకలూరిపేట,జులై9,ప్రభాతవార్త:** నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భాష్యం ప్రవీణ్ ఆర్ధిక సహకారంతో పట్టణంలోని రైతుబజార్, కళామందిర్ సెంటర్ వద్ద ఉన్న రెండు అన్నక్యాంటిన్ల నందు ఆదివారం 700మంది పేదలకు, కార్మికులకు భోజనం అందచేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ మజీద్, పారా హరిబాబు, నాగభైరు శ్రీరామ్మూర్తి, కల్లూరి శ్రీరాములు, గొట్టిపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.


# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నాదెండ్ల,జులై9,ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు, దొండపాడు, చందవరం, సాతులూరులోని అన్ని ఇండస్ట్రిస్‌కు సోమవారం ఉదయం 8గంటలనుంచి సాయంత్రం 4.30 నిమిషాలవరకు విద్యుత్ లైన్లు మరమ్మత్తులు చేయుటకొరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయటం జరుగుతుందని విద్యుత్‌శాఖ డిఇఇ ఆర్ అశోక్‌కుమార్ ఆదివారం తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# మంచి పనిలో భాగస్వాములు కావటం ప్రతి ఒక్కరి విధి


### మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలసౌరి

**కొల్లిపర,జూలై 9 ప్రభాతవార్త:** మంచి పనిలో భాగస్వాములు కావటం ప్రతి ఒక్కరి విధి అని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలసౌరి అన్నారు.కొల్లిపర మండలంలోని చక్రాయపాలెంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కళ్యాణ మండపం నిర్మాణానికి తన ఎంపి నిధుల నుంచి బాలసౌరి రూ.40 లక్షలు మంజూరు



చేసారు.గ్రామస్తులందరికీ మంచి జరిగే కార్యక్రమాలలో భాగస్వామి కావటం తనకు సంతోషంగా ఉందన్నారు.గ్రామాల్లో ఎదైనా కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు గ్రామస్తులందరూ వారి స్థోమతను బట్టి విరాళాలు ఇవ్వటం అనాది నుండి వస్తున్న ఆచారం అన్నారు.ఈ నిర్మాణంలో తనకు కూడా భాగస్వామ్యం కల్పించం పట్ల గ్రామస్తులకు కృతజ్ఞులు తెలిపారు.కళ్యాణ మండపం నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి గ్రామస్తులకు ఉపయోగపడేవిధంగా తీర్చిదిద్దాలని నిర్వాహకులను కోరారు.బాలసౌరిని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ చందు నాగేశ్వరరావు,జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు బూరెల నాంచారమ్మ,వైసీపీ నాయకులు కొఠారు వరప్రసాద్,పసుపులేటి రమేష్,చందు కోటయ్య,చందు హరిబాబు,ఆలా శ్రీనివాసరావు,పోకల సాంబశివరావు,రెడ్డిరౌతు సాంబయ్య,పసుపులేటి శివన్నారాయణ,పరుచూరి శివనాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఫలక్‌నామా ఫైర్ ఆక్సిడెంట్ పై హైలెవల్ ఎంక్వయరీ



**గుంటూరు, జూలై 9, ప్రభాతవార్త :** గుంటూరు మీదుగా వెళ్ళే హౌరా నుండి సికింద్రాబాద్ వెళ్ళే 12703ఫలక్‌నామా ఎక్స్ ప్రెస్ రైలు 6వ తేది ఉదయం 9.30గంటల సమయంలో ఎస్-4బోగిలో మంటలు చెలరేగాయి .ప్రమాదానికి గల కారణం ప్రత్యక్షసాక్షి చెపి ్పన విధంగా సిగరెట్ తాగడం వల్ల అని అయితే దాదాపు 5బోగీలు పూర్తిగా కాలిపోయాయి.ఫైర్ ఎక్సిడెంట్ అయినా సెక్షన్ బొమ్మయిపల్లి పగిడిపల్లి గుంటూరు బ్రాడ్‌గేజ్ ఎలక్ట్రిఫైడ్ సిగ ్నల్ సెక్షన్‌లోకి వస్తుంది.దానికి సంబంధించి హై లెవల్ ఎంక్వయిరీ వేశారు.ఈ విచారణ జూలై 10 ఉదయం 9.30నుంచి సాయంత్రం 6గంటల వరకు సంచాలనభవన్ సికింద్రాబాద్ 5వ అంతస్తులో ఆకి ్సడెంట్ కు సంబంధించి విచారణ జరుగుతుందని పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ ఎంక్వయిరీ కమిటీలో గుంటూరు రైల్వే ఆఫీసర్స్ ఉండడం విశేషం.

# శ్రావ్యంగా మోహన సంతానం గాత్ర శాస్త్రీయ సంగీత కచేరి

**గుంటూరు కల్చరల్, జూలై 9, ప్రభాతవార్త :**

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో డాక్టర్ వింజమూరి వరదరాజ అయ్యంగార్ జయంతి మహోత ్సవాన్ని పురస్కరించుకొని ఓగిరాల వీర రాఘవ శర్మ ఎండోమెంట్ అవార్డు గ్రహీత మోహన సంతానం,చెన్నై వారి శాస్త్రీయ సంగీత కచేరి సంగీతాభిమానులను అలరించింది.కచేరిని స్వరరంజని వర ్ణంతో ప్రారంభించి వింజమూరి రచించిన కృతులను శ్రావ్యంగా గానం చేసి ఆహుతులను అలరించారు.వీరికి వయోలిన్‌పై డాక్టర్ కె.వి.కృష్ణ,తిరుపతి,మృదంగంపై కె.సద్గురు చరణ్,విజయవాడ,ఘటంపై సరస్వతుల హనుమంతరావు,తాడేపల్లి గూడెం వారు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.తొలుత కార్యక్రమాలను ముఖ్యఅతిధిగా పాల్గొన్నా చార్టర్డ్ అకౌంటెంట్ పులికాండ పిచ్చయ్య,ఆత్మీయ అతిధిగా పాల ్గన్న మోదుగుల రవికృష్ణ,వింజమూరి సంధ్య,చెన్నై,సంస్థ అధ్యక్షులు డాక ్టర్ పి.విజయ,ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి,ఆలయ పాలకమండలి జ్యోతిప్రకాశం చేసి ప్రారంభించారు.కచేరి అనంతరం సంస్థ ఉపాధ్యక్షురాలు మాధవపెద్ది మీనాక్షి,డాక్టర్ రాజరాజేశ్వరీ,పాటిబండ లలిత,కార్యదరి ్శ మంగాదేవి,మాధవీ కృష్ణ కళాకారులను,అతిధులను సత్కరించి కార్యక్రమాలను నిర్వహించారు.

# గ్రంధపఠనం ద్వారా విజ్ఞానాన్ని సంపాదించవచ్చు

**ఒంగోలు కల్చరల్, జూలై 9,ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ ఒంగోలు జిల్లా కేంద్రం గ్రంధాలయం నందు ఉప గ్రంధపాలకురాలు బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. పిల్లలతో దేశ నాయకుల జీవిత చరిత్రలకు సంబంధించి కథలు చదివించడం, కథలు చెప్పడం జరిగింది. పిల్లలు చేత జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన ప్రశ్నలు అడగడం, పాటలు పాడించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపగ్రంధపాలకురాలు పిల్లలతో మాట్లాడుతూ గ్రంధపఠనం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని సంపాదించ్చుకోవచ్చని అలాగే తెలివి తేటలు అవగాహన శక్తి పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది ఎం.శ్రీనివాసులు, ఏ.శకుంతల, డి.సందీప్, ఎస్.అనిల్, పాఠకులు పాల్గొన్నారు.

# సింహాద్రికి కళామందిర్ ప్రతిభా పురస్కారం ప్రధానం

**ఒంగోలు కల్చరల్, జూలై 9,ప్రభాతవార్త**

చిత్తూరు జిల్లా పలమనేరు సాయిగార్డెన్ సిటిలో ఉన్న కళా మందిర్లో ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి సంస్థ ప్రధమ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రముఖ కవయిత్రి, నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కళామిత్రమండలి సంస్థ జాతీయ కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయిని కళామందిర్ ప్రతిభా పురస్కారం ఇచ్చి సంస్థ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. పైనేని తులసినాథం నాయుడు అధ్యక్షత వహించిన సభలో సంస్థ కార్యదర్శి కే.పుష్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్న నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు తేళ్ల అరుణ, కళా మిత్రమండలి సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, ప్రముఖ బాల సాహితివేత్త ఎం.హరికిషన్, ప్రముఖ కవి పలమనేరు బాలాజీ, ఆర్.రాజేంద్రరెడ్డి, శ్రీపురం సీతారామయ్య, కరణం విమల తదితరులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

# అండర్ 15, 19 మహిళ సీనియర్ జట్ల ఎంపికలు

**ఒంగోలు కార్పొరేషన్, జూలై 9,ప్రభాతవార్త** ఒంగోలులోని మంగమూరు రోడ్డు నందు గల ఏసీఏ మిని లార్డ్స్ గ్రౌండ్ నందు జిల్లా క్రికెట్ అడహక్ కమిటీ ఆధ్వర్యంలో ఉమెన్స్ అండర్ 15, అండర్-19 మహిళ సీనియర్ జట్ల ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలకు హాజరైన మహిళా క్రీడాకారుల నుంచి టీమ్ ఎంపిక చేయడం జరిగిందని ఈ ఎంపికైన జట్టు ఈనెల 21వ తేదీ మంగళగిరి నందు జరిగే ఇంటర్ జిల్లా క్రికెట్ పోటీల్లో ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో పోటీల్లో పాల్గొంటుందని కమిటీ కన్వీనర్ ఎం.వీరరాఘవరెడ్డి తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో కోచ్ చంద్రిక, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలో మనరాజ్యం సినిమా షూటింగ్ సందడి

**సంతనూతలపాడు, జూలై 9,ప్రభాతవార్త** సంతనూతలపాడు మండలం కామేపల్లివారిపాలెం గ్రామంలో ఆదివారం మన రాజ్యం సినిమా షూటింగ్ ప్రారంభం అయింది. సంతనూతలపాడు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి మన రాజ్యం సినిమాకు క్లాప్ కొట్టి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతం సాగర్ కాలువల వద్ద మొదట ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించారు. ఇది ఒక సందేశాత్మక, యదార్ధ సంఘటన ఆధారంగా సినిమాను చిత్రీకరిస్తున్నట్లు దర్శకుడు ఎద్దు కిరణ్‌కుమార్, నిర్మాత దండే కృష్ణలు తెలిపారు. ఒంగోలు చుట్టు పక్కల గ్రామాల్లో ఈ సినిమాను పూర్తిగా చిత్రీకరిస్తామని వారు తెలిపారు. పాలుడుగు విజయేంద్ర బహుజన్ కెమెరాను స్విచ్ ఆన్ చేశారు. చీమకుర్తి జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు ఈ సినిమాకు గౌరవ దర్శకత్వం వహించారు. సెప్టెంబరు మొదటి వారం నుంచి సినిమా షూటింగ్ ముమ్మరంగా ప్రారంభం అవుతుందన్నారు. త్వరలో నటీనటులను వెల్లడిస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో చక్కని సందేశంతో సినిమాను ప్రారంభించిన నిర్మాత దండేలా కృష్ణ, దర్శకుడు ఎద్దు కిరణ్‌కుమార్‌లకు గౌరవ దర్శకులు చీమకుర్తి జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావుకు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బాధితురాలికి రూ29వేలు విరాళం

**వలేటివారిపాలెం జూలై 9, ప్రభాతవార్త** మండలంలోని చిన్నమ్మపాలెంలో గత నెల 29వ తేదీన వంటగ్యాస్ సిలెండర్ లీకవడంతో ఇంద్రకంటి ఎలీసమ్మ పూరిల్లు పూర్తిగా దగ్గమైంది. దీంతో ఆమె నిరాశ్రయురాలైంది.దీంతో అమ్మపాలెం సేవాసమితి మరియు బెస్ట్ ప్రెండ్స్ యూత్ అసోసియేషన్స్ వారు స్పందించారు. బాధితురాలుకు రూ.29వేలు ఆర్ధిక సహాయం ప్రకటించారు. ఈ మొత్తాన్ని శనివారం స్థానిక వైసీపీ నేత చెన్నుబోయిన శ్రీనివాసులు బాధితురాలకు అందచేశారు.

# గడపగడపకు హామీలు పరిష్కారం

**వలేటివారిపాలెం జూలై 9, ప్రభాతవార్త** మండలంలోని పోలినేనిచెరువు, రామచంద్రాపురం గ్రామాలలోని తాగునీటి సమస్య పరిష్కరించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలంగా ఈ గ్రామాల్లో రక్షిత మంచి నీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపద్యంలో ఇటీవల ఆయా గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సమస్యను ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి దృష్టికి తెచ్చారు.ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబందిత అధికారులును జెజెఎం స్కీం ద్వారా సమస్య పరిష్కారానికి పురమాయించారు. దీంతో పెదమ్మపాలెంలో సర్పంచ్ యాళ్లసుబ్బరాజ్యమ్మ మరియు వైసీపీ నేత శివకుమార్‌రెడ్డి పర్యవేక్షణలో ఇంటింటికి కొళాయి ఏర్పాటుచేశారు.దీంతో ప్రగడ శ్రీనివాసులు,చల్లగొలుసు మాలా ్యద్రి,చీమల నరసింహారెడ్డి తదితరులు మాట్లాడుతూ గడప గడప కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే మా గ్రామానికి రావడంతో మాకు ఎంతో మేలు జరిగిందన్నారు.ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి,సర్పంచ్ సుబ్బరాజ్యమ్మకి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా అంకభూపాలపురం పంచాయితీలోని రామచంద్రాపురం గ్రామంలో మురుగుకాలువుల సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు వైసీపీ నేతలు బాపతు మాలకొండయ్య,పల్లాల వెంకటేశ్వరరెడ్డి,నాగిరెడ్డి తదితరులు గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి వివరించారు.దీంతో ఎమ్మెల్యే ఆదేశాలతో డ్రైనేజి పైపు లైన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# పులిపాడులో నక్షత్ర తాబేలు

**ముండ్లమూరు, జూలై 9,ప్రభాతవార్త** ముండ్లమూరు మండలం పులిపాడు ఎస్సీ కాలనీలో నక్షత్ర తబేలు బయటపడింది. దానిని చూసేందుకు గ్రామస్తులు క్యూ కట్టారు. గ్రామంలోని ఓ ఇంటి దగ్గర గల చెట్ల పొదల్లో నక్షత్ర తాబేలు కనిపించినట్లు ఎస్సీ కాలనీ వాసులు తెలిపారు. ఫారెస్టు అధికారులకు సమాచారం అందిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# జగనన్న కాలనీల్లో దొంగల బీభత్సం

**దర్శి, జూలై 9, ప్రభాతవార్త** దర్శి మండలంలోని వెంకటాచలంపల్లి సమీపంలో గల జగనన్న కాలనీలో దొంగలు బీభత్సం సృష్టించారు. లబ్దిదారులు కట్టుకుంటున్న జగనన్న కాలనీల వద్ద ఏర్పాటు చేసుకున్న సెంట్రింగ్ డబ్బాలను ఎత్తుకెళ్ళారు. రెండు ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన 149 సెంట్రింగ్ డబ్బాలను ఎత్తుకెళ్లినట్లు చలివేంద్రానికి చెందిన బాధితుడు తాళ్లూరి పోలు తెలిపాడు. వాటి విలువ సుమారు రూ.2.50 లక్షలు పైనే ఉంటుందని బాధితుడు వాపోయాడు.

# మూడు రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు

**దర్శి, జూలై 9,ప్రభాతవార్త** దర్శిలో ఎప్పటి నుండో పెండింగ్‌లో ఉన్న మూడు రహదారుల అభివృద్ధికి గాను ప్రభుత్వం రూ.16.90 కోట్ల నిధులు విడుదల చేస్తూ జీవో జారీ చేసిందని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. దర్శి -దొనకొండ రూ.3.10కోట్లు, గంగవరం-తాళ్లూరు రూ.4.80కోట్లు, వెంకటాచలంపల్లి -దొనకొండ వయా రెడ్డన్నపాలెం, వెస్ట్‌గంగవరం రూ.9కోట్లు నిధులు మంజూరయ్యాయి. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.





## హింసప్రజ్వరిల్లినా మెజార్టీ పంచాయతీలు టిఎంసికే!

**కోల్‌కత్తా,జులై 9:** పంచాయతీ ఎన్నికల సందర్భం గా హింసతో అట్టుడికిపోతున్న పశ్చిమబెంగాల్‌లో మెజార్టీస్థానాలకు పోటీలేకుండానే టిఎంసి అభ్య ర్థులు ఎన్నికయినట్లు పార్టీ ప్రకటించింది. దక్షిణ 24 పరగణాలు, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్ పూర్, కూచ్‌బెహార్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హింసాత్మక సంఘటనలు నమోదయ్యాయి. నామినేషన్ల దాఖలు సమయంలోనే ఉద్రిక్త తలు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్నికల్లో అనేక ప్రాంతాలు పోటీలేకుండానే టిఎంసి పరం అయ్యాయి. భాంగర్ 2 నియోజకవర్గం పరిధిలో 218 పంచాయితీలున్నాయి. 30 బ్లాక్ పంచాయ తీలున్నాయి. మూడు జిల్లా మండలి స్థానాలుంటే వాటిలో టిఎంసి ఎలాంటి పోటీలేకుండా 130 పంచాయతీస్థానాలు, 14 బ్లాక్ పంచాయత్ స్థానా లను గెలిచింది. కొత్తగా ఆవిర్భవించిన ఐఎస్ఎఫ్ పార్టీకి చెందిన నేత అబ్దుల్‌మాలిక్ మొల్లా మాట్లాడుతూ 82 ఐఎస్ఎఫ్ అభ్యర్థులు, 19 మంది సిపిఎం పంచాయతీ సభ్యుల అభ్యర్థుల నామినేషన్లు రద్దయ్యాయి. వారి పత్రాల్లో తప్పులుండటంవల్లనే రద్దయినట్లు తేలింది. ఇక భాంగర్ఒకటోప్రాంతంలోకూడా విపక్షాల అభ్య ర్థులే లేకుండాపోయారు. బాకల్ పంచాయత్, జిల్లా మండలి స్థానాలకు ఎవ్వరూ పోటీలోనే లేరు. దీనితో టిఎంసి మొత్తం 27 బ్లాక్‌పంచా యిత్, రెండు జిల్లా మండలిస్థానాలను పోటీలేకుం డానే సాధించింది. భాంగర్‌లోనే తొమ్మిది గ్రామ పంచాయతీలు, 223 పంచాయతీసభ్యుల స్థానా లున్నాయి. కేవలం రెండు మాత్రమే ఎన్నికలకు వెళితే 221 స్థానాలు టిఎంసికే పోటీలేకుండానే దక్కాయి. టిఎంసి పలుకుబడి, ప్రజల్లో ఉన్న ఆదరణ వల్లనే గెలుపుకోగలిగిందని టిఎంసి నేతలు చెపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగాచూస్తే 9.5శాతం స్థానాలు ఎలాంటిపోటీలేకుండానే గెలిచాయి. గత ఎన్నికల్లో 34శాతం స్థానాలు పోటీలేకుండా ఎన్నిక కాగలిగితే మెజార్టీస్థానాలు టిఎంసికే వెళ్లాయి. మొత్తంగాచూస్తే రెండులక్షల మందికిపైగా అభ్యర్థులు 73,887 స్థానాలకు పోటీలో ఉన్నారు. జులై 8వ తేదీ ఒక్కరోజే ఎన్నికలకునిర్వహించారు.5.67 కోట్ల మంది ఓటర్లు అభ్యర్థుల జాతకాలను నిర్దేశించనున్నారు. ఘర్షణలు ఎక్కువగా దక్షిణ 24 పరగణాల జిల్లా, ముర్షిదాబాద్,కూచ్‌బెహార్ ప్రాంతాల్లో భారీ ఎత్తున హింస చెలరేగింది. టిఎంసి వామపక్ష, బిజెపి అభ్యర్థులమధ్యనే పోటీ ఎక్కువ ఉండటంతో వ్యూహాత్మకంగా హింసాకాండ చెలరేగిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. భారీ ఎత్తున కేంద్ర బలగాలు మొహరించినా హింసాత్మకసం ఘటనలు మాత్రం యధేచ్ఛగా కొనసాగాయి. పంచాయతీ ఎన్నికల్లో మృతుల సంఖ్య 15కు చేరింది.

## 21మంది కొత్త కార్డినాల్స్‌ను ఎంపికచేసిన పోప్ ఫ్రాన్సిస్!



**వాటికన్‌సిటీ, జులై 9:** క్రైస్తవ మతపెద్ద పోప్‌ఫ్రా న్సిస్ కొత్తగా 21 మంది కార్డినల్స్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. వీరిలో జెరూసలెం, హాంకాంగ్ ప్రాంతాలకు చెందిన పీఠాధిపతులు కూడా ఉన్నారు. ఈ రెండుచోట్లకూడా కేథలి క్కులు అతితక్కువ సంఖ్యలోఉన్నారు. ఆయన అనంతరం ఎంపికయ్యే పోప్‌కోసం ఆయన తన వంతు మార్పు కార్యాచరణను అమలు చేస్తు న్నారు. వారంవారం ఆయనప్రజలకు ఇచ్చే దర్శనంలో భాగంగా సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో ఆయన మాటలాడారు. వచ్చే సెప్టెంబరు 30వ తేదీ కొత్తగా ఎంపికచేసిన దర్డినల్స్, కార్డినల్స్ ప్రమాణ స్వీకారణ వేడుక నిర్వహిస్తారని వెల్లడించారు. అర్జెంటీనానుంచి అర్చిబిషప్ లాప్లాటా, ఆర్చిబిషప్ విక్టర్‌మాన్యుయేల్ ఫెర్నాం డెజ్‌లు ఉన్నారు. కొత్త కార్డినల్స్‌గా వస్తున్న వారిలో హాంకాంగ్ బిషప్ స్టీఫెన్ సావుయాన్‌చౌ, వాటికన్ అత్యున్నత అధికారి మధ్యప్రాచ్యంలోనే కీలకంగా ఉన్న మానింగ్నార్ పీర్‌బాటిస్టా పిజ్జాబల్లాను ఎంపికచేసారు. జెరూసలెంలో ఆయన లాటిన్‌ప్రాంతంలోక్రైస్తవ మతపెద్దకు విధేయుడిగా ఉంటున్నారు. అంతేకాకుండా పోప్ తన ఆదివారం సందేశంలో ఇజ్రాయిల్, పాలస్తీనా పాలకులు నేరుగాచర్చలుజరుపుకుని పెరుగుతున్న హింసకు ముగింపు నిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. దశాబ్దాలుగా ఇప్పటికీ వాటికన్; చైనాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. కమ్యూనిస్టు ఆధ్వర్యంలోని దేశంలో తమకు బిషప్‌లను నియమించే అధికారాలు న్యాయనివైనా వాదిస్తోంది. అవసరమైతే పోప్‌కు విధేయులుగా ఉన్న ప్రచారకులను జైళ్లకు కూడా పంపిస్తోంది. వాటికన్‌సిటీలో కార్డినల్స్‌గా ఎంపి కయిన పెద్దలు మతాధిపతికి బోధన,పాలనా వ్యవహారాల్లో సలహానిస్తుంటారు. అలాగే తదుపరి మతాధిపతిని ఎన్నుకునేందుకు రహస్య సమాలోచనల కార్యాచరణ కూడా వీరు నిర్వహిస్తారు. ఇపుడు పోప్‌ఫ్రాన్సిస్ కొన్ని బ్యాచ్‌ల వారిగా తన పదేళ్ల పెద్దరికంలో అనేకమందిని కార్డినల్స్‌ను ప్రకటిం చారు. ప్రస్తుత పోప్ అనంతరం కానీ,లేదాఆయన రాజీనామా చేసిన తర్వాతకానీ వచ్చే అధిపతికే ఓటువేస్తారు. అలాగే తదుపరి మతాధిపతిసైతం వాటికన్ సాంప్రదాయాలు, గౌరవప్రపత్తులనే అనుసరిస్తారని పోప్ ప్రతినిధులు చెపుతున్నారు. ఇక చర్చి మెన్‌గా కేప్‌టౌన్, దక్షిణాఫ్రికా, జూబా, దక్షిణ సూడాన్‌లనుంచి ఉన్నారు. ఈ ఏడాదిలోనే పోప్ ఈ ప్రాంతాలతోపాటు పెనాంగ్, పోలండ్‌లోని లాడ్జ్ నగరాలను కూడా సందర్శించి వచ్చిన సంగతి తెలిసిందే. కొత్తగా వస్తున్న 21 మంది కార్డినల్స్‌లో 18 మంది 80ఏళ్ల వయ సుకంటే తక్కువ ఉన్నవారే. రహస్య కాంక్లేవ్‌లో జరిగే ఓటింగ్‌లో పాల్గొనేందుకు అర్హత పొందినవారే కార్డినల్స్‌గా వస్తున్నారు.




## మనీలాండరింగ్ చట్టం పరిధిలోనికి ఇక జీఎస్టీ!

### కేంద్రం కీలక నోటిఫికేషన్

**న్యూఢిల్లీ,జులై 9:** ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వ ర్యంలోని కేంద్ర ప్రభుత్వం మరో కీలక ఉత్త ర్వులకు సిద్ధం అవుతోంది. జీఎస్టీని మనీలాం డరింగ్ చట్టంపరిధిలోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన నోటిఫి కేషన్ కూడా జారీచేసింది. ఇపుడు జీఎస్టీ నెట్ వర్క్ మొత్తం మనీలాండరింగ్ నిరోధక చట్టం పరిధిలోకి వస్తుంది. ఈ నిర్ణయంతో జీఎస్టీ చెల్లిం పుల్లోని అక్రమాలు సహా ఇతర పన్ను ఎగవేతల బోగస్ ఇన్వాయిస్‌లు సృష్టించేవారిని కట్టడి చేయవచ్చు. అనుమానాస్పద లావాదేవీలపై అరికట్టే ఆస్కారం ఉంటుంది. పిఎంఎల్‌ఏలోని సెక్షన్ 66కింద పన్ను చెల్లింపుదారుల వివరాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌అధికారి నిఘా యూని ట్‌తోకల్సితంగా పంచుకోవాలనే నిబంధనలు ఉన్నాయి. ఇక ఇపుడు కేంద్రం విడుదలచేసిన నోటిఫికేషన్‌లోజీఎస్టీ చెల్లింపుదారులు అనుమా నాస్పదంగా విదేశీ లావాదేవీలు చేసారని నిర్ధా రణకు వస్తే ఐ.డి.ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ అధి కారులు ఈ సమాచారాన్ని జీఎస్‌టిఎన్‌కు చేర వేస్తారు. ఇంకా బోగస్ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్, బోగస్ ఇన్వాయిస్‌లు వంటి జీఎస్టీ మోసాలు, మనీలాండరింగ్ చట్టపరిధిలోనికి చేరుస్తున్నట్లు కేంద్రం వివరించింది. కేంద్రం కొంతకాలంగా పన్నులసేకరణ వచ్చే ఆదాయాన్ని విశ్లేషించి వరకూ పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇటీవలికాలంలో జీఎస్టీ రాయితీలను పొం దేందుకు పలువురు అనేక అవకతవకలకు పాల్పడుతున్నట్లు కేంద్ర పరోక్షపన్నులబోర్డు నిర్ధారించింది. అందువల్లనే ఇపుడు జీఎస్టీనెట్ వర్క్‌మొత్తం మనీలాండరింగ్ చట్టంపరిధిలోకి తీసుకువస్తున్నారు. దీనితో ఇక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పరిధిలో అవసరమైతే దాడులు చేయ వచ్చు. కేసులునమోదుచేసి విచారణచేసి నేరా లను నిర్ధారించే వీలు కూడా ఉంది.

## ఖలిస్థాన్, భారత్ మద్దతు ప్రదర్శనలతో అట్టుడికిన టొరాంటో


**టొరంటో,జులై 9:** కెనడా రాజధాని టొరంటోలో ఖలిస్థానీ మద్దతుదారులు ఆందోళన చేపట్టగా ఇందుకు ధీటుగా భారత జాతీయులు కూడా స్పం దించారు. భారత కాన్సులేట్ కార్యాలయం ఎదుట ఇరుపక్షాలు పోటాపోటీగా జెండాలను పట్టుకుని ప్రదర్శనకు దిగాయి. తొలుత ఖలి స్థానీలు ఇక్కడకు వచ్చి ఆందోళన చేపట్టగా భారత్ కు మద్దతుగా కూడాప్రదర్శనలు ప్రారంభించారు. జులై8వ తేదీ ఆందోళన చేపట్టాలని కొన్నిరో జులుగా ఖలిస్థాన్ మద్దతుదారులు ఆన్‌లైన్ ప్రచా



రం చేపట్టిన సంగడతి తెలిసిందే. ఈనేపథ్యంలో అమెరికాలోని వాషింగ్టన్ డిసిలో ఉన్న భారత దౌత్యకార్యాలయానికి భద్రతను పెంచారు. ఇక్క డకూడా ఖలిస్తాన్ మద్దతుదారులు ఆందోళన చేప ట్టే అవకాశం ఉందన్న సమాచారం అందడంతో భద్రతను భారీగాపెంచారు. ఇప్పటివరకూ ఎలాం టి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. భారత దౌత్యవేత్త తరుణ్‌జీత్‌సింగ్ సంధు ఎంబసీ వద్దపరిస్థితిని పర్యవేక్షించారు. జులై2వ తేదీ వేకుజామున ఖలిస్థాన్ మద్దతుదారులు శాన్ ఫ్రాన్సిస్కోలోని దౌత్యకార్యాలయానికి నిప్పంటిం చారు. స్థానిక అగ్నిమాపక విభాగం వేగంగా స్పందించి మంటల్ని ఆర్పేసారు. ఈఘటనలో దౌత్యసిబ్బందికి ఎలాంటి నష్టం జరగలేదని అది కారులు తెలిపారు. ఈ దాడిపై అమెరికా స్పం దించింది. దౌత్యకార్యాలయంపై విధ్వంసానికి పాల్పడటం దహనంచేయడానికిచేసిన యత్నాలను అమెరికా తీవ్రంగా ఖండించింది. దౌత్యకార్యాల యాలు, విదేశీ దౌత్యవేత్తలపై హింసాత్మక చర్య లకు దిగడంవంటి చర్యలను అమెరికాలో తీవ్ర స్థా యినేరాలుగాపరిగణిస్తామని అమెరికా విదేశాంగ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ అప్పట్లో ట్వీట్ చేసారు.

## విడిపోతున్న ఆఫ్రికా, కెన్యా సమీపంలో పగుళ్లు

### పరిశోధనలో శాస్త్రజ్ఞులు



**కేప్‌టౌన్, జులై9:** ప్రకృతి మానవాళిపై పగబ ట్టిపట్లుంది. ఇప్పటికే రకరకాల వైరస్‌లు, వర్షా లు, వరదలతో ఇబ్బందులు పడుతుంటే తాజాగా ఆఫ్రికాలోని భూమి చీలిక రోజు రోజుకి పెరుగు తుంది. ఆఫ్రికాలో ఏర్పడిన భారీ చీలిక వల్ల ఖండం రెండుగా చీలిక ఏర్పడిందని ఇది భూమి మీద ఆరో మహాసముద్రంగా మారుతుం దని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఆఫ్రికాలోని తాజా పరిస్థితి దిగ్భ్రాంతిరకంగా మారింది. ఆఫ్రికన్ ఖండంలోని ఆగ్నేయ భాగంలో ఏర్పడిన చీలిక 3 వేల కిలోమీటర్ల కంటే ఎక్కువగా అభివృద్ధి చెందింది. ఈ చీలిక ఏటా విస్తరిస్తోంది. శాస్త్ర వేత్తలు ఈ పగుళ్ల 20 మిలియన్ సంవత్సరాల క్రితం అబద్ధం అని నమ్మారు. అయితే దీని ప్రభావం గత కొన్ని దశాబ్దాల నుండి కనిపించడం ప్రారంభించింది. ఈ పగుళ్ల 2005లో ఇథియో పియా ఎడారిలో కనిపించడం ప్రారంభించాయి. దీని తరువాత ఏడాది ఏడాదికి భూమి చీలిక అంగుళం వెడల్పు మేర పెరుగుతూ వస్తుంది. అగ్నిపర్వత బూడిదతో నిండిన చీలిక ప్రస్తుత వేగంతో విస్తరిస్తుంది. ఎర్ర సముద్రం వంటి సముద్ర పరీవాహక ప్రాంతంగా మారుతుందో లేదో మాకు తెలియదు. కానీ ఇక్కడ చిన్న అట్లాం టిక్ మహాసముద్రం ఏర్పడు తుందని కాలిఫో ర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ కెన్ మెక్‌డొనాల్డ్ చెప్పారు. 2005లో ఈ చీలిక 55 కిలోమీటర్ల పొడవు ఉంది. ఇది ఇథియో పియా సమీపంలో కొత్త సముద్రం ఏర్పడనుందని సూచిస్తుంది. 2018లో కెన్యా సమీపంలో ఈ పగుళ్ల కనిపించాయి. భారీ వర్షాలు కురియడంతో ప్రజలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి పగుళ్ల రావచ్చని మెక్ డొనాల్డ్ చెప్పారు. ఈ పగుళ్ల అగ్నిపర్వత బూడి దతో నిండిపోయిందని, అయితే భారీ వర్షాల కార ణంగా పదార్థం కొట్టుకుపోయి పగుళ్లను బయటపెట్టిందని జియాలజిస్ట్ డేవిడ్ అడెడే అభిప్రాయపడ్డారు. ఇదంతా ఆకస్మాత్తుగా, వేగంగా జరిగిందని స్థానికులు చెబుతున్నారు. కొంతమంది వ్యక్తులు భూమిని కదిలించిన సంఘటనను స్పష్టంగా భావించారు. తూర్పు ఆఫ్రికన్ రిఫ్ట్ వ్యాలీలో రెండు టెక్టోనిక్ ప్లేట్లు నిరంతరం భూమి కింద కదులుతున్నందున ఇది జరుగుతుందని పరిశో ధకులు భావిస్తున్నారు. తూర్పున సోమాలిప్లేట్, పశ్చిమాన నుబియన్ ప్లేట్ ఒకదానికొకటి దూరంగా కదులుతున్నాయి. టెక్టోనిక్ ప్లేట్ల మధ్య పెరుగుతున్న దూరాన్ని మొదటిసారిగా 2004లో నెదర్లాండ్స్ యూనివ ర్సిటీ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులు గమనించారు. జియోలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ ప్రకారం ఇది బహుశా కెన్యా, ఇథియోపియో మధ్య భూమి అత్యంత వేడి ఏర్పడింది. దీని ప్రత్యక్ష ప్రభావం టెక్టోనిక్ ప్లేట్‌పై కూడా కనిపించింది. వర్జీనియా టెక్ తన అధ్యయనంలో ఈ సమాజం పరిశో ధనను ధృవీకరించింది. తూర్పు వైపున ఉన్న పగుళ్లకు సమీపంలో నివసించే ఇలుయిడ్, తన ఇంటి దగ్గర పగుళ్ల చూశానని చెప్పాడు. అందుకే ఇంటి నుంచి కావాల్సిన వస్తువులు తీసుకుని ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. పగుళ్లను గుర్తించిన ప్రదేశం చాలా రద్దీగా ఉండే ప్రాంతం. ఈ పగుళ్ల ప్రజల మన స్సులలో భయాన్ని కలిగించాయి. శాస్త్రవేత్తలు ఇప్పటికీ ఈ పగుళ్లకు గల కారణం అన్వేషించే పనిలో ఉన్నారు.




## నన్ను చంపాలని ప్లాన్ చేశారు

### మనీలాండరింగ్‌కేసులో శిక్ష అనుభవిస్తున్న సుఖేష్ చంద్రశేఖర్

**న్యూఢిల్లీ, జులై9:** మనీలాండరింగ్ కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న సుఖేష్ చంద్రశేఖర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేస్తూ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనాకు లేఖ రాశారు. ఈ లేఖలో తనకి జైలులో రక్షణ లేదని, తనని మరో జైలుకు బదలీ చేయాలని పేర్కొన్నారు. దీంతో సుఖేష్ లేఖ హాట్ టాపిక్‌గా మారింది. వివరాల ప్రకారం మండోలి జైలు నుంచి చంద్రశేఖర్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేఖ రాశారు. ఆ లేఖలో జులై 1న తన అడ్వకేట్ అనంత్‌మాలిక్‌కు బెదిరింపు కాల్ వచ్చిందని పేర్కొన్నారు. ఇక లేఖలో నా లేఖను అత్యవసర నోటీసుగా పరిగణించాలని లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరుతున్నా. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై నేను చేసిన ఫిర్యాదులను, స్టేట్‌మెంట్లను వెనక్కి తీసుకోవాలి, లేదంటే జైల్లో ఉన్న నన్ను ఆహారంలో విషంకలిపి చంపేస్తామని బెదిరిస్తు న్నారు. జైలునిర్వహణ ఢిల్లీ ప్రభుత్వ ఆధీనం లోనే ఉంది. కాల్ చేసిన వ్యక్తి కేజ్రీవాల్‌తో పాటు సత్యేంద్రజైన్ ఆమ్‌ఆద్మీపార్టీ పేరును ప్రస్తావిం చారు. జూన్ 23న మా తల్లికి కూడా ఇటువంటి బెదిరింపు కాల్ వచ్చింది. ఢిల్లీ మాజీ మంత్రి సత్యేంద్రజైన్ సతీమణి సైతం మా అమ్మకు ఫోన్ చేసింది. మండోలి జైలులో నాకు భద్రత లేదు. దయచేసి నన్ను ఢిల్లీ జైలు నుంచి వేరే జైలుకు బదిలీ చేయండి. ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ఆధీనంలో లేని మరోరాష్ట్రంలోని జైలుకు నన్ను పంపిం చండి అని వేడుకుంటున్నా అని లేఖలో పేర్కొ న్నాడు. ఈ లేఖ రాజకీయంగా పెనుదుమారం రేపుతోంది.

## కెటిఎం 390 బైక్ ఉంది, కానీ బయటకు తీయను: రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, జులై9:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల ఢిల్లీలోని పలు వీధుల్లో పర్య టించారు. ఇందులో భాగంగా కరోల్‌బాగ్‌లోని ఉన్న బైక్ మెకానిక్ షాపులను ఆయన సంద ర్శించారు. అలాగే అక్కడ పనిచేసే వర్కర్లతో మాట్లాడారు. అంతేకాక రాహుల్ ఆ వర్కర్లతో కలిసి కొన్ని బైక్‌లను సైతం రిపేర్ చేసేందుకు యత్నించారు. ఈ సందర్భంగా తన వద్ద ఉన్న బైక్‌ను ప్రస్తావించారు. అలాగే దాన్ని ఎందుకు బయటకు తీయడం లేదో వివరించారు. ప్రస్తుతన తన వద్ద కెటిఎం 390 బైక్ ఉందని చెప్పారు. కానీ దాన్ని వినియోగించడం లేదని తెలిపారు. ఎందుకంటే దాన్ని నడిపేందుకు తన భద్రతా సిబ్బంది అనుమతించరని పేర్కొన్నారు. మీకున్న సమస్యలను తెలుసు కునేందుకు ఇక్కడికి వచ్చానని వర్కర్లతో అన్నారు. అలాగే అక్కడున్న వర్కర్లు రాహుల్ గాంధీని పలు ప్రశ్నలు అడిగారు. ఎప్పుడు పెళ్లి చేసుకుంటారని అడగగా రాహుల్ మాత్రం స్పందించలేదు. అయితే ఇందుకు సంబం ధించిన వీడియోను రాహుల్ తన యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశారు.

## దళిత యువకుడితో చెప్పులు నాకించిన విద్యుత్ ఉద్యోగి

### నిందితుడిపై ఎస్సీ,ఎస్టీ చట్టం కేసు నమోదు

**లక్నో,జులై 9:** ఆధునికత సంతరించుకుంటున్న నాగరిక సమాజంలో కూడా అమానవీయ సంఘటనలకు పాల్పడుతూ తమ వక్రబుద్ధిని చాటుకుంటున్న ఘనుల ఉదంతాలు ఉత్తరభారతంలో విరివిగా చోటుచేసు కుంటున్నాయి. మొన్నటికి మొన్న మధ్యప్రదేశ్‌లో ఒక గిరిజ నుడిపై మూత్రంపోసి శాడిజం ప్రదర్శించిన సంఘటన వెలుగులోకి



రాగా తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఒక దళిత యువకుడిని విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఉద్యోగి ఒకరు తన చెప్పుల్ని నాకించాడు. అంతేకాకుండా ఆతడి చెప్పులు చేతితో పట్టుకుని గుంజీలు తీయాలని ఆదేశాలు జారీచేసాడు. ఉద్యోగి తేజ్‌పాల్‌సింగ్‌గా గుర్తించిన పోలీసులు ఆతనిపై కేసునమోదుచేసాడు. ఏంజరిగిందో తెలియదు కానీ దళిత యువకుడి చేత చెప్పులు నాకించడం అత్యంత అమానవీయ ఘటనగా సోషల్ మీడియాలో ఈసంఘటన వైరల్ అయింది. నిందితుడిపై ఎస్సీఎస్టీ అత్యాచారనిరోధకచట్టం కిందకేసులునమోదుచేసారు. నిందితుడిపేరు తేజ్‌పాల్‌సింగ్ కాగా బాధితుడిపేరు రాజేంద్ర అని తేలింది. గుంజీలు తీస్తున్నంతసేపూ ఆతడిని బూతులు తిడుతూనే ఉన్నాడు. చెప్పులు చూపిస్తూ చంపేస్తానంటూ బెదిరించడంకూడా విడియోవైరల్ అయింది. విద్యుత్‌శాఖలో లైన్‌మాన్‌గా విధులు నిర్వహిస్తున్న గిరిజన యువకు డిని అవమానించడంతోపాటు దూషించిన కారణంగా సింగ్‌పై ఎస్సీ చట్టం ప్రయోగించినట్లు పోలీసులు తెలిపారు.



## స్మార్ట్‌ఫోన్ కొంటే టమోటాలు ఫ్రీ!

### మధ్యప్రదేశ్‌లో ఓ షాప్ ఓనర్ ఇస్తున్న ఆఫర్

**భోపాల్, జులై 9:** ఇప్పుడు ఏ ఇద్దరు మాట్లాడుకున్నా టమాట ప్రస్తావన రావాల్సిందే. కిలో టమాట ధర ఏకంగా రూ.150 దాటేసింది. కొన్ని చోట్ల అయితే రూ.200కి చేరువవుతోంది. దీంతో ప్రజలు టమాట అంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. వంటల్లో టమాటాను తగ్గించేశారు. ఇదిలా ఉంటే ఓ వైపు టమాట ధర కంట తడిపెట్టిస్తుంటే అందుకు సంబంధించిన మీమ్స్ వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే టమాట ధరలను తన మార్కెటింగ్ స్ట్రాటజీగా మార్చుకున్నాడు ఓ మొబైల్ షాప్ ఓనర్, తన దుకాణంలో స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేస్తే 2 కిలోల టమాటాలు ఉచితంగా ఇస్తానని ఆఫర్ ప్రకటించాడు. ట్రెండింగ్‌లో ఉన్న టమాటను పబ్లిసిటీ కోసం వాడుకున్నాడు. వివరాల్లోకి వెళితే మధ్యప్రదేశ్‌లోని అశోక్‌నగర్‌లోని యువకుడు మొబైల్ షాప్‌ను నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలోనే పెరిగిన టమాట ధరలను తన షాప్ ప్రచారానికి వాడుకోవాలనుకున్నాడు. అనుకున్నదే తడవుగా తన దుకాణంలో స్మార్ట్‌ఫోన్ కొంటే 2 కిలోల టమాట ఫ్రీ అంటూ ఫ్లెక్సీలో వేశాడు. దీంతో స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకునే వారంతా అశోక్ దుకాణానికి క్యూ కడుతున్నారు. ఈ ప్రకటన తర్వాత తన షాపులో అమ్మకాలు పెరిగాయని చెప్పుకొచ్చాడు అశోక్.

## ఎన్డీయేలోకి చిరాగ్‌పాశ్వాన్ ఎల్జేపీ!



**పాట్నా,జులై 9:** లోక్‌సభకు వచ్చే ఏడాది ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా బిజెపి తమకు దూరం అయిన మిత్రపక్షాలను మళ్లీ అక్కున చేర్చుకుం టున్నది. మరోవైపు ప్రతికూలంగా మారి ముల్లుగా మారిన పార్టీలను నిట్టనిలువునా చీల్చి తమవైపునకు తిప్పుకుంటున్న బిజెపి ఇపుడు బీహార్‌లో నిన్నమొన్నటివరకూ మిత్రపక్షంగా వ్యవహరించిన లోక్‌జన శక్తిపార్టీని మళ్లీ తనవైపునకు తిప్పేసుకుంటోంది. ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు చిరాగ్‌పాశ్వాన్ ఎన్‌డిఎలోకి తిరిగి వెళ్లేందుకు ఆసక్తితో ఉన్నారు.రానున్న రోజుల్లో బిజెపినుంచి ఇందుకు సంబం ధించి ఒకప్రకటన వస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి హనుమం తుడిలాంటివాడినని చెప్పుకుంటున్న చిరాగ్ సత్వరమే మళ్లీ ఎన్డీయేలోనికి వస్తాడని బిజెపినేతలుసైతం ధీమా వ్యక్తంచేస్తున్నారు. చిరాగ్ దీనికితోడు తమ పార్టీ బిజెపి లేవనెత్తిన అంశాలన్నింటినీ సమర్థిస్తుందని కూడా చెపుతూ వచ్చారు. ఇక ఎన్డీయేలో చేరిక విషయమై చిరాగ్‌పాశ్వాన్ ఇప్పటికే ఉన్నత స్థాయి పార్టీ సమావేశం నిర్వహించి నేతలందరి అభిప్రాయాలను సేకరించాడు. ఈ సమావేశానికి ముందే బిజెపి సీనియర్‌నాయకుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ చిరాగ్‌పాశ్వాన్‌ను కలిసి చర్చలుజరిపారు. 40 నిమిషాలపాటు అత్యంత గోప్యంగా జరిగిన ఈ సమావేశం అనంతరం నేతలు ఎలాంటి ప్రకటనలు చేయలేదు. అయితే బిజెపి, ఎల్‌జెపిమధ్య ఉన్న మైత్రీ బంధాన్ని, విధేయతను మాత్రం స్పష్టంచేసిందని ఎల్జేపీ నేతలు పేర్కొం టున్నారు. గత ఎన్నికల్లో కూడా నితీష్‌కుమార్‌కు వ్యతిరేకంగా చిరాగ్ పాశ్వాన్ ప్రచారంచేసి ఎన్నికల్లో జెడియుకు మెజార్టీ స్థానాల్లో నష్టం కలుగచేసిన సంగతి తెలిసిందే. తక్కువస్థానాలు వచ్చినప్పటికీ నైతికధర్మం పాటిస్తూ అప్పట్లో బిజెపి నితీష్‌నే సిఎంగా ప్రకటించి మద్దతిచ్చింది. తదనంతర పరిణామాల్లో నితీష్‌కుమార్ ఆర్జెడితో కలిసిబిజెపితో తెగతెంపులుచేసుకుని మళ్లీ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఇదిలా ఉంటే ఇపుడు ఎన్డీయేలోకి లాగేందుకు నితీష్‌కు మార్‌వైపు కూడా బిజెపి దృష్టిసారించిందని సమాచారం. ఇందుకు సంబం ధించిన లోపాయికారీ చర్చలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని బిజెపి నేతలే బాహా టంగా చెపుతున్నారు. ఇపుడు అదేదారిలో బిజెపి విధేయుడిగా నడిచిన రామ్‌విలాస్‌పాశ్వాన్ తనయుడు చిరాగ్‌పాశ్వాన్‌కూడా తన మద్దతును బిజెపికే చెప్పేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

## గవర్నర్‌పై తమిళనాడు సిఎం తీవ్ర ఆరోపణలు!



**చెన్నై, జులై9:** తమిళనాడులో రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య వివాదం మరింత ముదిరింది. గవర్నర్ ఆర్ ఎన్ రవి రాష్ట్రంలో మత విద్వే షాలను రెచ్చగొడుతున్నారని, అందువల్ల రాష్ట్రంలో శాంతిభద్రతలకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉందని సిఎం స్టాలిన్ ఆరో పించారు. ఈ మేరకు గవర్నర్‌పై రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు ఫిర్యాదు చేస్తూ సిఎం లేఖ రాసి నట్లు ఆయన కార్యాలయం తెలిపింది. గతంలో కూడా గవర్నర్ తీరు గురిం చి సిఎం స్టాలిన్ రాసిన లేఖను రాష్ట్రపతికి డిఎంకె పార్టీ ఎంపిల బృందం అందించింది. గవర్నర్ ఆర్‌ఎన్ రవి రాజ్యాంగంలోని ఆర్టికల్ 159 ప్రకారం ప్రమాణం చేసి, పదవి చేపట్టిన తర్వాత దాన్ని ఉల్లంఘించారు. రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. ఆయన చర్యల కారణంగా తమిళ నాడులో శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉంది అని సిఎం లేఖలో ఆరోపించారు. మంత్రి సెంథిల్ బాలాజీని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేసి తిరిగి ఆ నిర్ణయంపై వెనక్కి తగ్గడం ద్వారా గవర్నర్ తన రాజకీయ వైఖరిని ప్రదర్శించారని సిఎం స్టాలిన్ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు గత ఎఐఎడిఎంకె ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతికి సంబంధించి ఆ పార్టీ నాయకులపై విచారణ విషయంలో గవర్నర్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత కొంతకాలంగా గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు ఆయన ఈ పదవికి అర్హుడు కాదనే విషయాన్ని స్పష్టం చేస్తోందని సిఎం స్టాలిన్‌లేఖలో పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని పదవిలో కొనసాగించడం ఏ మాత్రం సముచితం కాదని, ఆయన్ను పదవి నుంచి తొలగించాలా? వద్దా? అని నిర్ణయాధికారం రాష్ట్రపతికే విడిచిపెడుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. అయితే గవర్నర్ నిర్ణయాన్ని బిజెపియేతర పార్టీలు ఖండించాయి. అంతకుముందు రాష్ట్ర శాసనసభలో తమిళనాడు, ద్రవిడ మోడల్ వంటి పదాలు, ద్రవిడ నాయకుల పేర్లను వదిలేసి గవర్నర్ ప్రసంగించడం వివాదాస్పదమైంది. ఆయన తీరుపై అధికార డిఎంకె కూటమి పార్టీలు భగ్గుమన్నాయి. ఆయన్ను రీకాల్ చేయాలని డిమాండ్ చేశాయి.

## మహారాష్ట్ర రాజకీయాలపై బిజెపి ప్రత్యేక దృష్టి !

### 48 స్థానాల కోసమేనా?

**న్యూఢిల్లీ, జులై9:** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిజెపి గెలుపే లక్ష్యంగా పక్కా వ్యూహంతో ముందుకు వెళుతోంది. మహారాష్ట్రలో అన్ని స్థానాలు గెలుచుకునేందుకు సానుకూల పార్టీలు నేతలతో బిజెపి చర్చలు జరుపుతోంది. ప్రస్తుత మహారాష్ట్ర రాజకీయ పరిణామాలు ఇది నిజమనే చెబుతున్నాయి. అందులో భాగంగానే ఎన్డీయే కూటమి సమావే శానికి కలిసివచ్చే పార్టీలు, నేతలను ఎన్డీయ కూటమి సమావేశాలకు ఆహ్వా నిస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలో ఇప్పటికే బిజెపితో చేతులు కలిపిన అజిత్‌పవార్ ఎన్సీపి గ్రూప్, షిండే టీమ్ జులై 18న జరిగే ఎన్డీఎ సమా వేశానికి హాజరయ్యే అవకాశంఉన్నట్లు సమాచారం. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహా రాష్ట్రలో మొత్తం లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే ఒబిసి నేత జనతాదళ్ నాయకుడు ఓంప్రకాశ్ రాజ్‌భర్, భారతీయ సమాజ్ పార్టీ నుంచి సుహేల్‌దేవ్, మత్స్యకారవర్గం నుంచి వికాష్ షీల్ ఇన్సాన్ పార్టీ నేత ముఖేష్ సాహ్నీని ఎన్డీఎ సమావేశానికి ఆహ్వానించాలని బిజెపి నిర్ణయిం చింది. ఎన్డీయే సమావేశానికి హాజరవుతున్న అజిత్ పవార్ ఎన్సీపి కూట మి నుంచి ప్రఫుల్ పటేల్‌కు రాజ్యసభ సీటు కేటాయించే అవకాశం ఉంది. పార్టీ నుంచి విడిపోయేముందు ప్రఫుల్ పటేల్‌ను శరద్‌పవార్ కుమార్తె సుప్రియా సూలే ఎన్సీపి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించింది. మరోవైపు అధికార శివసేన పార్టీ కూడా ఎన్డీయే సమావేశంలో పాల్గొననుంది. మహారాష్ట్రలోని అన్ని లోక్‌సభ స్థానాలను గెలిచేందుకు బిజెపి నేతృత్వం లోని ఎన్డీయే కూటమి బలోపేతానికి గట్టి పునాది వేస్తున్నట్లు అనిపిస్తోంది.

## అగ్నిపథ్ స్కీమ్‌లో కీలక మార్పులు

### అగ్నివీరులకు గుడ్‌న్యూస్




**న్యూఢిల్లీ, జులై9:** కేంద్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోని త్రివిధ దళాల్లో అగ్నిపథ్ స్కీమ్‌ను తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ పథకం కింద త్రివిధ దళాల్లో ఎంపికైన వారిని అగ్నివీరులు అని పిలుస్తు న్నారు. అయితే అగ్నిపథ్ పథకంపై కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో అగ్నివీరులకు శుభవార్త అందించింది. వివరాల ప్రకారం అగ్నిపథ్ పథకంలో మార్పులు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమా చారం. అగ్నివీరుల కాలపరిమితి, వయస్సును పెంచే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం ఈ పథకం కింద ఎంపిక చేసిన యువతలో 25 శాతం మందినే నాలుగేళ్ల తర్వాత ఆర్మీలో రెగ్యులర్ క్యాడర్‌లోకి తీసుకోనున్నారు. అయితే దీనిని 25 నుంచి 50శాతంకు పెంచాలనే కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అలాగే, సాంకేతిక నేపథ్యం ఉన్న యువకులను చేర్చుకోవడం, గరిష్ట వయోపరిమితిని 21నుంచి 23సంవత్సరాలకు పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. భవిష్యత్‌లో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా జూన్ 2022లో ప్రారంభించబడిన అగ్నిపథ్ స్కీమ్ కింద 17.5, 21 సంవత్సరాల మధ్య వయసు గల అభ్యర్థులను అగ్నివీర్ పోస్టుల కోసం పరిశీలిస్తున్నారు. అయితే సాంకేతిక నేపథ్యం ఉన్న అభ్యర్థుల విషయంలో గరిష్ట రిక్రూట్‌మెంట్ వయసు 21 ఏళ్లలోపు పరిమితిని సడలించే అవకాశాలు ఉన్నాయని బలగాలు అభిప్రాయపడుతున్నాయి. గరిష్ట వయోపరిమితిని సవరించడం, దానిని 23 సంవత్సరాలకు పెంచడంపై చర్చ జరుగుతోంది. మరోవైపు 2026 నాటికి దాదాపు 1.75 లక్షల మంది యువకులు అగ్నిపథ్ పథకం కింద చేరనున్నారనే అంచనాలు ఉన్నాయి. కాగా, ప్రతి యేడాది దాదాపు 60 వేల మంది సైనికులు పదవీ విరమణ చేయడం గమనార్హం. ఈ క్రమంలోనే మూడు సర్వీసుల్లో సైనికుల కొరత తీవ్రంగా ఉంది. కేవలం ఇండియన్ ఆర్మీలోనే 1.18 లక్షల మంది కావాల్సి ఉంది.

# గోదావరి జిల్లాలపై పవన్ దృష్టి: జనసేన వ్యూహం ఇదేనా?

**తాడేపల్లిగూడెం,జూలై9,ప్రభాతవార్త:** గోదావరి జిల్లాలపై పవన్ కళ్యాణ్ దృష్టి కేంద్రీకరించినట్లు తెలుస్తోంది. జిల్లాల పునర్విభజన అనంతరం ప్రస్తుతం ఐదు జిల్లాలుగా ఏర్పడిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో మొత్తం 34 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. సామాజికంగా కాపు జనాభా ఎక్కువగా ఉన్న జిల్లాలు ఇవి. జనసేన పార్టీకి కాపు సామాజికవర్గం అండగా ఉంటుంది, లేదో తెలియదు గాని ఆ పార్టీ మాత్రం ఈ జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించినట్లు రాజకీయ వర్గాలు, పరిశీలకులు భావిస్తున్నారు. ఎందుకంటే పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర ఈ జిల్లాల నుండే ప్రారంభించారు. మొదటి విడత యాత్ర ముగించుకుని వారం రోజులు తిరగకుండానే రెండో విడత యాత్రకు వస్తుండడం చర్చనీయాంశంగా మారింది. గత ఎన్నికల్లో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుండి పోటీ చేసిన పవన్ కళ్యాణ్ ఓటమి చవిచూసారు. తూర్పుగోదావరి జిల్లా నుంచి ఒక్క రాజోలు నియోజకవర్గం మాత్రం జనసేన ఖాతాలో పడింది. ఆ తర్వాత ఆ ఒక్క ఎమ్మెల్యే కూడా జారిపోయారు. తొలి విడత యాత్ర అన్నవరం నుంచి భీమవరం వరకు సాగింది. రెండో విడత యాత్ర ఈ నెల 9వ తేదీ ఆదివారం ఏలూరు జిల్లా కేంద్రమైన ఏలూరు నుంచి ప్రారంభమైంది. 9,10,11 తేదీలలో మూడు రోజులు పాటు ఏలూరు లోనే మకాం చేసి 11వ తేదీ సాయంత్రానికి తాడేపల్లిగూడెం చేరుకుంటారు. పెంటపాడు మండలం అలంపురంలో గల జయ



గార్డెన్స్‌లో మకాం చేస్తారు. 12వ తేదీ సాయంత్రం తాడేపల్లిగూడెంలో బహిరంగ సభ ఉంటుంది. తొలి విడత యాత్రలో పవన్ కళ్యాణ్ ప్రసంగం వివాదాస్పదంగా మారింది. ఎందుకంటే కాకినాడలో రోడ్డు మీదకు లాగి గుద్దబాడదీస్తే తప్పుకుంటూ తీసుకువెళతాం అని చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే రేపాయి. రాజకీయాల్లో పవన్ కు పరిపక్వత లేదనడానికి ఈ మాటలే నిదర్శనమనే అభి ప్రాయం సర్వత్రా వ్యక్తమయింది. అలాగే ఒకోసారి ఒకో రకంగా మాట్లాడుతూ స్థిరత్వం లేకపోవడం కూడా విమర్శలకు దారి తీసింది. ఒకోసారి అధికారంలోకి వస్తామనడం...ఇంకోసారి మనమెక్కడ అధికారంలోకి వస్తాం...మనకంత సీన్ లేదనడం...తెలుగుదేశాన్ని గెలిపించి చంద్రబాబు ముఖ్యమంత్రిని చేద్దామనడం ఇలాంటి మాటలు పవన్‌లోని అస్థిరత్వాన్ని తేటతెల్లం చేసాయంటున్నారు.

అంతేకాకుండా ఇప్పటికీ జనసేన కోసం... తనకోసం... మాట్లాడకుండా ఎంతసేపు తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావాలనడం వంటి మాట లు ముఖ్యంగా కాపు సామాజికవర్గానికి రుచించడం లేదని చెప్తారు. అలాగే 2014 లో తెలుగుదేశం గెలిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడు చంద్రబాబు కాపు రిజర్వేషన్లు హామీ ఇచ్చారు. ఆ హామీని అమలు చేయమని కోరుతూ 2017 లో ముద్రగడ పద్మనాభం ఉద్యమం చేసారు. ఆ ఉద్యమాన్ని చంద్రబాబు అణగద్రొక్కడమే కాకుండా ముద్రగడ కుటుంబీకులను చిత్ర హింసలకు గురి చేసారు. అలాగే రైలు దహనం కేసులో కాపు ఉద్యమ నాయకులపై కేసులు బనాయించారు. ఆ తర్వాత 2019 లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆ కేసులను ఎత్తివేసారు. రైల్వే కోర్టు కూడా ఈ కేసును కొట్టివేసింది. అలాగే ఇప్పటికీ కాపు సామాజికవర్గం ఆరాధించే వంగవీటి రంగా హత్యకు చంద్రబాబు కారకుడని స్వయంగా చేగొండి హరిరామ జోగయ్య రచించిన పుస్తకంలో రాసారు. కాపు సామాజి వర్గానికి చెందిన పవన్ కళ్యాణ్ కాపు సామాజిక వర్గం ఓట్లు ఆశిస్తూ ఈ విధంగా కాపులకు ద్రోహం చేసిన తెలుగుదేశానికి, చంద్రబాబుకు వత్తాసుపలకడం కాపు సామాజిక వర్గం జీర్ణించుకోలేకపోతోంది. పవన్ కళ్యాణ్ తొలి విడత యాత్రలో కాపు సామాజిక వర్గానికి తెలుగుదేశం, చంద్రబాబు చేసిన ద్రోహం పై మాట్లాడతారని, ఖండిస్తారని ఆ సామాజిక వర్గం ఆశించింది. కాని అటువంటిది కనిపించకపోగా మళ్లీ రెండో విడత యాత్ర చేపట్టారు. ఈసారైనా ఆ దిశగా పవన్ ప్రసంగం ఉంటుందా? లేదా? అని కాపు సామాజిక వర్గం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పవన్ వైఖరిలో మార్పు లేకపోతే వారాహి విజయ యాత్ర జనసేన కు రాజకీయంగా ఎంతవరకు కలిసొస్తుందనేది ప్రశ్నార్థకమే అంటున్నారు.



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న ఎంపి మిథున్ రెడ్డి

## ముద్రగడ వైఎస్సార్సీలోకి వస్తానంటే ఆహ్వానిస్తాం

### మీడియాతో మిథున్ రెడ్డి ఇష్టాగోష్టి

**కాకినాడ సిటీ , జూలై 9 ప్రభాతవార్త:** ప్రజల సంపూర్ణ మద్దతు కల్గిన ప్రభుత్వం, తమదేనని, వైసిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోరుకుంటుందని, వైసిపి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ ఎంపి మిథున్‌రెడ్డి అన్నారు. స్థానిక ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఇంచార్జిలతో కలిసి ఆదివారం పాత్రికేయులతో ఇష్టాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు మిథున్‌రెడ్డి సమాధానమిచ్చారు. పవన్ కళ్యాణ్ సిటీ ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలకు సమాధానంగా మిథున్‌రెడ్డి మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ప్రసంగాలు 2014 నుండి ఒకే రకంగా సాగుతున్నాయన్నారు. 2019లో వైఎస్ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రి కానివ్వనని ప్రగల్భాలు పలికారని ఏమి జరిగిందో ప్రజలకు తెలుసునన్నారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం వైసిపిలోకి వస్తానంటే తప్పక ఆహ్వానిస్తామని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. రాష్ట్రం డ్రగ్స్ హబ్‌గా మారిందనే వార్తలపై స్పందిస్తూ డ్రగ్స్ మన రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా 30కోట్ల మంది డ్రగ్స్‌కు అడిక్ట్ అయ్యారన్నారు. పోలీసింగ్ ఎక్కువగా జరగడం వలనే మన రాష్ట్రంలో గంజాయి కేసులు ఎక్కువగా కనబడుతున్నాయన్నారు. రాజోలోయోజకవర్గంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కన్నబాబుకు మంత్రిపదవి దక్కే అవకాశం ఉందని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. కాకినాడలో సహకార బ్యాంకులు దివాళా తీయించి బ్యాంకుల ముసుగులో వైసిపి నాయకులే ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని అనే విమర్శలపై మీ సమాధానం ఏమిటి అనే ప్రశ్నకు నాకు దానిపై అవగాహన లేదని మిథున్ రెడ్డి అన్నారు. ద్వారంపూడిపై మాత్రమే పవన్ కళ్యాణ్ పలు ఆరోపణలు ఎందుకు చేశారు అనే ప్రశ్నకు పలు ఎమ్మెల్యేలపై మాట్లాడితే ప్రజలు తిరగబడతారని ఆలోచించి పవన్ కళ్యాణ్ ద్వారంపూడిపై అలా ఆరోపణలు చేసున్నట్లు తెలిపారు. పవన్‌కళ్యాణ్‌కు అవగాహన లేదన్నారు. టిడిపి స్క్రిప్ట్‌నే పవన్ కళ్యాణ్ చదువుతున్నారన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు ఇస్తారా అనే ప్రశ్నకు పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళే ప్రజల్లో పలుకుబడి పెంచుకున్న వారికే ఎమ్మెల్యే టిక్కెట్లు అని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రస్తుతం గడప గడపకూ కార్యక్రమం చేస్తున్న వారే తమ అభ్యర్థులన్నారు. తుది నిర్ణయం వైఎస్ జగన్మోహనరెడ్డి దేనని అన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు బహిరంగ సభ, క్రిమినల్ కేసుకు సంబంధించి విలేఖర్లు అడిగిన ప్రశ్నకు ఆయనను పార్టీ సస్పెండ్ చేసిందన్నారు. రాజకీయాల్లో ఇటువంటి టివి సాధారణమే అంటూ సమాధానం దాటవేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, కురసాల కన్నబాబు, పెండెం దొరబాబు, పర్వత పూర్ణ చంద్రప్రసాద్, జక్కంపూడి రాజా, ఎంపి వంగా గీతా విశ్వనాథ్, పెద్దాపురం ఇంచార్జి దవులూరి దొరబాబు, జిల్లాపరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ పాల్గొన్నారు.

# పిల్లల్లో మూగ,చెవిటి సమస్యల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

## డెఫ్‌ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు ద్వారా కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు: సీఎం జగన్

**విజయవాడ.జూలై9ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పసితనం నుంచే చెవిటి,మూగ సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది,వారికి అవసరమైన వైద్యం,శస్త్రచికిత్సను పూర్తి ఉచితంగా అందిస్తోంది. డెఫ్‌ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు ద్వారా చర్యలు చెవిటి సమస్యలున్న పిల్లలకు ఖర్చంత ప్రభుత్వమే భరించి కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు చేయిస్తోంది.రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వినికిడి,మూగ సమస్యలున్న పలువురు చిన్నారులునా న్నరు,ఆర్ధిక కారణాలు ఇతర సమస్యల కారణంగా వారికి శస్త్ర చికిత్సలు చేయించలేని స్థితిలో తల్లిద ండ్రులున్నారన్నారు.శైశవదశలోనే పిల్లల్లో లోపాలను గుర్తించాల్సిన అవసరం ఉందనే సీఎం జగన్ అధికారులకు తెలిపారు..కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు పురోగతిపై సీఎం జగన్ అధికారుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికను తీసుకుంటునా న్నరు.కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు గురించి సమాచార,ప్రజా సంబంధాల శాఖ అందజేసిన వివరాలను అనుసరించి పాఠశాలల విద్యార్థులకు శబ్దగ్రహణం పరీక్షలపై సీఎం జగన్ అధికారులకు పలు మార్గదర్శకాలు చేసారు.కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు తొలిసారి ప్రారంభించిన ఆ ంధ్రప్రదేశ్‌కు దక్కుతుందన్నారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను మరింత ఆధునీకంగా నిర్వహించడంపై సమావేశంలో చరిరారు.ఎంఆర్ఐ కంపాటబిలిటీతో ఆధునిక పరిజ్ఞానం సహాయంతో ఆపరేషన్లు చేయండంపైన ఈ సీఎం జగన్ అధికారులకు సూచనలు ఇచ్చారు.స్క్రీనింగ్‌లో గుర్తించిన వారికి పూర్తి స్థాయి వైద్యం,ఆపరేషన్లు



చేయడంపై సమగ్ర కార్యచరణ ఉండాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అప్పుడే పుట్టిన శిశువులతో పాటు,చిన్నారులకు,స్కూలు విద్యార్ధులకు స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు.వీటికి అవసరమైన పరికరాలు,వాటి నిర్వహణా విధానం, వినికిడి,మూగలాంటి లోపాలు గుర్తించిన వారికి కంటి వెలుగు తరహాలోనే సర్జరీలు చేయించాలని ఆదేశాలు జారీ చేసారు.సర్జరీలు చేయాల్సిన అవసరంలేని వారికి అందించాల్సిన పరికరాలపైనా ఆలోచన చేసి,వీటన్నింటిపై సమగ్ర కార్యచరణను తయారు చేయాలని ఆదేశించారు.ఆస్పత్రుల్లో అప్పుడే పుట్టిన శిశువులకు.,విలేజ్‌క్లినిక్కుల్లో చినా న్నరులకు కంటి వెలుగు తరహాల్లో, పాఠశాలల్లో చిన్నారులకు,వినికిడి సమస్య ఉందా ?.లేదా? అన్న దిశలో పరీక్షలు నిర్వహించడంలో చర్యలు తీసుకోవాలన్నారు.శిశువులకు మొదటి నెల,మూడవ నెల,ఆరవ నెల్లో పరీక్షలు చేయించాల్సి ఉంటుందని సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. పరీక్షలు చేసిన తరువాత లోపాలు లేకపోతే ఆ పిల్లలను సర్టిపై చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.చెవిటి,మూగ లోపాలను ముందుగానే గుర్తించడానికి నిర్వహించే పరీక్షలపై సమగ్ర ప్రణాళిక తయారుచేయాలని ఆదేశించారు.

కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేసే పరిస్థి తి ప్రభుత్వాస్పత్రుల్లో ఉండాలన్నారు.ప్రతి బోధనాసుపత్రిలో అలాంటి సర్జరీలు చేసే సదుపాయాలు ఉండాలని సూచించారు.అవ్వాతాతలు కుడా వినికిడి సమస్యతో బాధపడుతున్నరని,వారికి కుడా పరికరాలు అందించే విధంగా కార చ్చరణను చేపట్టాలన్నారు.ప్రతి దశలో కుడా ఎస్ఓపీలను తయారు చేయాలని ఆదేశించారుపిల్లల్లో నేత్రసమస య్ పరిష్కారానికి కంటి వెలుగు పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.అదే తరహాలో కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు చేయాలని అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు,ఇప్పటికే ఈ శస్త్రచికిత్సలను ప్రభుత్వం పలువురు చెవిటి, మూగ సమస్య వున్న పిల్లలకు చేయించింది.ఆంధ్రప్రదేశ్‌ని వైకల్య రహిత రాష్ట్రంగా రూపొందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలను చేపట్టింది ఆ దిశలో సీఎం జగన్ పూర్తి దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నారు..చెవుడుతో సహా ఇతర సమస్యలున్న వారికి అవసరమైన వైద్యచర్యలు అందాలని సూచించారు.వినికిడిలోపాలను ముందుగా గుర్తించి వారికి వీలైనంత త్వరగా ఆపరేషన్లు చేయించాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి జగన్ ఆలోచనలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ తన ప్రణాళికను అమలులోకి తీసుకుని వస్తుంది.గ్రామీణ ప్రాంతాల్లో సుఖ:ప్రసవాలు జరిగేందుకు వీలుగా గర్భిణీ స్త్రీలు ప్రసవిస్తే ఆరోగ య్ ఆసరా పరిధిలో ఇప్పటికే ప్రభుత్వం తల్లికి రూ.అయిదువేలు,సిజేరియన్ అయితే రూ.మూడువేలు ఇవ్వాలని నిర్ణయించింది.గ్రామీణ ప్రాంతాల్లో 11వేల వరకు విలేజీ క్లినిక్కులకు శాశ్వత భవనాలను రూ.నాలుగువేల కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు,సుమారు 200ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు భవన సదుపాయాలతో పాటు,ఆధునీక వైద్యసేవలను కొత్తగా అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తుంది. ఈ కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని సీఎం జగన్ అన్నారు..ముఖ్యంగా వీటిలో అత య్ధిక భాగం కొత్తగా ఏర్పాటవుతవుతున్నందున అత్యంత శ్రద్ధ వహించాలన్నారు..పట్టణ ప్రాంతాల్లోను ప్రజలకు వైద య్సేవలు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 560 పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది.

## అమరావతి రాజధానికి అనువైన ప్రాంతం కాదు

### బాపట్ల ఎంపీ నందిగం సురేష్



**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధానికి ఏ మాత్రం అను వైన ప్రాంతంకాదని బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు(ఎంపీ) నందిగం సురేష్ వ్యాఖ్యానించారు.ఈ విషయం వాస్తవం కాబట్టే అమరావతి రాజధాని ప్రాంతంలో అన్ని తాత్కాలిక నిర్మాణాలే చేసారన్నారు.అక్కడ చంద్రబాబు అయిదేళ్ళ ప్రభుత్వ పాలనా కాలంలో రియల్ ఎస్టేట్ తప్ప ఏమైనా జరిగిందా? అని నందిగం సురేష్ ప్రశ్నించారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికి అమరావతిలో ఎదో జరిగిపోయిందనే అబద్దాలను ప్రచారం చేసేందుకు చంద్రబాబు,ఆయన అనుచరణ గణం ప్రయత్నిస్తోందన్నారు.అమరావతిలో పచ్చటి పొలాలను నాశనం చేయవద్దని అప్పట్లో రైతులు వేడుకున్నారన్నారు.వారిని వేదింపులకు గురిచేసి మరి, భూములు బలవంతంగా లాక్కుని రాజధాని ఏర్పాటు చేసారు. దుర్మార్గమైన ఆలోచనతోనే చంద్రబాబు రాజధాని ఏర్పాటు చేసారన్నారు.అమరావతిలో జరిగేది పెయిడ్ ఆర్టిస్టుల ఉద్యమన్నారు. ప్రజలంతా వ్యతిరేకించారు కాబట్టే తాత్కాలిక సచివాలయం కట్టా టదన్నారు.అమరావతి విషయంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు చంద్రబాబు కోసం నోటికి వచి చ్చనట్లు మాట్లాడుతున్నారన్నారు. ఆయన దళితులు కసం మాట్లా ాడాలన్నారు,చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చేది వెన్నుపోటు పథకం గుర్తుకు వస్తోందన్నారు. చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ పాలేరు మాదిరిగా పనిచేస్తున్నారన్నారు.టీవీల్లో బ్రేకింగ్ న్యూస్ కోసమే నక్కా ఆనంద్‌బాబు మాట్లాడాడన్నారు.తాము చంద్రబాబును వ్యక్తిగతంగా మాట్లాడగలమన్నారు.అయితే తమకు విజ్ఞత ఉందన్నారు.చంద్రబాబు ముందు పెడతానన్న రాజధానికి పెట్టిన అమరావతికి అసలు సంబంధమే లేదన్నారు.అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ఆఫీసులు తప్ప మరొకటి కనిపిస్తున్నాయా? రాజధాని పేరుతో పచ్చని పొలాలను చంద్రబాబు నాశనం చేసాడన్నారు.భూదాహం ఉన్న వారంతా కలిసి ఏర్పాటు చేసుకున్నదే రాజధానన్నారు.రియల్ ఎస్టేట్ కోసం మొదలు పెట్టిందే అమరావతి ఉద్యమన్నారు.అమరావతి ఉద్యమం పేరుతో రూ.కోట్లు దండుకున్నారన్నారు. రైతులను నాశనం చేసింది చంద్రబాబేనన్నారు.

# టిడిపి పాలనలో బిసిలకు అత్యంత పెద్దపీట వేశాం!

## బిసి సామాజిక వర్గం ప్రతినిధులతో నారా లోకేష్

**కావలి(నెల్లూరు), జులై 9 ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో బిసిలకు అత్యంత పెద్దపీట వేశామని అయితే పాలిచ్చే ఆవును వద్దనుకొని తన్నే దున్నపోతును బిసిలు తెచ్చుకున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బోగోలు మండలం బంగారుపాళెం నారా లోకేష్ క్యాంప్ శిబిరంలో ఆదివారం బిసి సామాజికవర్గ ప్రతినిధులతో ముఖాముః సమావేశాన్ని ఏర్పాటు చేశారు.టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఆయన సతీమణి బీద జ్యోతిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నారా లోకేష్‌కు బిసి సామాజిక వర్గం నేతలు జగన్ పాలనలో పడుతున్న కష్టాలను మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బిసిలకు నిజమైన స్వాతంత్ర్యం కల్పించింది తెలుగుదేశం పాలన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత టిడిపిదేనన్నారు. ఆదరణ పథకం ప్రవేశపెట్టింది కూడా టిడిపినేనన్నారు. బిసి సబ్‌ప్లాన్, కార్పొరేషన్ ద్వారా బిసిలకు రుణాలు ఇవ్వడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా బిసిలను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశ ప్రభుత్వమని గుర్తు చేశారు. టిడిపి పాలనలో కీలక పోస్టులన్ని బిసిలకే కట్టబెట్టి అండగా నిలిచామన్నారు. అయితే పాలిచ్చే ఆవును వద్దనుకొని తన్నే దున్నపోతు'ను తెచ్చుకున్నారని బిసి నేతలకు గుర్తు చేశారు.

**జగన్ ప్రభుత్వం బిసిలపై పెట్రోలు పోసి తగల బెడుతోంది:** జగన్ ప్రభుత్వం బిసిలపై పెట్రోలు పోసి తగలబెడుతోందని నారా లోకేష్ దుయ్యబట్టారు. 15 సంవత్సరాల వయసు కల్గిన అమర్‌నాథ్‌గౌడ్‌ని చితకకొట్టి పెట్రోలు పోసి వైసిపి నేతలు తగలబెట్టారన్నారు. అంతేకాకుండా బిసి కుర్రోడిని చంపేసి లక్ష రూపాయల రేటు జగన్ కట్టాడన్నారు. అమర్‌నాథ్‌గౌడ్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచిందన్నారు. ఈ కుటుంబాన్ని పరామర్శించడానికి జగన్‌కు మనసు రాలేదన్నారు. ఆయనకు బిసిలంటే అత్యంత చిన్నచూపు అన్నారు. స్థానిక సంస్థలలో పది శాతం రిజర్వేషన్లు కట్ చేసి 16 వేల 500 మంది బిసిలను పదవులకు దూరం



బిసి సమావేశంలో మాట్లాడుతున్న బీద రవిచంద్ర

చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. బిసిలపై దాడులు పెరిగిపోయాయన్నారు. అక్రమకేసులు పెట్టి వేధిస్తున్నాం న్నారు. బిసి కార్పొరేషన్ నిర్వీర్యం చేశారన్నారు. రానున్న టిడిపి పాలనలో బిసిల రక్షణ కోసం ప్రత్యేక బిసి రక్షణ చట్టం తీసుకొస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. అంతే కాకుండా న్యాయపోరాటానికయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు.బిసి సంక్షేమ శాఖ మంత్రిని చూస్తే జాలేస్తుందన్నారు.సిబ్బందికిజీతాలు ఇవ్వలేక మంత్రి కార్యాలయానికి సిబ్బంది తాళం వేశారని ఎద్దేవ చేశారు.

**జగన్ పాలనలో ఆక్వా రంగం తీవ్ర సంక్షోభం:** జగన్ పాలనలో ఆక్వా రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. ఆక్వా రైతుల కష్టాలు తనకు తెలుసునన్నారు. ఎకరం కంటే తక్కువ వున్న చెరువుకు 25 వేల రూపాయల బిల్లు వచ్చిందన్నారు. టిడిపి హయాంలో కేవలం 5 వేలు బిల్లు మాత్రమే వచ్చేదని తనను కలిసిన ఆక్వా రైతులు చెప్పారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆక్వా రంగానికి సబ్సిడీతో విద్యుత్‌ను తక్కువ ధరకు అందిస్తామన్నారు. దామాషా ప్రకారం నిధులు కేటాయించి కార్పొరేషన్లు బలోపేతం చేస్తామన్నారు. ఉపకులాల వారీగా నిధులు కేటాయిస్తామన్నారు. ఎన్నికల ముందు అందరికి ఉచితంగా ఇళ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ మోసం చేశాడన్నారు. ఇప్పుడు ఇళ్లు కట్టకపోతే పట్టాలు వెనక్కి తీసుకుంటున్నారన్నారు. 9 లక్షలు అప్పులు చేసి పేదలు ఇళ్లు కడితే వారు ఎప్పటికి శాశ్వితంగా పేదరికంలోనే వుండిపోతారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఉచితంగా నాణ్యమైన ఇళ్లు కట్టిస్తామన్నారు. గొర్రెల పెంపకానికి జగన్ మొండి చేయి చూపించి సాయం అందించలేదన్నారు. రానున్న టిడిపి పాలనలో గొర్రెలు కొనడానికి రుణాలు ఇస్తామన్నారు. సబ్సిడీతో మందులు అందజేస్తామన్నారు. రజక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని శాసనమండలికి పంపిన ఘనత టిడిపిది అన్నారు. టిడిపి అధికారంలో వున్నప్పుడు రజక సామాజిక వర్గానికి ఐరన్ బాక్సులు, వాషింగ్ మిషన్లు ఇచ్చామన్నారు. దోబీ ఘాట్లు నిర్మించామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రజకులకు ఉచితంగా విద్యుత్ అందజేస్తామన్నారు. మత్స్య కారులను ఆదుకుంటామన్నారు. మత్స్యకారులకు పెన్షన్లు కూడా అందజేశామన్నారు. వలలు, బోట్లు సబ్సిడీతో అందజేయడం జరిగిందన్నారు. వేట విరామ సమయంలో సాయం చేశామన్నారు. డీజిల్ సబ్సిడీతో అందజేశామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఇచ్చిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు మత్స్యకారులకు అందజేస్తామన్నారు. జగన్‌ది ఫ్యాక్షన్ మనస్తతత్వమన్నారు. జగన్ ఒక ప్రిజనరీ అన్నారు. పేదలు ఎప్పటికీ పేదలుగానే వుండాలనేది జగన్ మనస్తతత్వమన్నారు. చంద్రబాబుది ముందుచూపు అన్నారు. ఆయనది ఒక విజనరీ అన్నారు. అందుకే పేదరికం లేని రాష్ట్రం కావాలన్నదే చంద్రబాబు ఆకాంక్ష అన్నారు. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబు రావాలన్నారు.జగన్ తగ్గించిన స్థానిక సంస్థల బిసి రిజర్వేషన్లు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచుతామన్నారు. జీవో నెం.217ని టిడిపి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రద్దు చేస్తామన్నారు. చెరువులు మత్స్యకారులకు అందజేస్తామన్నారు. 8 వేల ఎకరాల భూమిని వైసిపి ప్రభుత్వం బిసిల నుండి వెనక్కి లాక్కుందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆ భూమిని బిసిలకు కేటాయిస్తామన్నారు. ప్రతి ఏడాది ఆదరణ పథకం అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ జగన్ కొన్ని బిసి కులాలకు నాలుగు కార్పొరేషన్లు పెట్టాడు కాని ఒక్క రూపాయి ఆర్థిక సహాయం చేయలేదన్నారు. జగన్ పాలనలో బిసిలపై దాడులు, అక్రమ కేసులు పెరిగిపోయాయన్నారు. 120 కోట్ల రూపాయలతో టిడిపి పాలనలో కావలి ప్రాంతంలోని గ్రామాల్లో సిసి రోడ్లు వేసి తాగునీరు అందించిన ఘనత నారా లోకేష్‌దేనన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేసింది కూడా టిడిపి హయాంలోనన్నారు. బిసి కులస్తులందరూ ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు.

రానున్న ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోకపోతే బిసిలకు తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ ముఖాముః సమావేశంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, యువపారిశ్రామికవేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎజిపి పొట్లూరు శ్రీనివాసులు, మత్స్యకార రాష్ట్ర నేత పాల్‌శెట్టి, నాయీ బ్రాహ్మణ రాష్ట్ర నేత ఉప్పుటూరి బాలగురుస్వామి, బిసి సామాజికవర్గ నేతలు భారీగా తరలివచ్చి లోకేష్‌తో కరచాలనం చేసి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్

## తాడేపల్లిగూడెంలో 12న పవన్ బహిరంగ సభ

### జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,జూలై9,ప్రభాతవార్త:** వారాహి విజయయాత్రలో భాగంగా ఈ నెల 12వ తేదీ బుధవారం సాయంత్రం తాడేపల్లిగూడెంలో బహిరంగ సభ ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్ వెల్లడించారు. మూడు రోజులు పాటు పవన్ ఇక్కడే ఉంటారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమవడంతో పాటు వివిధ వర్గాలతో సమావేశమవుతారని తెలిపారు. పెరిగిన ధరలు, అధికార పక్షం వైఫల్యాలపై పవన్ కళ్యాణ్ చర్చించి మాట్లాడతారన్నారు. తాడేపల్లిగూడెం జనసేనకు అడ్డా అని నిరూపించేలా బహిరంగ సభ నిర్వహిస్తామని శ్రీనివాస్ తెలియజేసారు.జన సైనికులు,వీరమహిళలు, అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఇతర ప్రాంతాల నుంచి కూడా వస్తారని తెలిపారు.

## ఒకటంటే వందంటాం : డిప్యూటీ సీఎం కొట్టు



**తాడేపల్లిగూడెం,జూలై9,ప్రభాతవార్త:** పవన్ కళ్యాణ్ ఒక మాట అంటే వంద మాటలు అనిపించుకునే పరిస్థితి ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ, ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం రాత్రి బాగా పొద్దు పోయాక పెంటపాడు మండలం రామచంద్రపురం గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అసలు నీ సిద్ధాంతం ఏంటి? అని పవన్ ను మంత్రి కొట్టు సూటిగా ప్రశ్నించారు. నీ పార్టీ కోసం నీ కోసం నువ్వు పని చెయ్యాలి గాని తెలుగుదేశం కోసం, చంద్రబాబు కోసం పని చేయడమేంటని ఎద్దేవా చేసారు. చంద్రబాబు తో జత కట్టడం తోనే పవన్ విలువ జీరోకి వెళ్లిపోయిందన్నారు. నీ పంచ్ డైలాగులు సినిమాల్లో పేలతాయి గాని రాజకీయాల్లో కాదంటూ పేర్కొన్నారు. 2014 లో కౌంటర్ గ్యారంటీ ఇచ్చి తెలుగుదేశానికి ఓట్లు వేయించిన నువ్వు 2014 నుంచి 2019 వరకు ఆ ఐదేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని, చంద్రబాబు ను ఒక్కసారైనా నిలదీసావా అని ప్రశ్నించారు. కాపు ఉద్యమాన్ని అణగదొక్కి ముద్రగడ కుటుంబాన్ని చిత్ర హింసలకు గురి చేస్తే కనీసం చంద్రబాబు ను ఒక్క మాట కూడా అనని నువ్వు కాపు సామాజికవర్గానికి చెందిన వాడివని చెప్పుకోవడానికి కూడా సిగ్గు పడుతున్నామని తీవ్రంగా విమర్శించారు. నీకు అసలు గోదావరి జిల్లాల్లో పర్యటించే అర్హత గాని, కాపుల ఓట్లు అడిగే నైతికత గాని లేదని మంత్రి కొట్టు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దుర్మార్గుడైన చంద్రబాబు పక్షాన నిలిచి అధర్మానికి కొమ్ము కాస్తున్నాడని విమర్శించారు. చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ కమ్మర్షియల్ కమిట్‌మెంట్ చేసుకున్నాడని ఆరోపించారు.

# శాంతి కోసం శివయ్యను, సంపద కోసం వెంకటేశ్వరుని మొక్కుకున్న భక్తులు

**శ్రీకాళహస్తి,జూలై 9 ప్రభాతవార్త:** సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న రుగ్మతలతో దేవాలయాలు కిట కిట లాడుతున్నాయి.ముఖ్యంగా తిరుపతిజిల్లాలోని కలియుగ దైవం వెలసిన తిరుమల,పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట లాడుతున్నాయి. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కాలుమోపటానికి వీలు లేని విధంగా కదలి వచ్చారు. శాంతి కోసం భోళాశంకరుని, సంపద కోసం ఎదురుగా వెలసిన అభయవెంకటేశ్వరుని తమ జోలికి రావద్దని శనీశ్వరుని వేడుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**అధికారుల పర్యవేక్షణ మృగ్యం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఇక్కడకు వస్తున్న భక్తులు నిత్యం దళారుల దోపిడికి గురౌతున్నా పట్టించుకునే దిక్కులేదు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెంకటేశ్వరస్వామికి విశేషాలంకారాలు

రద్దీ రోజుల్లో ఆలయాధికారి అందుబాటులో లేకపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. భక్తులు పార్కింగ్ లో దిగినప్పటి నుంచి భక్తుల్ని నిలువు దోపిడికి పూనుకుంట ున్నారు. రేట్స్ ఫిక్స్ చేసి వసూలు చేసుకుం టున్నారు.ఈ తతంగం ఇటు సెక్యూరిటికి కాని అటు హోంగార్డులకు తెలియనిది కాదు. నిజమైన భక్తులను అడ్డుకునే వీరు దళారులు తెచ్చే పార్టీలను నియంత్రించటంలో చొరవ చూపటం లేదు.దాంతో భక్తులు దోపిడికి గురౌతున్నారు. ఇక్కడ పరిపాలన అంతా ఒకే ఉద్యోగి చేతిలో ఽకేంద్రీకృత మైం దని ఆతనిని స్థానిక పాలకులు నియమించు కున్నారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో పరిపాలనరోజురోజుకు అస్తవ్యస్తంగా మారుతుంది. ఈ ప్రమాదాన్ని పాలకులు గుర్తిం చాల్సి ఉంది.

**శివనామస్మరణతో పునీతమైన దివ్యక్షేత్రం:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**ఐదువేలు దాటిన రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారాంతపుపూజలు చోటు చేసుకున్నాయి.ఆదివారం సుమారు 30వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు సమాచారం. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు 5398 మంది పూజలు జరుపుకోగా శీఘ్ర,ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ద్వారా సుమారు 4వేల మంది ప్రవేశించారు. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 126,నిత్యకళ్యాణం 4శనీశ్వరాభిషేకాలు 4,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 24 జరిగినట్లు దేవస్థానం అధికారులు పేర్కొన్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి , టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం, వెంకటముని వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాఢ సారె సమర్పిస్తున్న మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్-శ్రీదేవి దంపతులు, ఊరేగింపులో పాల్గొన్న భక్తులు.

## శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి అషాఢం సారె

**జగ్గయ్యపేట, జులై 9, ప్రభాతవార్త :** ఆర్యవైశ్య కుల దేవత అయిన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ఆషాడమాసం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆషాడ సారె-శాకాంబరి అలంకరణ కార్యక్రమాలను ఆదివారం వాసవీక్లబ్ ఆనందవనం, వనిత వాసవిక్లబ్ ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రం గం.5లకు శ్రీవాసవీ కన్యకాప రమేశ్వరి అమ్మవారి ఆషాడ సారె ఊరేగింపు, గం.6లకు అఖండ సౌభాగ్య కుంకుమార్చన, లలితా సహస్ర నామ పారాయణ కార్యక్రమాలను మహిళలు భక్తిప్రపత్తులతో నిర్వహించారు. టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగో పాల్-శ్రీదేవి దంపతులు పాల్గొని అమ్మవారికి ఆషాడ సారె సమర్పించారు. అనంతరం నక్షత్ర హారతి-మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం వారి ద్రవ్య సహాయంతో ఈవేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్ర మాల్లో ఆర్యవైశ్య కుటుంబాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**తెలుగుదేశం మ్యానిఫెస్టోతో ఇంటింటా సంక్షేమం -టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్:** రాష్ట్రంలో కొనసాగుతున్న నిరంకుశ పాలనను అంతం చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట టిడిపి ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఆదివారం జగ్గయ్యపేట మండలంలోని మల్కాపురం గ్రామంలో జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో రాజగోపాల్ పాల్గొని తెలు గుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావల్సిన అవసరం గురించి ప్రజలకు వివరించారు. జగన్మోహనరెడ్డి దోపిడి రాజ్యంలో ఆదాయ వనరులను పెంచ కుండా, వ్యవస్థలను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాల కంటే మెరుగైన పథకాలను రాబోవు తెలుగుదేశం ప్రభుత్వం అందరికి అందిస్తు దన్నారు. ఇంటింటికి తిరుగుతూ మహానాడులో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన మినిమ్యానిఫెస్టో గురించి వివరిస్తూ జగన్మోహనరెడ్డి పరిపాలనా వైఫల్యాలపై ప్రచారం కొనసాగించారు. కాగా కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, గ్రామ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## సింగపూర్ శ్రీఅరసకేసరి దేవాలయంలో బోనాల పండుగ జాతర చేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల కుటుంబీకులు

**జగ్గయ్యపేట, జులై 9, ప్రభాతవార్త :** సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యం లో ఆదివారం సాయంత్రం ఉభయ తెలుగు రాష్ట్రాల ఉద్యోగులు, వ్యాపారుల కుటుంబాల వారు బోనాల పండుగను సంప్రదాయ సిద్ధంగా భక్తిప్రపత్తులతో నిర్వహించారు. సింగపూర్‌లోని శ్రీఅరసకేసరి దేవాలయం, 25 సుంగై కడత్ అవెన్యూ సింగపూర్ 729679 ఆలయంలో జరిగిన ఈబోనాల పండుగలో దాదాపు 500ల మందికిపైగా తెలుగు కుటుంబాల వారు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారిని సేవించి ఆనందపారవశ్యులయ్యారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన జూనెబోయిన అర్జునరావు సింగపూర్ బ్యాంక్‌లో ఉద్యోగంచేస్తూ సింగపూర్ తెలుగు సమాజ ప్రతినిధిగా ఇతర పెద్దలతో కలిసి ఈజాతరను భారతీయ సంప్రదాయ పద్ధతులతో నిర్వహిం చారు. భక్తి గీతాలాపనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో నృత్యగానాలు చేస్తూ అలరించారు.



ఆదివారం మీడియా సమావేశంలో శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్‌రావు, చైర్‌పర్సన్ డాక్టర్ బొప్పన ఝాన్సీలక్ష్మీబాయి, అకాడమిక్ డైరెక్టర్ సుష్మ

# మూడున్నర దశాబ్దాలకుపైగా అఖండ విజయాలు

## శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ రావు

**అమరావతి, జులై 9, ప్రభాతవార్త ప్రతినిధి:** అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం సర్వశ్రేష్టమని 38 సంవత్సరాలుగా విద్యాయజ్ఞం చేస్తూ లక్షలాది మందికి ఆ యజ్ఞఫలాలను ఫలితాల రూపంలో అందిస్తున్న ఏకైక సంస్థ శ్రీచైతన్య అని చైర్‌పర్సన్ డాక్టర్ బొప్పన ఝాన్సీలక్ష్మీబాయి అన్నారు.. శనివారం కృష్ణాజిల్లా కంకిపాడులో ప్రముఖ హోటల్‌లో అనేక మంది విద్యార్థుల సమక్షంలో ఏర్పాటుచేసిన శ్రీ స్ప్లెండోరియా నీట్-2023 సక్సెస్‌మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లా డారు. దృఢసంకల్పం అకుంఠిత దీక్ష ఉంటే ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.. శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ రావు మాట్లాడుతూ, మూడున్నర దశాబ్దాలకు పైగా నిర్విరామ కృషితో పటిష్టమైన ప్రణాళికలతో ఏ ఇతర విద్యాసంసంస్థలు సాధించలేని అఖండ విజయాన్ని సాధించగలిగామని అన్నారు.. జాతీయస్థాయిలో నీట్ 1ర్యాంకు, జెఇఇ మెయిన్స్‌లో 1ర్యాంకు, జెఇఇ అడ్వాన్స్‌డ్ 1 ర్యాంకును శ్రీచైతన్య విద్యార్థులు సాధించిన సందర్భంగా సక్సెస్‌మీట్‌లో అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ మాట్లాడుతూ,. 140 కోట్ల మంది ప్రజలు 29 రాష్ట్రాల్లో ఒకే ఒక్క సంస్థ శ్రీచైతన్య నీట్, జెఇఇ మెయిన్స్, జెఇఇ అడ్వాన్స్డ్‌లో ఫస్ట్ ర్యాంకులు సాధించటం చారిత్రక విజయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ సరైన లక్ష్యం మీదనే దృష్టి పెట్టాలని హితవు పలికారు.. ఫస్ట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈసందర్భంగా ఘనంగా సత్కరించారు. బిలో 100, బిలో 500, బిలో 1000 ర్యాంకులు సాధించిన విద్యార్థులను కూడ సన్మా నించారు. కార్యక్రమంలో గోసల జోన్ ఎగ్జిక్యూటివ్ డీన్స్, డీన్స్, ఎజిఎంలు, ప్రిన్సిపాల్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

# గురునానక్, శ్రీనిధి ప్రైవేటు వర్సిటీల విద్యార్థుల సర్దుబాటు

**అవే సంస్థల్లోని ఇంజినీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్లు**

**రెండేళ్లపాటు ఆయా సంస్థలకు మేనేజ్‌మెంట్ కోటా సీట్ల రద్దు**

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనుమతి లేకుండానే గురునానక్, శ్రీనిధి ప్రైవేటు యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులను వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రెండు యూనివర్సిటీల్లో చేరిన విద్యార్థులు ఆయా సంస్థలకు చెందిన ఇంజనీరింగ్ కాలేజీల్లోనే సర్దుబాటు చేయాలని సర్కార్ నిర్ణయించింది. అలాగే రానున్న రెండేళ్లల్లో ఆయా ఇంజనీరింగ్ కాలేజీలకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లను రద్దు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గురునానక్, శ్రీనిధి ప్రైవేటు యూనివర్సిటీల్లో అనుమతి లేకుండా అడ్మిషన్లు తీసుకున్న నేపథ్యంలో వారి అడ్మిషన్లపై నిర్ణం తీసుకోవడానికి ప్రభుత్వం నలుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. అందులో ఇద్దరు వీసీలు ఉండగా.. మరో ఇద్దరు ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్లు ఉన్నారు.

కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో రెండు యూనివర్సిటీలకు సంబంధించిన విద్యార్థులను ఇతర కాలేజీల్లో సర్దుబాటు చేసే కంటే ఆయా సంస్థలకు చెందిన ఇంజనీరింగ్ కాలేజీల్లోనే సర్దుబాటు చేయాలని.. అలానే అనుమతి రాకముందే అడ్మిషన్లను తీసుకున్నందుకు పెనాల్టీగా రానున్న రెండేళ్ల పాటు ఆయా సంస్థకు చెందిన ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన మేనేజ్‌మెంట్ కోటా సీట్లను రద్దు చేయాలని కమిటీ తన నివేదికలో ప్రతిపాదనలు చేసింది. అయితే ఇంజనీరింగ్ కాకుండా ఇతర కోర్సులు ఉన్నట్టయితే వాటికి సంబంధించి ఆయా విద్యా సంస్థల్లో ఆ కోర్సులు కొనసాగితే.. వాటిలోనే సర్దుబాటు చేయాలని లేకపోతే.. సంబంధిత యూనివర్సిటీల అనుమతితో ఇతర కాలేజీల్లో సర్దుబాటు చేసేలాగా చర్యలు తీసుకోవాలని కమిటీ ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమ్పించింది. అయితే కమిటీ ఇచ్చే నివేదకను పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆమోదించి.. వాటిని అమలు చేయనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. గురునానక్ యూనివర్సిటీలో 2750 మంది విద్యార్థులు ఉండగా.. శ్రీనిధి యూనివర్సిటీలో 291 మంది విద్యార్థులు చేరారు.

# బోధనా వైద్యుల సమస్యలను వారంలోగా పరిష్కరించాలి

**లేకపోతే చలో డిఎంఇ చేపడతాం**

**తెలంగాణ టీచింగ్ వైద్యుల సంఘం**





ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఐఎంఎ తెలంగాణ టీచింగ్ వైద్యుల సంఘం సమావేశంలో పోస్టర్ ప్రదర్శిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ టీచింగ్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించకపోతే చలో డిఎంఇ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అన్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జలగం తిరుపతిరావు తెలిపారు. తెలంగాణ టీచింగ్ వైద్యుల సంఘం సమావేశం ఆదివారం హైరదాబాద్ కోఠిలోని ఐఎంఏ హాల్‌లో జరిగింది. సమావేశంలో 32 ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి ప్రతినిధులు హాజరైనట్టు నాయకులు తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి నుంచి అడిషనల్ డీఎంఈ స్థాయి వరకు ఉన్న టీచింగ్ వైద్యులు సమావేశంలో పాల్గొన్నారని తిరుపతి రావు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కిరణ్ మాదాల, డాక్టర్ ప్రతిభా లక్ష్మి, కోశాధికారి డాక్టర్ కిరణ్ ప్రకాష్, రీజనల్ సెక్రటరీ డాక్టర్ ఎల్ రమేష్, డాక్టర్ బాబులు పాల్గొన్నారు. వైద్యులకు ఉన్న సమస్యలను పరిష్కరించకుండా.. కేవలం వైద్యులపై ఒత్తిడి పెంచే విధంగా వ్యవస్థ నడుస్తుందన్నారు. బదలీల విషయంలో, పీఆర్‌సీ ఏరియర్స్ విషయంలో పెరిపెరల్ కాలేజీల్లో ఉన్న సమస్యల విషయంలో ప్రభుత్వం త్వరగా స్పందించాలన్నారు. లేదంటే ఐక్యతను కొనసాగిస్తూ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేయడానికి వెనుకాడబోమని వారు తెలిపారు. ప్రతినెలా జరుగుతున్న సమీక్ష సమావేశంలో కేవలం టార్గెట్స్ ఇవ్వడం కాకుండా.. వైద్యుల సమస్యలపై కూడా చర్చించాలన్నారు. దేశంలో ఆరోగ్య గణాంకాలలో తెలంగాణ రాష్ట్రం ఉత్తమ స్థాయిలో ఉందంటే అది అందరివైద్యుల సమిష్టి కృషి వల్లనే అని ప్రభుత్వం గుర్తించాలన్నారు. సమస్యల విషయంలో గత ఏడాది నిరసన తెలియజేసిన సందర్భంలో మంత్రి హరీష్ రావు అందించిన భరోసాతో వెనక్కు తగ్గినప్పటికీ అందులో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఇంకా అలాగే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశం తరువాత అందరి ఏకాభిప్రాయంతో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి.. నిర్ధారిత వారం రోజుల సమయంలో ప్రభుత్వం స్పందించకపోతే.. ఛలో డీఎంఈ నినాదంతో కోఠిలోని డీఎంఈ కార్యాలయాన్ని ముట్టడించాలని నిర్ణయించినట్టు తిరుపతి రావు తెలిపారు.

# ఫార్మాసిటీ భూసేకరణ అవినీతిమయం

**కుర్మిద్ద నుండి చింతపట్ల వరకు చెరువుల పరిశీలన**

**భూసేకరణ చట్టం గౌరవించడంలో అధికారులు విఫలం**

**టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం**

**యాచారం, జులై 9, ప్రభాతవార్త :** ఫార్మాసిటీ భూ సేకరణ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా సేకరించిందని టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని కుర్మిద్ద నుండి ఫార్మాసిటీ హటావో తెలంగాణ బచావో అనే అంశంపై తాడిపర్తి, నానక్‌నగర్, మేడిపల్లి, తక్కళ్లపల్లి, చింతపట్ల చెరువులను పరిశీలించి ఫార్మాతో జరగబోయే ప్రమాదాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ రైతుల భూమిని టిఎస్ఐఐసి పేరు మీద మార్చుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. 2013 భూ చట్టం విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం విచ్చలవిడిగా భూసేకరణ చేపట్టిందని మండిపడ్డారు. విచ్చలవిడిగా రైతుల నుండి భూమిని లాక్ ఉందని విమర్శించారు. 2013 భూ సేకరణ చట్టం గౌరవించకుండా ఇక్కడ ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. నిజమైన లబ్దిదారులకు ఇప్పటి వరకు ఫార్మా పరిహారం అందలేదన్నారు. ఫార్మాసిటీలో వచ్చే కంపెనీలతో ఈ ప్రాంతం మొత్తం సర్వనాశనం అవుతుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో విపరీతమైన కాలుష్యభరితంగా ఈ ప్రాంతం మారుతుందని ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే ఫార్మాసిటీ ఏర్పాటును విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్ తరాలకు పర్యావరణానికి పెద్ద పెను ప్రమాదం రానుందని ఆయన గుర్తు చేశారు. ఫార్మాసిటీతో గొలుసుకట్టు చెరువులు, కుంటలు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. రైతులకు, పర్యావరణానికి, భవిష్యత్ తరాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫార్మా కంపెనీలు విసర్జించే విషపూరితమైనటువంటి రసాయనాలతో గాలి, నీరు, నేల పూర్తిగా కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ఫార్మాసిటీని రద్దు చేసే పోరాటం ఆగదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం, నాయకులు

నాయకులు మర్రి నిరంజన్‌రెడ్డి, లిక్కి పాండురంగారెడ్డి, సర ంచ్‌లు దంతుక పెద్దయ్య, బందే రాజశేఖర్‌రెడ్డి, దోస రమేష్, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమితి నాయకులు దార సత్యం, కౌవుల సరస్వతి, కనమోని గణేష్, శ్రీకాంత్‌నాయక్, వెంకటేష్, కమలాకర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, స్థానిక నాయకులు యుగంధర్‌రెడ్డి, గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా ఘాట్ ఓంకారం టర్నింగ్ వరకు 2 ఉచిత బస్సులు

**ఇంద్రకీలాద్రి, జులై 9, ప్రభాతవార్త:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రికి ఆదివారం ఉదయం గం.9.45లకు భక్తుల సౌకర్యార్థం దుర్గా ఘాట్ నుండి ఓంకారం టర్నింగ్ వరకు ఉచితంగా భక్తులకు చేరవేయుటకు రెండు (2) ఉచిత బస్సులను ఆలయ వేదార్యులచే పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ పచ్చ జెండా ఊపి ప్రారంభించి, బస్సులో దుర్గా ఘాట్ నుండి ఓంకారం టర్నింగ్ వరకు ప్రయాణించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, నంబూరి రవి, కట్టా సత్తయ్య, చింతా సింహాచలం, కేసరి నాగమణి, తొత్తడి వేదకుమారి, ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, ఎఈ డివివి సత్యనారాయణ, ఇంజనీరింగ్ విభాగం అధికారు లు, వైదికసిబ్బంది యువిఎస్ మురళీధర శాస్త్రి, సిబ్బంది పాల్గొన్నారు. ఆలయంలో అధికంగా భక్తుల రద్దీ ఉండటంతో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ భక్తులరద్దీ ఏర్పడకుండా ఆలయంలో క్యూలైన్లను పర్యవేక్షించారు.

**అమ్మవారికి పవిత్ర సారె :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు ఆదివారం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ బృందం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం, పాయకాపురం నుండి కనకదుర్గ దేవస్థానం బృందం 160 మంది, గుంటూరు నుండి జయలక్ష్మి బృందం 100 మంది, కృష్ణలంక నుండి సీతారామ సేవా సంఘం నుండి 100 మంది, విజయవాడ నుండి కాత్యాయని బృందం 100 మంది మరియు ఇతర బృందాలు 2200 మంది పైగా అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, సభ్యులు మరియు ఆలయాధికారులు వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, అమ్మవారికి పూజలునిర్వహించి, అనంతరం అందరికి వేదాశీర్వచనం అందచేయడమైనది.

**దుర్గమ్మ సేవలో ప్రముఖులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జివిడి కృష్ణమోహన్ రాగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము, చిత్రపటము అందచేశారు.

## నేడు తూర్పుతక్కెళ్ళపాడులో విగ్రహ ప్రతిష్టామహోత్సవం

పొన్నూరు, జూలై 9, ప్రభాతవార్త: బాపట్ల జిల్లా, జనకవరం పంగులూరు మండల పరిధిలోని తూర్పుతక్కెళ్ళపాడు గ్రామంలో విశిష్టాద్వైతమును ప్రాతిపాదించిన తత్వవేత్త శ్రీమద్రామానుజాచార్యుల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని ఈ నెల 10వ తేదీ ఉదయం గం.10.37 నుండి గం.11.17 మధ్య నిర్వహించేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి సంబంధించిన కార్యక్రమానికి ఆదివారం అంకురారోపణ, విశ్వకే స నారాధన, శాంతిహోమం, తదితర పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. కీ.శే. శ్రీమత్ అద్దంకి తిరుమల శ్రీశైలనాథన్ అయ్యంగార్, అలర్మేల్ మంగతాయారు మంగళాసనములతో, శ్రీమత్ అద్దంకి తిరుమల శ్రీనివాస్ నృసింహ తాతాచార్యులు, సీతాలక్ష్మి దంపతుల శుభాశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కర్తవ్యదీక్షలో ప్రదర్శించవలసిన ధైర్యానికి, దేవునిపై చూపవలసిన అనన్య సామాన్యమైన నమ్మకానికి, సాటిలేని భక్తికి రామానుజాచార్యుల జీవితం ఉదాహరణ అని పలువురు ఆధ్యాత్మిక వేత్తలు చెప్తున్నారు. రామానుజాచార్యులు తన జీవిత కాలంలో విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని బలంగా ప్రతిపాదించడం, పలు ఆలయాల్లో మూర్తులను విష్ణు సంబంధమైన విగ్రహాలుగా నిరూపించడం, ఎన్నో ఆలయాలకు సుస్పష్టమైన ఆగమ విధానాలు, పరిపాలన పద్ధతులు ఏర్పరచడం వంటి కార్యకలాపాలు నిర్వహించినట్లు పలు గ్రంథాల ద్వారా తెలుస్తుంది. రామానుజాచార్యుల గురువు చెప్పిన తిరుమంత్రాన్ని ప్రజలందరికీ తెలియచెప్పి తన మతంలో తారతమ్యాలు లేవని నిరూపించారు రామానుజులవారు. ప్రతి ఒక్కరూ రామానుజాచార్యుల ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వైష్ణవ సంప్రదాయాలకు సంకేతమైన, పంచ సంస్కార కర్మ, నాలాయిర దివ్య ప్రబంధ బోధన, శరణాగతితో కూడిన మత ప్రతిపాదన, ప్రచారం అనే మూడు కర్తవ్యాలను ప్రతి ఒక్కరూ విధిగా నిర్వహించాలని చెప్పినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. ప్రపంచంలోనే అత్యంత పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంపై శ్రీమద్రామానుజాచార్యులవారి ప్రభావం మరింతగా ఉందని చరిత్ర ఆధారంగా తెలుస్తుంది. తిరుమలలో కైంకర్యాలు సక్రమంగా జరిగేలా చూసేందుకు రామానుజులు ఏకాంగి వ్యవస్థను ఏర్పరచినట్లు, ఆ తర్వాత కాలంలో ఏకాంగి వ్యవస్థ జియ్యర్ల వ్యవస్థగా పరిణమించి స్థిరపడడంలోనూ రామానుజుల పాత్ర కీలకంగా ఆగమశాస్త్ర పరిశీలకులు చెప్తున్నారు. రామానుజాచార్యులు వారు స్వయంగా పాంచరాత్ర ఆగమాన్ని పాటించే వ్యక్తి అయినప్పటికీ తిరుమలలో పరంపరాగతంగా వస్తున్న వైఖానస ఆగమాన్ని కొనసాగించినట్లు, ప్రస్తుతం ఆ ఆగమం ప్రకారమే అర్చనాకార్యక్రమాలు నిర్వహించడం అందరికీ తెలిసిందే. ఈ విధంగా రామానుజాచార్యులు వారు ఎన్నో సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి సమాజ చైతన్యానికి ప్రతీకగా నిలిచారు. అటువంటి విశిష్టా ద్వైత సిద్ధాంతాన్ని బలంగా ప్రతిపాదించిన శ్రీమద్రామానుజాచార్యుల విగ్రహాన్ని ప్రతిష్ఠించుకోవడంతో తమ జన్మ ధన్యమవుతుందని పలువురు భక్తులు ఆనందోత్సాహాల నడుమ స్పష్టం చేస్తున్నారు. విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి, శ్రీమద్రామానుజాచార్యుల వారి ఆశీస్సులు అందుకొనేందుకు తూర్పుతక్కెళ్ళపాడు గ్రామస్తులు సిద్ధంగా ఉన్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.



# బ్రాహ్మణులను హేళన చేస్తే సహించం

**బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రధాని మోడీ: ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్**

**రాజకీయాలను పక్కనపెట్టి ఐక్యంగా ఉండాలి: మాజీమంత్రి శ్రీధర్‌బాబు**



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన బ్రహ్మ గర్జన కార్యక్రమంలో పాల్గొన్న సత్యానంద భారతీస్వామి, ఎమ్మెల్సీ కవిత, రమణాచారి తదితరులు

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జులై 9, ప్రభాతవార్త :** సమాజంలో బ్రాహ్మణులను హేళన చేస్తే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ కవిత హెచ్చ రించారు. సరూర్‌నగర్ స్టేడియంలో ఆదివారం రాత్రి బ్రాహ్మ గర్జన, బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం, బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం బ్రాహ్మణుల కోసం ఒక్కరూపాయి కూడా కేటాయించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకోవడం సంతోషకరమన్నారు. బిఆర్ఎస్ బ్రాహ్మణులకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో బ్రాహ్మణులు కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉద్యమంలో భాగంగా బడిబందుకు పిలుపు ఇస్తే బ్రాహ్మణులు గుడిబందు పెట్టారని అన్నారు. సమాజానికి జ్ఞానజ్యోతిని ప్రసాదిస్తున్న అర్చకులకు వేతనాలు పెంచడంతోపాటు దేవాలయంలో ధూప దీప నైవేద్యాలకు ఆర్థిక సహకారాన్ని కూడా తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. రూ.2,242 కోట్లతో రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ఆర్థిక సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. బ్రాహ్మణుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో పలు స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేశామని విదేశీ విద్యకు వెళ్లే వారికి ఆర్థిక సహకారం కూడా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇలాంటి గర్జనలు చేస్తేనే ప్రభుత్వాలు దిగివస్తాయని అన్నారు. ఎన్నికలలో గెలుపోవటంలో అభ్యర్థుల సామర్థ్యాన్ని బట్టి ఉంటాయన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీశ్రీశ్రీ సత్యానంద భారతీస్వామి సభను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్తాన్ ఉగ్రవాదులు చేస్తున్న కుట్రలకు అప్పటి ప్రధాన మంత్రులు పీవీ నరసింహారావు, అటల్‌బీహార్ వాజ్‌పాయ్, ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ చెక్ పెట్టారని అన్నారు. దేశ పరిరక్షణ కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న వందనాలు దేవాలయాలను అభివృద్ధి చేస్తూ ప్రధాని మోడీ ప్రసాదం పథకం పేరిట నిధులు కేటాయించారని తెలిపారు. అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. మాజీమంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాజకీ యాలను పక్కనపెట్టి బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. బ్రాహ్మ ణులకు భద్రత కావాలనే డిమాండ్ రోజురోజుకు పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణ సమాజం కులానికి సంబంధించి చిన్నచూపు ఎందుకు జరుగుతుందని ఈ విషయమై ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. 30/87 చట్టాన్ని రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. పేద విద్యార్థులకు మేలు జరిగే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అర్చక పౌరోహిత్యాన్ని బ్రాహ్మణుల కులవృత్తిగా ప్రకటించాలని, అనువంశిక అర్చకత్వాన్ని పునరుద్ధరించాలని, ప్రతి జిల్లాలో బ్రాహ్మణ భవనం నిర్మించాలని, చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని, దేవాలయ కమిటీలలో బ్రాహ్మణులకు మెజారిటీ సభ్యులుగా నియమించాలని, వేదవిద్యను ప్రోత్సహించడానికి వేదిక్ యూనివర్సిటీ స్థాపించాలని, అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బహిరంగ సభలో పలు డిమాండ్లను సంఘం ప్రతినిధులు పెట్టారు. శ్రీలక్ష్మీగణపతి సహిత కుబేర యాగంతో కార్యక్రమాన్ని ప్రారంభించి సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీలలిత, విష్ణు సహస్రనామ పారాయణము, వేదస్వస్తి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్సీ వాణీదేవి, టీఎస్ఐడీసి చైర్మన్ వేణుగోపాలాచారి, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీ లక్ష్మీకాంత్‌రావు, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ రమణాచారి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, గిడుగు రుద్రరాజు, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవిప్రసాద్, గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, రామ్మోహన్, పీవీ ప్రభాకర్‌రావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, వనం జ్వాలానరసింహారావు, సినీ నటుడు కాదంబరి కిరణ్, తులసి శ్రీనివాసరావు, వక్కలంక శ్రీనివాసరావు పాల్గొన్నారు.




ఆదివారం హుస్సేన్‌సాగర్ వద్ద జరిగిన సెయిలింగ్ వీక్ ముగింపు వేడుకల్లో విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న గవర్నర్ తమిళిసై

# సెయిలింగ్ జీవిత పాఠాలు నేర్పుతుంది: గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్, జూలై 9,ప్రభాతవార్త:** మహిళలు జీవితంలో ఎన్నో సవాళ్ల ఎదుర్కొంటారని ,సెయిలింగ్ అనేది జీవిత పాఠాలు నేర్పుతుందని ఈపోటీల్లో మహిళలు సైతం పోటీపడటం సాధారణ విషయం కాదని తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర రాజన్ అన్నారు. ఈమేరకు ఆదివారం హుస్సేన్‌సాగర్ వద్ద జరిగిన సెయిలింగ్ వీక్ ముగింపు వేడుకలు గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 'హైదరాబాద్‌లో చాలా అందమైన హుస్సేన్‌సాగర్ లేక్ ఉంది. ఇలాంటి లేక్ చాలా రాష్ట్రాల్లో లేదు.

ఇది హైదరాబాద్‌కు ప్రత్యేకం. ఎంతో మంది ప్రతిభల సెయిలర్స్‌ని హుస్సేన్‌సాగర్ ఇచ్చింది. నీటిలో గాలిని తట్టుకుని పడవ నడపాల్సి ఉంటుంది. అలాగే జీవితంలో కష్టాలను ఎదర్కొని ముందుకు సాగాల్సి వస్తుంది. ఇలాంటి ఈవెంట్ల ద్వారా సెయిలింగ్‌కు ప్రాచుర్యం వస్తుంది. అంతర్జాతీయ స్థాయి సెయిలింగ్ విభాగంలో భారత్‌కి పథకాలు వచ్చాయి. రాబోయే ఆసియా క్రీడలు, ఒలింపిక్ క్రీడల్లో పథకాలు సాధించాలని ఆశిస్తున్నాం. ఇప్పటికే తెలంగాణకి చెందిన మాన్యరెడ్డి ఏషియన్ సెయిలింగ్ లో పోటీపడటం చాలా సంతోషంగా ఉంది "అని గవర్నర్ తమిళసై అన్నారు.

## హైబ్రిడ్ ఆసియాటోర్నీ అయితే
# వరల్డ్‌కప్‌కు మాజట్టు రాదు
## -పాకిస్థాన్ క్రీడలమంత్రి



**కరాచి:** భారత్ వేదికగా ఏడాది చివరిలో జరిగే వన్డేప్రపంచకప్‌లో దాయాది దేశం పాకిస్థాన్ పాల్గొంటుందా లేదా అన్న అంశంపై ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతోంది. పాక్ క్రీడలమంత్రిచేసిన వ్యాఖ్యలు పాక్‌జట్టు రాకపై సందేహాలను పెంచింది. తటస్థ వేదికల్లో ఆసియాకప్ ఆడేందుకు భారత్‌పట్టుబడితే ప్రపంచకప్‌కోసం భారత్‌కు వెళ్లొద్దని బాబర్ నాయకత్వంలోని పాక్‌జట్టుకు మంత్రి సూచించారు. ఆసియాకప్‌ను హైబ్రిడ్ ఫార్మాట్‌లో ఆడేందుకు పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు, ఆసియా క్రికెట్‌మండలి అంగీకారానికి వచ్చిన అనంతరం మంత్రి వ్యాఖ్యలు కొత్త ట్విస్ట్‌కు బాటలువేసాయి.

ఇది నా వ్యక్తిగత అభిప్రాయం అని భారత్ ఆసియా కప్ మ్యాచ్‌లను తటస్థ వేదికలపై ఆడాలని డిమాండ్‌చేస్తే మనం కూడాప్రపంచకప్ మ్యాచ్‌లకోసం భారత్‌కు అదేవిధమైన డిమాండ్‌చేయాలన్నాడు. నా మంత్రిశాఖకిందకే పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు వస్తుంది. అందుకే నేను ఈసూచనలు చేస్తున్నట్లు పాక్‌క్రీడలమంత్రి ఎహసాన్ మజారీ పేర్కొన్నాడు.

తటస్థ వేదికలపై భారత్ ఆడితే ప్రపంచకప్ మ్యాచ్‌లకోసం భారత్ పాక్‌కు రాబోదని ఈ వ్యాఖ్యలు స్పష్టంచేస్తున్నాయి. ఇప్పటికే పాక్‌జట్టు భారత్‌పర్యటనకోసం పాకిస్థాన్‌ప్రధాని ఒక కమిటీని పంపిస్తున్న క్రమంలో పాక్‌క్రీడలమంత్రి వ్యాఖ్యలు ఇపుడు అనుమానాలు రేకెత్తిస్తోంది. దాదాపు 60 మందితోకూడిన బృందం ఆనాడు ఇస్లామాబాద్‌లో ఆడేందుకు పాక్‌లో పర్యటించింది.

బేస్‌బాల్‌జట్టు భారత్‌నుంచి వచ్చిందని, అపుడు చీఫ్‌గెస్ట్‌గా వెళ్లానని, గెలిచి ఇక్కడినుంచి వెళ్లారని, పాకిస్థాన్‌కు చెందిన ఫుట్‌బాల్, హాకీ, చెస్ టీమ్‌లు భారత్‌కువెళతాయని మంత్రి వివరించారు. పాక్‌లో పర్యటించేందుకు భద్రతా కారణాలను బిసిసిఐ చూపిస్తోందని, ఇతర జట్లు తమదేశంలో పర్యటిస్తున్నాయని మంత్రి తెలిపారు.

## బంగ్లాజట్టుపై తొలి టి20లో భారత్ మహిళాజట్టు విక్టరీ
### 16.2 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించిన హర్మన్‌ప్రీత్‌సేన



**ఢాకా:** బంగ్లాదేశ్‌పర్యటనలో ఉన్న భారత మహిళల క్రికెట్‌జట్టు బోణీచేసింది. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టి20లో హర్మన్‌ప్రీత్‌కౌర్‌సేన ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆతిథ్య జట్టును భారతబౌలర్లు 114/5కు కట్టడిచేసారు. షోర్నా అక్తర్ 28 టాప్‌స్కోరర్‌గా నిలిచింది.ఇశోభన మోస్తరీ 23, శతీరాణి 22 పరుగులుచేసారు. భారత బౌలర్లలో పూజావస్త్రాకర్ మిన్నుమణి,షెఫాలివర్మ తలో వికెట్‌తీసారు. 115 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా 16.2 ఓవర్లలోనే మూడు వికెట్లు నష్టపోయి ఛేదించింది. షెపాలివర్మ పరుగులేమీ చేయలేదు. జెమీమా రోడ్రిగ్స్ 11 పరుగులకే విఫలం అయ్యారు. 21 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను హర్మన్‌ప్రీత్‌కౌర్ అర్ధసెంచరీతో ఆదుకుంది. 35 బంతుల్లో ఆరుఫోర్లు, రెండు సిక్స్‌లతో 54పరుగులుచేసింది. స్మృతొ మంధాన 34 బంతుల్లో ఐదుఫోర్లతో 38 పరుగులుచేసి ఆదుకున్నారు.మందాన నిలకడగా ఆడగా హర్మన్‌ప్రీత్ దూకుడుప్రదర్శించింది. ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోరుబోర్డును పరుగులు పెట్టించింది. దీనితో భారత్ సులువుగా గెలిచింది. అర్థశతకం బాదిజట్టు విజయంలో కీలకపాత్రపోషించిన హర్మన్‌ప్రీత్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచింది. ఈ గెలుపుతో మూడు టి20ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో ఉంది. రెండో టి20 మ్యాచ్ ఈనెల 11న జరుగుతుంది.

## బంగ్లా టి20 సిరీస్‌లోకి యువమహిళా తేజం



**మీర్పూర్:** భారత్ ఒంగ్లాదేశ్ మహిళల క్రికెట్ సిరీస్ సందర్భంగా బిసిసిఐ ఎంపికచేసిన మహిళాజట్టులో ఈసారి తెలుగమ్మాయి చోటుసాధించింది. అనంతపురం జిల్లా నార్పల మండలి బండ్లపల్లి నివాసి బారెడ్డి అనూష భారత క్రికెట్‌జట్టుతరపున ఢాకా మ్యాచ్‌తో అరంగేట్రంచేసింది. టి20 సిరీస్‌లో తొలి మ్యాచ్‌లోనే అనూష తుదిజట్టులో చోటుసాధించింది. బంగ్లాలోని మిర్పూర్ వేదికగా జరుగుతున్న తొలి టి20లో టాస్ గెలిచిన భారత మహిళల టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ అనూషకు క్రికెట్ క్యాప్ అందించి అభినందనలు తెలిపింది. అనూషతో పాటు మిన్ను మణి అనే మరో ప్లేయర్‌కూడా టీమిండియా తరపున అరంగేట్రంచేసింది. అమెకు స్మృతి మంధాన టీమిండియా క్యాప్ అందించింది. అనూష కెరీర్‌పరంగా స్థానికంగా ఆర్డీటీ స్పోర్ట్స్ అకాడమి నిర్వహించిన క్రికెట్ టోర్నీలో పాల్గొన్న అనూష బండ్లపల్లి స్కూలు తరపున సత్తాచూపించింది. ఆర్డీటీ అకాడమిలో చేరింది. బౌలింగ్‌పైనే ఫోకస్‌పెట్టిన అనూష జాతీయ జట్టులో లెఫ్ట్ ఆర్మర్లకు మంచి ఛాన్స్‌లు ఉండటంతో పేస్‌నుంచి స్పిన్‌బౌలింగ్‌వైపువెళ్లింది.ఆంధ్ర అండర్19 జట్టులో ఆడింది.

## దేశవాళీ టోర్నీల్లో రెండు బౌన్సర్లకు అనుమతి
### బిసిసిఐ కొత్త రూల్ సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీనుంచే...

**న్యూఢిల్లీ:** దేశవాళీ క్రికెట్‌లోకూడా బిసిసిఐ కొత్త రూల్స్ తెచ్చింది. దేశవాళీ టి20 టోర్నీ సయ్యద్‌ముస్తాక్ ఆలీట్రోఫిలో ఒక్కో ఓవర్‌లో రెండు బౌన్సర్లు వేసేందుకు అనుమతించింది ఇకనుంచి బౌలర్లు ఒక ఓవర్‌లో రెండు బౌన్సర్లను వేయవచ్చని బిసిసిఐ వెల్లడించింది. మైదానంలో బ్యాట్, బాల్‌లమధ్య సమతుల్యతను కాపాడేందుకు ఈనిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇటీవల జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీని కొత్త రూల్స్‌ప్రకారమే ఆడాలనినిర్ణయించింది. ఐపిఎల్‌లో ఇంపాక్ట్ విధానం విజయంతం కావడంతో ఆరూల్‌ను స్మాట్‌లో అంటే సయ్యద్ ముస్తాక్ ఆలీ టోర్నీలో కూడాప్రవేశపెట్టేందుకు నిర్ణయించింది. ఐపిఎల్‌లో తుదిజట్టుతోపాటు నలుగురు సబ్‌స్టిట్యూట్‌ప్లేయర్లపేర్లను టాస్‌వేసాక వెల్లడించేవారు.కానీ దేశవాళీ స్మాట్‌లో టాస్‌కుముందే 11 మంది ప్లేయర్లతోపాటు నలుగురు సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లవివరాలుకూడా ఇవ్వాలి.మ్యాచ్‌లో అవసరాన్ని బట్టి వారిలో నుంచి ఒకరిని ఇంపాక్ట్‌ప్లేయర్‌గా ఆడించేవీలుంటుంది. ఇపుడు బిసిసిఐ కొత్తప్రకటనతో సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీలో ఒకేఓవర్‌లో రెండుబౌన్సర్లువేసేందుకు ఛాన్స్‌దక్కింది. అయితే ఈరూల్ బ్యాటర్లను ఇబ్బందిపెడుతుందని అంచనా. ఈఏడాది అక్టోబరు 16నుంచి నవంబరు ఆరోతేదీవరకూ ఈ టోర్నీ జరుగుతోంది. ఈఫలితాలు బాగుంటే ఇరానీకప్, విజయ్‌హరారే ట్రోఫీల్లోను ఈ రూల్ అమలుచేస్తారు.

## ఐదుసార్లు వరల్డ్ ఛాంపియన్‌పై యంగ్‌చెస్‌గ్రాండ్ మాస్టర్ గూకేష్ విజయం




**జాగ్రెబ్(క్రోయేషియా):** భారత్ యంగ్ చెస్ గ్రాండ్ మాస్టర్ 17 ఏళ్ల గూకేష్ డి అద్భుత విజయం సాధించాడు. ఐదుసార్లు వరల్డ్ చెస్ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్‌తో గూకేష్ తొలిసారి మ్యాచ్ ఆడాడు. సూపర్‌యునైటెడ్ ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ టోర్నీమెంట్ 2023లో భాగంగా ఈమ్యాచ్‌జరిగింది. గ్రాండ్‌చెస్ టూర్‌లో భాగంగా ఈ టోర్నీ జరుగుతోంది. విశ్వనాథన్ ఆనంద్‌పై గూకేష్ విజయం సాధించడం గమనార్హం. ర్యాపిడ్ ఈఎవంట్‌లో ఎనిమిదో రౌండ్‌లో గూకేష్ విక్టరీసాధించాడు.

ఇద్దరూ పదేసి పాయింట్లతో నాలుగోస్థానంలో టైగా నిలిచారు. ఈ మ్యాచ్‌లో గూకేష్ 40 మూవ్స్‌లో విశ్వనాథన్‌ను ఓడించడం గమనార్హం. ఆనంద్‌పై గూకేష్ ఆడిన తొలిమ్యాచ్ ఇదే. ఈ మ్యాచ్‌లనే ఆతను విజయం సాధించడం విశేషం. ఈ విజయం తనకు చాలా కీలకమని ఎంతో సంతోషంగా ఉందని గూకేష్ చెప్పాడు. మరింత మెరుగ్గా ఆడగలను అనుకున్నానని, కానీ తను చాలా సులభహంగా ఈక్వలైజ్‌చేసేసాడు. అయితే ఆ సమయంలో విశ్వనాథన్ చిన్న పొరపాటుచేసాడు. దీనితో ఇద్దరి పొజిషన్ చాలాట్రిక్కీగా తయారయింది. అక్కడినుంచి ఆడటం చాలా కష్టంగామారిపోయిందని గూకేష్ తెలిపాడు.మ్యాచ్ ముగిసిన తర్వాత విశ్వనాథన్‌తో ముచ్చటిస్తూ కనిపించిన గూకేష్ ఈగేమ్‌గురించే ఇద్దరం మాట్లాడుకుంటున్నట్లు తెలిపాడు. తొలిరోజు పాయింట్లపట్టికలో లీడర్‌గా నిలిచిన ఆనంద్ రెండుపాయింట్లునష్టపోయాడు. దీనితో ఫాబియానో కరూనా, పోనియాచి ఇద్దరూ చెరో 12 పాయింట్లతో లీడర్లుగా నిలిచారు. ప్రపంచనంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌మళ్లీ ఫామ్ అందుకుని మూడోస్థానానికి వచాచడు. గూకేష్‌చేతిలో ఓటమి పాలయిన ఆనంద్ పోలండ్‌ప్లేయర్‌జాన్‌కిర్టస్టాప్ దూడా, నెపోనియాచితో జరిగిన రెండు మ్యాచ్‌లను డ్రాగా ముగించాడు.

# చాట్‌జిపిటికి తగ్గుతున్న ఆదరణ

**వాషింగ్టన్, జులై 9:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టూల్ చాట్‌జిపిటికి భారీ షాక్ తగిలింది. 2022 నవంబరలో మార్కెట్లో విడుదలైన నాటి నుంచి తొలిసారి ఆ యాప్‌ను ఉపయోగించే వారి సంఖ్య రోజురోజుకీ తగ్గిపోతున్నట్లు తెలుస్తోంది. అందుకు వినియోగదారుల్లో




కృత్రిమ మేధటూల్స్, ఇమేజ్ జనరేటర్స్ టూల్స్ వినియోగించడంలో ఆసక్తి తగ్గడానికి సంకేతమని వాషింగ్టన్ పోస్ట్ నివేదించింది. చాట్‌జిపిటి టెక్నాలజీ యుగంలో సంచలనాలు సృష్టిస్తోన్న ఒక చాట్‌బోట్. చాట్‌జిపిటిని తయారు చేసిన ఓపెన్ ఏఐ సంస్థ గత యేడాది నవంబర్‌లో యూజర్లకు పరిచయం చేసింది. ప్రారంభంలో ప్రపంచంలోనే వేగంగా విస్తరిస్తున్న యాప్‌గా రికార్డులను నమోదుచేసింది. గూగుల్ లాంటి దిగ్గజ సంస్థలకు విసురుతూ రాకెట్ వేగంతో ప్రపంచాన్ని చుట్టేసేంతలా కేవలం 2 నెలల్లోనే 100 మిలియన్ యూజర్లను సొంతం చేసుకుంది. ఒక్క జనవరిలో రోజుకు 13 మిలియన్ల మంది దీన్ని వినియోగించినట్లు ఒక రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. ఇతర యాప్‌లు ఈ మైలురాయిని చేరడానికి దాదాపుగా రెండున్నరేళ్లు పట్టే అవకాశం ఉందని నిపుణులు కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు. సిమిలర్ వెబ్ నివేదిక ప్రకారం, చాట్‌జిపిటిని వినియోగించే వారి సంఖ్య తగ్గుతున్నట్లు తెలుస్తోంది. మే-జూన్ నెలల్లో ఏఐ యూజర్లు 9.7 శాతం పడిపోయారు. సందర్భాన్ని బట్టి అవసరం కోసం చాట్‌జిపిటిని వాడుకునే యూనిక్ విజిటర్స్ కూడా 5.7శాతం తగ్గారు. అమెరికాలో చాట్‌జిపిటి పరిస్థితి మరింత దారుణంగా పడిపోతుంది. ఇక్కడ నెలవారీగా 10.3 శాతం మంచి యూజర్లు ఉపయోగించుకోవడమే మానేశారు. అంతేకాకుండా వెబ్‌సైట్‌లో సందర్శకులు గడిపిన సమయం కూడా 8.5శాతం తగ్గినట్లు సిమిలర్ వెబ్ నివేదిక పేర్కొంది. ఆ రిపోర్ట్‌ను నిశితంగా పరిశీలిస్తే, నవంబరు 2022లో ప్రారంభించినప్పటి నుంచి వృద్ధి తటస్థంగా కొనసాగుతూ వచ్చింది. విజిట్ చేసే యూజర్ల సంఖ్య ఫిబ్రవరి-మార్చి నెలలో 10 బిలియన్ల నుంచి 15 బిలియన్లకు చేరింది. విచిత్రంగా ఏప్రిల్-మేలలో గ్రోత్ రేట్ తగ్గింది. యూనిక్ విజిటర్స్ కూడా పెరిగినట్లు సిమిల్ వెబ్ నివేదిక చెబుతోంది. చాట్‌జిపిటి నెలవారీ యూజర్లు 20 బిలియన్ల నెలవారీ ట్రాఫిక్ మార్కును దాటుతుందని ప్రారంభ అంచనాలు చెప్పినప్పటికీ, అది ఇప్పట్లో సాధ్యమయ్యేలా కనిపిస్తోంది. వెబ్‌సైట్ ప్రారంభ సమయంలో అందులో యూజర్లు గడిపిన సమయం 6 నిమిషాలే. మార్చినెలలో 8 నిమిషాల కంటే ఎక్కువ. ప్రస్తుతం 8 నిమిషాల్లోపు ఉంది. ట్రాఫిక్ తగ్గదల చాట్‌జిపిటి మాత్రమే కాకుండా ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ కేరక్టర్. ఏఐ కూడా ఈతరహా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సిమిలర్ వెబ్‌నివేదిక హైలెట్‌చేసింది. ఈయేడాది మే నెలలో గరిష్టస్థాయికి చేరుకున్న క్యారెక్టర్. ఏఐ యూజర్లు మే నుంచి జూన్‌మధ్యకాలంలో తగ్గుముఖం పట్టారు. గతంలో క్యారక్టర్‌డాట్ ఏఐలో యూజర్లు గడిపేసమయం 25.4నిమిషాల నుంచి 8.5 శాతానికి చేరింది.

# ఐటి ఉద్యోగులకు ఉపాధి గండం

**ముంబై, జూలై 9:** భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో తోడ్పాటును అందిస్తున్న ఐటి రంగంలో జరిగే ప్రతి మార్పు వ్యాపార వాతావరణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతోంది. అందువల్ల మనకు ఐటి రంగం అభివృద్ధి చాలా ముఖ్యమైనది. కీలకమైనది కూడా. ఈ క్రమంలో 2023 ప్రారంభం నుంచి భారతీయ ఐటి పరి శ్రమ అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్థిక ప్రతికూలతల నేపథ్యంలో టెక్నాలజీ కస్టమర్లు తమ ప్రధాన ప్రాజెక్టులను రద్దు చేయడం, నిలిపివేయడం ప్రస్తుతం కొనసాగుతోంది.



గత నెలలో భారతీయ ఐటి కంపెనీలు కూడా ఇదే పరిస్థితిని చూశాయి. టాప్ టెక్ దిగ్గజాలైన టిసిఎస్, ఇన్ఫోసిస్ కొన్ని విదేశీ కస్టమర్ల డీల్స్ క్లోజ్ చేసుకున్నాయి. ఇది కంపెనీలకు పెద్ద దెబ్బనే చెప్పుకోవాలి. దీంతో పెద్ద పెద్ద ఐటి సర్వీస్ కంపెనీలు ప్రతి నిర్ణయాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. ఒకపక్క వ్యాపారంలో డీల్స్ కోల్పోతూ నష్టపోతుంటే, మరోపక్క అస్థిరత కారణంగా ఆదాయాలు, మార్జిన్లు తగ్గడం టెక్ కంపెనీలకు పెద్ద సవాలుగా మారింది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా టెక్కీలపై ప్రభావం చూపుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలోనే వేరియబుల్ పే విషయంలో టెక్కీలు కోతలను చూశారు. ఈ సంవత్సరం పరిస్థితి మరింత కఠినంగా ఉండవచ్చని తెలుస్తోంది. మార్చి త్రైమాసికంలో ఆదాయం తగ్గడానికి పెద్దకాంట్రాక్టు రద్దు కావడమే కారణమని ఇన్ఫోసిస్ మర్చిపోకూడదు. దీని తర్వాత జూన్‌లో టిసిఎస్ 2 బిలియన్ డాలర్ల ట్రాన్స్‌అమెరికా కాంట్రాక్ట్‌ను సగంలోనే కోల్పోయింది. భారీ ఐటి సర్వీస్ కంపెనీలు ఇంత భారీ ఐటి ప్రాజెక్టును కోల్పోవడం అరుదైన సంఘటనని చెప్పుకోవాలి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితిని బట్టి ఐటి కంపెనీలు చిన్న ప్రాజెక్టులు లేదా షార్ట్ టర్మ్ ప్రాజెక్టులను పొందుతాయని తెలుస్తోంది.

## వాట్సాప్, ఫేస్‌బుక్‌లపై ట్రాయ్ ఆంక్షలు

**న్యూఢిల్లీ, జులై 9:** వాట్సాప్, ఫేస్‌బుక్, టెలిగ్రామ్ వంటి కమ్యూనికేషన్ యాప్స్‌పై నియంత్రణ విధించాలా, వద్దా అనే అంశంపై గత కొంత కాలంగా చర్చ జరుగుతోంది. ఈ అంశంపై టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ సంప్రదింపులు ప్రారంభించింది. అల్లర్లు, ఉద్రిక్త పరిస్థితుల సమయల్లో ఈ కమ్యూనికేషన్ యాప్స్‌పై తాత్కాలిక నిషేధం విధించాలా? వద్దా? అనే అంశంపై కూడా చర్చలను మొదలుపెట్టింది. ఇంటర్నెట్ కాలింగ్ విషయంలో టెలికం ప్రొవైడర్లకు వర్తించే నియమాలే కమ్యూనికేషన్ యాప్స్‌నకూ వర్తింపచేయాలని టెలికం సంస్థలు ఎప్పటి నుంచో కోరుతున్నాయి. తమ లాగే లైసెన్స్ ఫీజు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. దీంతో టెలికం విభాగం డాట్ ట్రాయ్‌ను సంప్రదించింది. కమ్యూనికేషన్ యాప్స్ నియంత్రణ, తాత్కాలిక నిషేధం వంటి 14 అంశాలపై ట్రాయ్ సంప్రదింపులను మొదలుపెట్టింది.



## ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్‌కు డిమాండ్

**ముంబై, జూలై 9:** ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్‌కు డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. ప్రాపర్టీ కన్సల్టెంట్ సిబిఆర్ఇ ఇండియా సర్వే ప్రకారం 2025 నాటికి దాదాపు 56 శాతం కార్పొరేట్ కంపెనీలుగా తమ మొత్తం ఆఫీస్ స్థలంలో 10 శాతానికిపైగా ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ ఉండాలని భావిస్తున్నాయి. యేడాదిలో ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌ను ఎక్కువగా ఉపయోగిస్తామని 47శాతం కార్పొరేట్లు తెలిపారు. సామర్థ్యాలను మెరుగు పర్చే సన్నియోగం చేయడంలో భాగంగా కన్సాలిడేషన్ పెరుగుతుందని 37శాతంమంది అభిప్రాయపడ్డారు. నిపుణుల లభ్యత, మెరుగైన వసతుల కారణంగా కొన్ని కార్యకలాపాలను జనవరి-మార్చిలో ద్వితీయ శ్రేణి నగరాలకు మార్చినట్లు 13శాతం మంది కార్పొరేట్లు తెలిపారు. 2021 డిసెంబరు త్రైమాసికంలో ఇది 8శాతం నమోదైంది. వచ్చే రెండేళ్లలో కార్యాలయ స్థలం మరింత అధికం అవుతుందని 75శాతం మంది వెల్లడించారు.



## వాణిజ్యం

# ఫేమ్2 పథకం గడువు పొడిగించే యోచన !

**న్యూఢిల్లీ, జులై 9:** ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీ అందించే లక్ష్యంతో ఉన్న ఫాస్టర్ అడాప్షన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఫేమ్) పథకం గడువును కేంద్రం పొడిగించే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. తాజాగా ఈ పథకం ప్రయోజనాలను కొనసాగించడంపై పరిశ్రమ వర్గాలతో కేంద్రం సంప్రదింపులు జరిపినట్లు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి హనీఫ్ ఖురేషి తెలిపారు. ఫేమ్ పథకం 2019లో మూడేళ్ల కాలానికి ప్రవేశపెట్టారు. దీన్ని 2024, మార్చి 31 వరకు అదనంగా రెండేళ్లు పొడిగించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఫేమ్2 పథకం దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను కొనేందుకు పలు ప్రయోజనాలు అందిస్తూ వినియోగదారులకు ప్రోత్సాహకరంగా ఉంది. సుమారు రూ.12 లక్షల కంటే ఎక్కువ విలువైన దేశీయ ఆటోమొబైల్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ 2030 నాటికి యేడాదికి 26శాతం వృద్ధి రేటును సాధిస్తుందని హనీఫ్ ఖురేషి అన్నారు. ఈ వృద్ధికి ప్రధానంగా ప్రభుత్వం అందించే రాయితీ, ఇతర ప్రయోజనాలేనని ఆయన స్పష్టం చేశారు. వచ్చే యేడాది ఫేమ్ పథకం ముగుస్తుందని, పరిశ్రమ వృద్ధి దశలో ఉన్న కారణంగా ఈ పథకం గడువును పెంచే అంశంపై సంప్రదింపులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.



# ఆల్‌టైమ్ గరిష్టానికి బియ్యం ధరలు

**న్యూఢిల్లీ, జులై 9:** ప్రపంచ వ్యాప్తంగా బియ్యం ధరలు కుతకుత ఉడుకుతున్నాయి. దీని వల్ల ఇటు ఆసియాతో పాటు అటు ఆఫ్రికాలోని అనేక దేశాలు త్వరలో బియ్యం కొరతను ఎదుర్కొంటాయని వెల్లడైంది. ఇప్పటికే బియ్యం ధరలు 11 యేళ్ల గరిష్టానికి చేరుకున్నాయి. భారత ప్రభుత్వం వరి మద్దతు ధరలను పెంచడంతో ధరలు మరింతగా ర్యాలీకి సిద్ధంగా ఉన్నాయి. దీనికి తోడు వాతావరణ మార్పుల కారణంగా వర్షపాతంపై ఎల్‌నినో ప్రభావం పరిస్థితిని మరింత క్లిష్టతరంగా మార్చింది. ప్రపంచ బియ్యం ఎగుమతుల్లో దాదాపు 40 శాతానికిపైగా వాటాను భారత్ కలిగి ఉంది. ప్రపంచంలో బియ్యం చౌకగా సరఫరా చేసేది భారత్ అని ఎగుమతిదారుల సంఘం అధ్యక్షుడు అన్నారు. దేశంలో ఎంఎస్‌పి కారణంగా ధరలు పెరగడం ప్రారంభమయ్యాయి. దీంతో ఇతర సరఫరాదారులు కూడా బియ్యం రేట్లను అంతర్జాతీయ మార్కెట్లలో పెంచారని కూడా ఆయన వెల్లడించారు. ఎంఎస్‌పి పెంపు తర్వాత థాయ్‌లాండ్, వియత్నాంలలో బియ్యం ఎగుమతి ధరలు రెండేళ్ల గరిష్టస్థాయికి పెంచాయి. ఇదే క్రమంలో భారత్ బియ్యం ఎగుమతుల ధర ఐదేళ్ల గరిష్టస్థాయి 9 శాతానికి పెరిగింది. ఈ క్రమంలో మన దేశం ఎగుమతులను తగ్గించినా లేక నిలిపివేసినా అది అంతర్జాతీయంగా ధరల పెరుగుదలకు ఆజ్యం పోస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎల్‌నినో కారణంగా దేశీయ సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఒక మిలియన్ టన్నుల దిగుమతి చేసుకుందుకు ఇండోనేషియా ఇటీవల భారత్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచవ్యాప్తంగా బియ్యం ఆహారంగా తీసుకుంటున్న 3 బిలియన్ల మంది ఎల్‌నినో కారణంగా ప్రభావితం కావచ్చని తెలుస్తోంది. గ్లోబల్ ట్రేడింగ్ హౌస్‌లు అన్ని కీలక వరి ఉత్పత్తి దేశాల దిగుబడిపై ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నాయి. రెండవ అతిపెద్ద ఎగుమతిదారు అయిన థాయ్‌లాండ్ సాధారణం కంటే తక్కువ వర్షపాతం చూస్తుండగా, ఇండియాలో ఆలస్యంగా వర్షాలు ప్రారంభమయ్యాయి.



ఈ క్రమంలో 2023-24 చివరి నాటికి గ్లోబల్ రైస్ ఇన్వెంటరీలు ఆరేళ్ల కనిష్టానికి తగ్గుతాయని అంచనా వేయబడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14